# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,121 | పేజీలు -12 | శుక్రవారం - 27 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# త్వరలో గ్రామీణ ప్రాంత యూనిట్లు

## కేంద్ర నిధులు వస్తే ఖజానాకు పెద్ద ఊరట

- రాష్ట్రానికి రూ.2,160 కోట్ల 'ఇందిరమ్మ' నిధులు!
- 3 లక్షల పీఎంఏవైపై గ్రామీణ యూనిట్ల మంజూరుకు చాన్స్
- మార్చి రెండో వారంలోగా స్పష్టత
- 1.3 లక్షల యూనిట్లు మంజూరు కావటంతో, దానికి సంబంధించి రూ.1,695 కోట్లు



హైదరాబాద్: ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవటంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం అందించే నిధుల్లో క్రమంగా స్పష్టత వస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద రాష్ట్రానికి ఈ నిధులు అందించాల్సి ఉంది. ఇప్పటికే ఆ పథకం కింద పట్టణ ప్రాంత ఇళ్లను కేంద్రం మంజూరు చేసిన విషయం తెలిసిందే. 1.3 లక్షల యూనిట్లు మంజూరు కావటంతో, దానికి సంబంధించి రూ.1,695 కోట్లు అందనున్నాయి. ఇక ప్రధానంగా ఆశ పెట్టుకున్న గ్రామీణ ప్రాంత యూనిట్లపై స్పష్టత రావాల్సి ఉంది. 3 లక్షల యూనిట్లు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచింది. ఆ మేరకు 3 లక్షల యూనిట్లు మంజూరయ్యే అవకాశం కనిపిస్తుండగా, అదే జరిగితే మరో రూ.2,160 కోట్లు అందనున్నాయి. ఇది ఇందిరమ్మ పథకం కొనసాగింపులో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఊరట ఇవ్వనుంది. మిగతా..2లో

### తెలంగాణలో భారీగా

# ఐఏఎస్‌ల బదిలీ..

జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా




హైదరాబాద్: తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది

### వారం రోజుల్లో కొత్త పార్టీ

# పేరు ప్రకటిస్తాం

- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్న చిన్నమ్మ
- ఎన్నికల పొత్తుల కోసం కొన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- తమిళనాడు ప్రజలకు తాను సుపరిచితురాలినేనని ధీమా
- సీపీఐ నేత నల్లకన్ను మృతికి సంతాపం.. ఆయన సేవలను కొనియాడిన శశికళ



తమిళనాడు: తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ తన రాజకీయ పునరాగమనాన్ని ఖాయం చేస్తూ కీలక ప్రకటన చేశారు. వారం రోజుల్లో తన కొత్త రాజకీయ పార్టీ పేరును వెల్లడిస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ మిగతా..2లో

## సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం..

## ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందే!




కంటెంట్ క్రియేటర్లతో ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాలని సోషల్ మీడియాకు కేంద్ర

2లో

## బిల్ గేట్స్ వ్యవహారంపై మస్క్ సంచలన వ్యాఖ్యలు

"కర్మ ఈజ్ రియల్" అంటూ కామెంట్ చేసిన టెస్లా చీఫ్



2లో

- రష్యన్ మహిళలతో బిల్ గేట్స్ అఫైర్స్ వార్తలపై కామెంట్
- టెస్లా షేర్లపై రూ.4 వేల కోట్ల బెట్టింగ్ చేసిన గేట్స్ పై ఆగ్రహం

# ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

- ఇజ్రాయెల్, పాలస్తీనాల నుంచి అత్యున్నత పురస్కారాలు
- పార్లమెంట్ 'నెస్సెట్' నుంచి ప్రత్యేక మెడల్ అందుకున్న తొలి వ్యక్తిగా రికార్డు
- 2018లో పాలస్తీనా అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ కాలర్' స్వీకరణ
- ఇరు దేశాల నుంచి పురస్కారాలు పొందిన అరుదైన ప్రపంచ నేతగా గుర్తింపు
- వినయంతో పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు తెలిపిన ప్రధాని మోదీ



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా.. ఈ రెండు దేశాల నుంచి అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న అతి కొద్దిమంది ప్రపంచ నాయకుల మిగతా..2లో

# మా కష్టార్జితం..
# మా కన్నీళ్లు..

కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది



కేటీఆర్‌తో వెలుగుమట్ల బాధితులు

రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న ఇండ్లను కూల్చేస్తున్నారు

హైదరాబాద్: ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో

# వయనాడ్‌లో 100 ఇళ్లు...
## 40 మంది దుకాణదారులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం

- వయనాడ్ కొండచరియల బాధితులకు 100 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- భూమిపూజ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక
- వయనాడ్ ప్రజల కుటుంబంలో ఒకరినయ్యా
- వయనాడ్‌తో తమది రాజకీయాలకు అతీతమైన బంధమని స్పష్టం చేసిన రాహుల్



వయనాడ్: కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ మిగతా..2లో


### న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 'కుట్ర'..

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు!

- వివాదాస్పద పాఠ్యపుస్తకంపై తక్షణ నిషేధం
- న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోందంటూ సీజేఐ ఆగ్రహం
- బేషరతుగా క్షమాపణలు చెప్పిన కేంద్రం
- అవినీతి పాఠ్యాంశంపై కఠిన చర్యలు.. మార్చి 11న తదుపరి విచారణకు ఆదేశం




2లో



### గంగా-కావేరి అనుసంధానం

## నా ప్రగాఢ ఆకాంక్ష: చంద్రబాబు

- పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం.
- ప్రాజెక్టుల పూర్తికి బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తున్నాం
- ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనది
- " ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది
- గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు

2లో

### అసెంబ్లీకి రారు కానీ అసెంబ్లీలో

# ప్రతిపక్ష హోదా కావాలంటారు

- ★ గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస జరిగింది
- ★ ఆనాడు బాబాయ్ ని చంపేసి మరుసటి రోజు సాక్షి పత్రికలో నారా సుర రక్త చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టాడు
- ★ ప్రాజెక్టు పూర్తి కాకుండానే వైసీపీలా రిబ్బన్ కటింగ్ చేసి దొంగ నాటకాలు ఆడటం మాకు చేతకాదు
- ★ గత పాలకులు ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమిచ్చారని విమర్శ
- ★ రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన



అమరావతి: "గత పాలకులు చేయని అపచారం లేదు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారు. కెమికల్స్ కలిపిన నెయ్యితో లడ్డూలు చేసి విక్రయించారు. ఆ నెపాన్ని హెరిటేజ్ పై మోపారు. ఆనాడు బాబాయ్ ని చంపేసి మరుసటి రోజు సాక్షి పత్రికలో నారా సుర రక్త చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టాడు. నోరు తెరిస్తే బూతులు మాట్లాడతారు. నా తల్లి, భార్య, మా పార్టీ నేతలను ఇష్టానుసారంగా దుర్భాషలాడారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి రారు కానీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలంటారు. మిగతా..2లో

## 2022లో హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి వీఎస్‌ఆర్ వెంచర్స్ రుణం తీసుకుంది



2లో

- బాబాయ్‌ని చంపి కత్తి మా చేతిలో పెట్టారు
- వీఎస్‌ఆర్‌ను హెరిటేజ్‌కు ముడిపెట్టడమూ అలాంటిదే
- మా ఎంపీ కేంద్ర మంత్రి అవుతారని... అజిత్‌పవార్ వీఎస్‌ఆర్ విమానంలో ప్రయాణిస్తారని కలగన్నామా?
- మంత్రి లోకేశ్ ధ్వజం

## 2022లో హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి వీఎస్ఆర్ వెంచర్స్ రుణం తీసుకుంది

, అమరావతి: 'బాబాయ్‌ని చంపి కత్తి మా చేతిలో పెట్టారు. ఇప్పుడు వీఎస్ఆర్ ఏవియేషన్ సంస్థకు, హెరిటేజ్‌కు ముడిపెడుతూ వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలూ అలాంటివే' అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. 'హెరిటేజ్‌కు, వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. శాసనసభ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "హెరిటేజ్ ఫిన్‌కేప్ (హెచ్‌ఎఫ్‌ఎల్) నుంచి వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థ 2022, 2023 సంవత్సరాల్లో రుణం తీసుకుంది. హెచ్‌ఎఫ్‌ఎల్ 1996లో రిజర్వ్‌బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటైన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ). ఆ సంస్థ వ్యక్తిగత, కార్పొరేట్ రుణాలు, అడ్వాన్సులు ఇస్తుంది. హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి రుణం తీసుకున్న సంస్థలు, వ్యక్తులు సుమారు 10వేల మంది ఉంటారు. వారిలో వీఎస్ఆర్ వెంచర్స్ ఒకటి. వీఎస్ఆర్ వెంచర్స్ మొత్తం రుణాల్లో.. హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి తీసుకుంది ఆరు శాతమే' అని లోకేశ్ తెలిపారు. 'ఆ సంస్థకు రుణం ఇచ్చినప్పుడు.. మేం అధికారంలోకి వస్తామని, మా ఎంపీ రామ్మోహన్‌నాయుడు పౌరవిమానయానశాఖ మంత్రి అవుతారని, వీఎస్ఆర్ కంపెనీకి చెందిన విమానంలో అజిత్ పవార్ ప్రయాణిస్తారని, అది ప్రమాదానికి గురవుతుందని కలగన్నామా? మేమేమన్నా జ్యోతిష్యులమా?' అని లోకేశ్ ప్రశ్నించారు. జగన్, ఆయన పత్రిక సాక్షి చేసే ప్రతి నిరాధార ఆరోపణకూ తాను సమాధానం చెప్పాల్సిన పనిలేదని, స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకూ దీటైన సమాధానం చెబుతామని తెలిపారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగల్ని వదిలేస్తున్నారంటూ ప్రభుత్వంపై శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రస్తావించగా.. 'అంటే జగన్ గజదొంగని, ఆయనను పట్టుకోవాలని బొత్స చెబుతున్నారా' అని లోకేశ్ బదులిచ్చారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తమ పార్టీ నాయకులపై ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, మద్యం, ఇసుక, ఎసైన్డ్ భూములకు సంబంధించి దొంగ కేసులు పెట్టారని లోకేశ్ ధ్వజమెత్తారు. 'ఛార్జిషీటు దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి అనుమతి పొందాలి. మంత్రులైతే గవర్నర్, ఎమ్మెల్యేలైతే స్పీకర్ నుంచి అనుమతి తీసుకోవాలి. కానీ ఒక్క ఆధారమైనా చూపారా? వారు పెట్టినవన్నీ తప్పుడు కేసులు' అని లోకేశ్ ధ్వజమెత్తారు. పార్టీ కార్యాలయాన్ని ఒక యూనివర్సిటీలా మార్చేశామని, సంవత్సరమంతా ఇక్కడ ఎప్పుడూ ఎవరికో ఒకరికి శిక్షణ తరగతులు జరుగుతూనే ఉంటాయని లోకేశ్ తెలిపారు. త్వరలో ఎమ్మెల్యేలకు రెండు రోజులపాటు ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో మాదిరిగా.. ఎమ్మెల్యేలు రెండు రోజులు పూర్తి సమయం పార్టీ కార్యాలయంలోనే ఉండాలని ఆయన చెప్పారు. దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రిన్సిపల్ కాగా.. తామంతా విద్యార్థులమని ఆయన పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాలవారీగా పార్టీ ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తాను నిర్వహిస్తున్న భేటీలు... పూర్తిగా కుటుంబ సమావేశాల్లానే జరుగుతున్నాయని, వాటిలో రాజకీయాల గురించి అసలు ప్రస్తావించడం లేదని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నాయకుల్లో సగం మందివి ప్రేమవివాహాలే అని తెలిసి బాగా నవ్వుకున్నానని చెప్పారు.

### గంగా-కావేరి అనుసంధానం
## నా ప్రగాఢ ఆకాంక్ష: చంద్రబాబు

అమరావతి: ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా- కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. " ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు.

ప్రాజెక్టుల పూర్తికి బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తున్నాం: చంద్రబాబు

పోలవరం-నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదు. గోదావరి నుంచి వృథాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తాం. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది. అందుకు మేం అభ్యంతరం చెప్పలేదు. ఆ ప్రాజెక్టు వల్ల తెలుగు రాష్ట్రాలకు లాభం. పోలవరం డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే గుర్తించలేని పరిస్థితి గత పాలకులది. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## మా కష్టార్జితం.. మా కన్నీళ్లు..

హైదరాబాద్: ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను రేవంత్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. బాధితుల ఆర్తనాదాలు మిన్నంటాయి. వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా 4 వేల మంది పోలీసులతో వచ్చారు. పేద ప్రజలు ఏం చేస్తారు వచ్చి కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న ఇండ్లను కూల్చేస్తున్నారు సార్ అంటూ కేటీఆర్‌తో ఓ యువతి అక్కడి వారి ఆవేదనను పంచుకుంది. మా ప్రతీ భూమికి పట్టాలున్నాయి. నా ఆరో తరగతి నుంచి నేనిక్కడే ఉంటున్నా.. ఇక్కడే 10వ తరగతి కూడా పూర్తయింది. మా నాన్న కూలీకెళ్తరు. మేమిక్కడే ఉంటున్నాం.. కోర్టు ఆర్డర్లను కూడా ధిక్కరించి ఈ ప్రభుత్వం ఇలా చేస్తుంది. మీకు కూలగొట్టిన ప్రతీ ఇల్లు చూపిస్తాం. మా కష్టార్జితం.. మా కన్నీళ్లు.. మా ఆశలు.. అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

## బిల్ గేట్స్ వ్యవహారంపై మస్క్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: టెక్ దిగ్గజాలు ఎలాన్ మస్క్ మరియు బిల్ గేట్స్ మధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గతంలో వివాదాస్పద వ్యక్తి జెఫ్రీ ఎప్ స్టీన్ తో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు, అలాగే ఇద్దరు రష్యన్ మహిళలతో ఆయనకున్న అఫైర్లపై తాజాగా న్యూయార్క్ టైమ్స్ ఒక నివేదికను వెలువరించింది. ఈ నేపథ్యంలో ఎక్స్ (ట్విట్టర్) యూజర్ ఒకరు పెట్టిన పోస్ట్‌కు "ఖుతీఖు ఆం తీఖుశ్రీ" (కర్మ అనేది నిజం) అంటూ మస్క్ కామెంట్ పెట్టారు.

టెస్లాపై బిల్ గేట్స్ షార్ట్ సెల్లింగ్..

బిల్ గేట్స్ గతంలో టెస్లా కంపెనీ షేర్ల విలువ పడిపోతుందంటూ సుమారు 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4,150 కోట్లు) 'షార్ట్ పొజిషన్' తీసుకున్నారు. దీనిని ఉటంకిస్తూ ఒక యూజర్.. "టెస్లా షార్ట్ సెల్లర్లకు నైతిక విలువలు ఉండవని ఇప్పుడే అర్థమైంది" అని పోస్ట్ చేశారు. దీనికి మస్క్ 'కర్మ' గురించి ప్రస్తావిస్తూ గేట్స్ వ్యక్తిగత వివాదాలను ఎద్దేవా చేశారు.

అసలు గొడవ ఎక్కడ మొదలైందంటే..

వీరిద్దరి మధ్య ఘర్షణకు ప్రధాన కారణం టెస్లా స్టాక్ మార్కెట్ బెట్టింగ్. దీనిపై గతంలో ఒక ఇంటర్వ్యూలో గేట్స్ మాట్లాడుతూ.. తాను షార్ట్ పొజిషన్ తీసుకున్న విషయంపై మస్క్ తనకు నేరుగా మెసేజ్ చేసి నిలదీశారని ఒప్పుకున్నారు. అదేసమయంలో ఏదైనా స్వచ్ఛంద కార్యక్రమం కలిసి చేద్దామా అని గేట్స్ అడగ్గా.. మస్క్ నిర్మొహమాటంగా తిరస్కరించారు. "పర్యావరణాన్ని కాపాడే టెస్లా కంపెనీ పతనం కావాలని కోరుకుంటూ, మళ్లీ పర్యావరణం కోసం కలిసి పని చేద్దామనడం హాస్యాస్పదం.. మీ మాటలను నేను సీరియస్‌గా తీసుకోలేను" అని మస్క్ బదులిచ్చారు.

గేట్స్ దివాళా తీయడం ఖాయం..

గత ఎనిమిదేళ్లుగా గేట్స్ టెస్లాపై ఈ 'క్రేజీ' షార్ట్ పొజిషన్‌ను కొనసాగిస్తున్నారని మస్క్ మండిపడ్డారు. "ఒకవేళ టెస్లా ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎదిగితే, ఆ షార్ట్ పొజిషన్ వల్ల బిల్ గేట్స్ వంటి కుబేరుడు కూడా దివాళా తీయడం ఖాయం" అని మస్క్ హెచ్చరించారు.

## సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశం..
## ఆదాయం న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందే!

ఢిల్లీ: సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమ ఆదాయాన్ని కంటెంట్ సృష్టించేవారితో న్యాయబద్ధంగా పంచుకోవాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సంప్రదాయ మీడియా సంస్థలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు ఇలా ఎవరైనా సరే, కంటెంట్ సృష్టిస్తే వారికి ఆదాయంలో సరైన వాటా దక్కాల్సిందేనని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇతరులు అప్‌లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతున్నాయని, అందుకే కంటెంట్ సృష్టికర్తలకు కూడా వారి సరైన వాటా దక్కాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోని కంటెంట్ క్రియేటర్ల నుంచి మొదలుకొని, తమ పరిశోధనలను పంచుకునే ప్రొఫెసర్ల వరకు అందరికీ ఈ న్యాయం జరగాలన్నారు. ఆదాయ పంపిణీలో న్యాయబద్ధతను తీసుకురావడం ద్వారా దేశంలో డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే.. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గతేడాది ఐటీ రూల్స్-20కి కీలక సవరణలు ప్రతిపాదించింది. పెరిగిపోతున్న డీప్‌ఫేక్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టడమే ఈ సవరణల లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనల ప్రకారం ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ వంటి పెద్ద సోషల్ మీడియా సంస్థలు (50 లక్షలకు పైగా వినియోగదారులు ఉన్నవి) ఏఐ ఆధారిత కంటెంట్‌ను స్పష్టంగా లేబుల్ చేయాలి. వీడియోలు లేదా చిత్రాలైతే కనీసం 10 శాతం డిస్‌ప్లేను, ఆడియో అయితే మొదటి 10 శాతం వ్యవధిని ఈ లేబుల్ కవర్ చేయాలి. ఈ కంటెంట్‌కు శాశ్వత మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్ జోడించాలని, దానిని మార్చడానికి లేదా తొలగించడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్లాట్‌ఫామ్ ఉద్దేశపూర్వకంగా లేబుల్ లేని ఏఐ కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటీ చట్టం ప్రకారం 'తగిన శ్రద్ధ' పాటించడంలో విఫలమైనట్లు పరిగణించబడుతుంది.

# అసెంబ్లీకి రారు కానీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలంటారు

మొదటి పేజి తరువాయి

వాళ్లు బెదిరిస్తే ఇవ్వాలా. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేస్తేనే ఏదైనా సాధ్యం అని కూడా వారికి తెలీదా? గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస జరిగింది. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడ్డారు. గంజాయి, భూ కబ్జాలు, దౌర్జన్యాలతో హడలిపోయారు. నేను ఎవరు తిట్టినా లెక్కపెట్టుకోను. నేను జీవిస్తోంది ప్రజలు, రాష్ట్రం కోసమే. నాకు కుల, మత విభేదాలు లేవు. తెలుగు జాతి అభ్యున్నతి నాకు ముఖ్యం. బడుగు, బలహీన వర్గాలను పైకి తీసుకొచ్చి అవకాశాలు కల్పిస్తాం. నేను ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. మన దూరదృష్టి కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గుజరాత్ రాష్ట్రంలో 25 ఏళ్లుగా ఒకే పార్టీ అధికారంలో ఉంది. మోదీ 3వ సారి ప్రధాని అయ్యారు. మరోసారి అవుతారు. ప్రజలు ఏది మంచి, ఏది చెడు అనేది ఆలోచన చేసి...కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమర్థులను గెలిపించాలి" అని ముఖ్యమంత్రి కోరారు.

యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. అవినీతికి తావు లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం. వరద నీరు వృథాగా పోకుండా భూగర్భ జలాలు పెంచుతాం. గోదావరి నుంచి 6000 టీఎంసీలు, కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లింది. వెలిగొండ ప్రాజెక్టుకు కావాల్సింది కేవలం 53 టీఎంసీల నీరే. ఈ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఉంది. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో సురక్షిత నీరు సరఫరా చేస్తాం. పరిశుభ్రమైన రాష్ట్రం కోసం ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ ఏడాది జులై నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిచేసి మార్కాపురం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుడిలా ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ రిబ్బన్ కటింగ్లు చేసి దొంగ నాటకాలు ఆడటం తమకు చేతకాదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వెనుకబాటుకు గురైన మార్కాపురం ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనికోసం విశ్రాంత ఇంజనీర్లతో ఓ బృందాన్ని వేసి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు ఇచ్చే అంశంపై బ్లూ ప్రింట్ తయారు చేస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లెలో రూ.456 కోట్లతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రైతులతో కలిసి పనులను పరిశీలించారు.

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటు ఇచ్చారు. అరకు మొదలుకొని ప్రకాశం వరకూ మంచి విజయం అందించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం, మదనపల్లి, పోలవరం ప్రాంతాలను జిల్లాలు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకున్నాను. ఇక్కడి ప్రజలు 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలు కు వెళ్లాల్సిన పని లేకుండా మార్కాపురాన్ని జిల్లా చేశాను. అన్యాయం జరిగిన మదనపల్లికి న్యాయం చేశా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. "1996, మార్చి 5న ఈ ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ప్రజల కష్టాలు కళ్ళారా చూశాను. శ్రీశైలం నుంచి నీరివ్వమని ఇక్కడి ప్రజలు నన్ను కోరారు. ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాం. భగవంతుడు మళ్లీ నాకే అవకాశం ఇచ్చాడు. వెలిగొండను పూర్తి చేసి మీ జీవితాల్లో వెలుగులు తెస్తాను. రైతులను ఆదుకుంటాం. 2014-2019లో ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాం. ఈ ప్రాజెక్టు ద్వారా 4.35 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం. దీని వల్ల గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలకే కాకుండా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు కూడా నీరు అందుతుంది. 2019లో మనమే అధికారంలోకి వచ్చి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీరిచ్చేవాళ్లం. 2019-2024 మధ్య చీకటి రోజులు వచ్చాయి. గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ దొంగ నాటకాలు ఆడాడు. చీమకుర్తి, మార్కాపురం సభల్లో 2023లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కటింగ్ చేశాడు. ఇలా చేయడం మోసం కాదా. నేను చేయగలిగిందే చెబుతున్నాను. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి రూ.9081 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు చేశాం. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేశాం. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశాం. ఇంకా రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపట్టాం. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశాను. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు కేవలం రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని రైతులకు పంగ నామాలు పెట్టారు. మంచి చేసిన వారికి అండగా నిలిస్తేనే ప్రజల జీవితాలు మెరుగు అవుతాయి" అని ముఖ్యమంత్రి అన్నారు. "అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. ఎక్కడ పేదలు ఉంటే అక్కడ నేను ఉంటాను. ఎన్నికల్లో చెప్పినట్టే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్ల కోసం ప్రతి ఏటా రూ.34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు రావాలని డ్వాక్రా సంఘాలు స్థాపించాను. ఈ ఏడాది లక్షమంది ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20,000 ఇస్తున్నాం. 2027లో పుష్కరాలకు ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. నల్లమల సాగర్ కు గోదావరి నీళ్లు ఇస్తాం. అది వచ్చేలోగా ఈ ఏడాది జులై నాటికి నల్లమల సాగర్ పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తాం. ఈ ప్రాజెక్టు కోసం ఇంకా రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. గతేడాది హంద్రీనీవాపై శ్రద్ధ పెట్టాం. ఈ ఏడాది వెలిగొండ పై శ్రద్ధ పెట్టి ప్రజల జీవితాల్లో జలకళ తీసుకొస్తాం. హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. సీమతో పాటు మార్కాపురం, ప్రకాశం జిల్లాలను ఉద్యాన పంటలతో అభివృద్ధి చేస్తాం. మార్కాపురాన్ని ఉద్యాన పంటలకు కేంద్రంగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి. రూ.1300 కోట్లు వ్యయంతో నల్లమల సాగర్ నుంచి ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించే బాధ్యత తీసుకుంటాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. "ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురాన్ని జిల్లాగా చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాం. మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్యలున్నాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏలో పెట్టారు. సర్వే రాళ్లపై వారి ఫోటోలు వేసుకున్నారు. మేము రాజముద్రతో పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు భద్రంగా తయారు చేయిస్తున్నాం. ఎవరైనా తప్పు రికార్డులు చేస్తే తాట తీస్తామని హెచ్చరిస్తున్నాను. మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ భవనానికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నాం. 20 నెలల పాలనలో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి.

## త్వరలో గ్రామీణ ప్రాంత యూనిట్లు

మొదటి పేజి తరువాయి

పట్టణ ప్రాంత యూనిట్లు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఆర్థిక సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి పీఎంఏవై నిధులు అందలేదు. ఆ పథకం కింద నిధులు మంజూరు కావాలంటే, తమ విధివిధానాలను రాష్ట్రాలు కచ్చితంగా అమలు చేయాలన్నది కేంద్రం నిబంధన. కాగా అందులో తేడా వస్తే నిధులు మంజూరు చేయటం లేదు. రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం అమలుకు శ్రీకారం చుట్టినప్పుడు, ఇక్కడ అనుసరించిన పద్ధతులు కేంద్రం విధివిధానాలకు అనుకూలంగా లేవు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి ఏడాది కేంద్రం నుంచి ఎలాంటి నిధులు రాలేదు. రెండో ఆర్థిక సంవత్సరానికి వచ్చేసరికి రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. కేంద్ర నిబంధనలకు అనుకూలంగా మార్పు చేర్పులు చేసుకుంది. దీంతో పీఎంఏవై పట్టణ ప్రాంత యూనిట్లు మంజూరయ్యాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం 2.7 లక్షల యూనిట్లు కావాలని గట్టిగా కోరినప్పటికీ, 1.13 లక్షల యూనిట్లనే కేంద్రం మంజూరు చేసింది. పట్టణ ప్రాంత ఇళ్లకు సంబంధించి యూనిట్ కాస్ట్ రూ.లక్షన్నర ఉండటంతో, ఆ యూనిట్లు ఎంత ఎక్కువ మంజూరైతే అంత ఎక్కువ సాయం అందుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పట్టణ ప్రాంత పరిధిని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా చూపినా, కేంద్రం మాత్రం తక్కువే మంజూరు చేసింది.

త్వరలో గ్రామీణ ప్రాంత యూనిట్లు

ఇక వీలైనన్ని గ్రామీణ యూనిట్లు సాధించటంద్వారా ఎక్కు వ నిధులు పొందే యోచనలో భాగంగా 3 లక్షల యూనిట్లు మంజూరు చేయాలని రాష్ట్రం కోరింది. కాగా అర్బన్ యూని ట్లు అడిగినవన్ని ఇవ్వనందున, గ్రామీణ యూనిట్లు తెలంగాణ కోరినన్ని ఇచ్చే యోచనలో కేంద్రప్రభుత్వం ఉందని స మాచారం. మార్చి రెండో వారంలోగా గ్రామీణ ప్రాంతయూ నిట్లను మంజూరు చేస్తారని రాష్ట్రప్రభుత్వం ఆశిస్తోంది. మంజూరైతే ఒక్కో యూనిట్‌కు రూ.72 వేలు అందుతాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ యూనిట్ కాస్ట్‌ను రూ.5 లక్షలుగా అమలు చేస్తున్నందున, అందులో రూ.72 వేలు కేంద్రం భరిస్తే అంతమేర రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభిస్తుంది.

### న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 'కుట్ర'..
## సుప్రీంకోర్టు సంచలన తీర్పు!

ఢిల్లీ: న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మంటగలిపేలా పాఠ్యపుస్తకాల్లో అభ్యంతరకర అంశాలను ప్రచురించిన ఎన్‌సీఈఆర్‌టీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో న్యాయవ్యవస్థలోని అవినీతిపై చేర్చిన అధ్యాయాన్ని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. ఆ పుస్తకంపై తక్షణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది కేవలం పొరపాటు కాదు న్యాయవ్యవస్థను కించపరిచేలా చేసిన ఉద్దేశపూర్వక కుట్ర అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

బుల్లెట్ తగిలి రక్తం చిందిస్తోంది: సీజేఐ

విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. "ఎన్‌సీఈఆర్‌టీ ప్రయోగించిన బుల్లెట్ తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు" అని మండిపడ్డారు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోమని, జవాబుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

కేంద్రం బేషరుతు క్షమాపణ

కోర్టు ఆగ్రహాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బేషరుతుగా క్షమాపణలు కోరారు. ఈ పాఠ్యాంశాన్ని ప్రభుత్వం ఏమాత్రం సమర్థించడం లేదని, పబ్లిక్ నోటీసు ద్వారా క్షమాపణలు చెబుతామని వెల్లడించారు. ఇప్పటికే వివాదాస్పద పుస్తకాల పంపిణీని నిలిపివేసి, వెబ్‌సైట్ నుంచి కూడా ఆ పాఠాలను తొలగించామని కోర్టుకు వివరించారు.

కఠిన చర్యలకు ఆదేశం

ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాగా, సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు ఈ వివాదాన్ని కోర్టు దృష్టికి తీసుకురావడంతో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ కేసులో తదుపరి పరిణామాలు మార్చి 11న జరిగే విచారణలో వెల్లడికానున్నాయి.

## ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

అతి కొద్దిమంది ప్రపంచ నాయకుల జాబితాలో ఆయన చేరారు. పశ్చిమాసియా విషయంలో భారత్ అనుసరిస్తున్న సమతుల్య, సూత్రబద్ధమైన దౌత్యనీతికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఆ దేశ పార్లమెంట్ 'నెస్సెట్' బుధవారం అత్యున్నత పురస్కారమైన 'స్పీకర్ ఆఫ్ ద నెస్సెట్ మెడల్'ను ప్రదానం చేసింది. జెరూసలెంలో నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా చేతుల మీదుగా మోదీ ఈ పతకాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న తొలి వ్యక్తిగా మోదీ నిలవడం విశేషం. రక్షణ, సాంకేతికత, వ్యవసాయం, ఆవిష్కరణల వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మోదీ చూపిన అసాధారణ నాయకత్వానికి గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు నెస్సెట్ పేర్కొంది. కాగా, ప్రధాని మోదీ 2018లో పాలస్తీనా అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తీనా'ను అందుకున్నారు. ఒకవైపు ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, మరోవైపు పాలస్తీనాకు మానవతా సాయం కొనసాగించడం ద్వారా భారత్ తన ప్రత్యేక దౌత్య వైఖరిని ప్రదర్శిస్తోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. ఈ పురస్కారంపై ప్రధాని మోదీ స్పందిస్తూ, అత్యంత వినయంతో దీనిని స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ గౌరవం ఒక వ్యక్తికి దక్కింది కాదని, భారత్-ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహానికి ప్రతీక అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. తీవ్రమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్న ప్రాంతంలో రెండు వైరి వర్గాల నుంచి అత్యున్నత గౌరవాలు పొందడం ద్వారా మోదీ ఒక వారధిగా నిలిచారని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వయనాడ్‌లో 100 ఇళ్లు... 40 మంది దుకాణదారులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం

మొదటి పేజి తరువాయి

వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కలిసి బాధితుల కోసం నిర్మించనున్న 100 ఇళ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. చురల్మల-ముండక్కాయ్ విపత్తు బాధితులకు ఈ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఈ విపత్తు వయనాడ్ ప్రజల ధైర్యాన్ని, మానవత్వాన్ని ప్రపంచానికి చూపిందన్నారు. "మీరు చాలా కోల్పోయారు, కానీ మీ ధైర్యాన్ని, మానవత్వాన్ని కోల్పోలేదు" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన తన సోదరి ప్రియాంకతో ప్రయాణంలో జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నారు. "నేను మా సోదరితో సరదాగా ఏదో అన్నాను. అప్పటి నుంచి ఆమె నాతో మాట్లాడటం లేదు. ఇక్కడికి ఫ్లైట్‌లో వచ్చేంత వరకు ముభావంగానే ఉంది. కానీ వయనాడ్‌లో అడుగుపెట్టగానే ఆమె మారిపోయింది. మాకు వయనాడ్ అంటే అదే!" అని చెప్పడంతో సభలో నవ్వులు పూశాయి. ఈ ప్రాంతంతో తమకు రాజకీయాలకు అతీతమైన బంధం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... జూలై 30న విపత్తు జరిగిన వెంటనే తాను ఈ ప్రాంతానికి వచ్చినప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నేను చూసిన దృశ్యాలు నా జీవితంలో మర్చిపోలేను" అని అన్నారు. ఇళ్లు, జీవనోపాధి, వ్యాపారాలు కోల్పోయిన కుటుంబాల పరిస్థితి తనను కలచివేసిందని చెప్పారు. అప్పటికి, ఇప్పటికి తాను మీ కుటుంబంలో ఒకరిగా మారిపోయానని భావోద్వేగంగా అన్నారు. ఈ సమస్యను పార్లమెంటులో ప్రస్తావించామని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరామని ప్రియాంక తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి నిలిచారని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు కింద ప్రతి కుటుంబానికి 8 సెంట్ల స్థలంలో 1,100 చదరపు అడుగుల ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. అలాగే, నష్టపోయిన 40 మంది దుకాణదారులు తమ వ్యాపారాలను తిరిగి ప్రారంభించుకోవడానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు.

### వారం రోజుల్లో కొత్త పార్టీ
## పేరు ప్రకటిస్తాం

మొదటి పేజి తరువాయి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన ఆమె, పార్టీ ప్రారంభానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. "వారం రోజుల్లో పార్టీ పేరు ప్రకటిస్తాం. పొత్తుల కోసం కూడా చర్చలు జరుపుతున్నాం. ఈ చర్చలు కచ్చితంగా ఒక మంచి నిర్ణయానికి దారితీస్తాయి" అని శశికళ పేర్కొన్నారు. అయితే, ఏ పార్టీలతో చర్చలు జరుపుతున్నారనే వివరాలను వెల్లడించడానికి ఆమె నిరాకరించారు. ఈ వ్యాఖ్యలతో తమిళనాట రాజకీయ ఊహాగానాలు మళ్లీ మొదలయ్యాయి. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో కొత్త పార్టీ నిర్మాణం సవాలుగా మారదా? అని విలేకరులు ప్రశ్నించగా శశికళ ధీమా వ్యక్తం చేశారు. తన రాజకీయ ప్రస్థానం, ప్రజా జీవితం గురించి తమిళనాడు ప్రజలకు బాగా తెలుసని, కాబట్టి పార్టీకి ప్రజల మద్దతు కూడగట్టడం పెద్ద కష్టమేమీ కాదని ఆమె అభిప్రాయపడ్డారు. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శశికళ ప్రకటనను రాజకీయ విశ్లేషకులు ఒక ముఖ్యమైన పరిణామంగా చూస్తున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయిలో కసరత్తు ముమ్మరం చేసిన తరుణంలో శశికళ రాకతో కొత్త రాజకీయ సమీకరణాలు, పొత్తుల వ్యూహాలు తెరపైకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా నిన్న కన్నుమూసిన సీపీఐ సీనియర్ నేత ఆర్. నల్లకన్నుకు శశికళ నివాళులర్పించారు. ఆయన పేదల సంక్షేమానికే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని ఆమె కొనియాడారు. ఎంపీగా గానీ, ఎమ్మెల్యేగా గానీ ఏ పదవి చేపట్టకపోయినా, తన సిద్ధాంతాలకు కట్టుబడి చివరి వరకు నిలిచారని గుర్తు చేసుకున్నారు. "ఆయన అందరితో ఆప్యాయంగా ఉండేవారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు, ఆయన ఉద్యమానికి తీరని లోటు" అని శశికళ విచారం వ్యక్తం చేశారు. తాజా ప్రకటనతో రాబోయే నెలల్లో తమిళనాట రాజకీయ కార్యకలాపాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయని స్పష్టమవుతోంది.

## కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే
### కాళేశ్వరం వైఫల్యాలపై మంత్రి పొంగులేటి

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. ప్రాజెక్టులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ దూరమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యమని ఆయన ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 1.08 లక్షల కోట్ల అంచనాతో నిర్మించి, కేవలం 110 టీఎంసీల నీటిని మాత్రమే అందుబాటులోకి తీసుకురావడం గత పాలకుల అసమర్థతకు నిదర్శనమని పొంగులేటి మండిపడ్డారు. ఎన్నికలకు ముందే బ్యారేజీలు కుంగిపోయాయని అన్నారు. ఆ తప్పిదాల నుంచి తప్పుకోవడానికే ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీల మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందన్న విషయం బహిరంగ రహస్యమేనని, అందుకే వారు ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సలహాలు ఇవ్వాల్సింది పోయి, కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం దురదృష్టకరమని పొంగులేటి అన్నారు. తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడుతుందని, గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది రైతులకు మేలు చేకూర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు.

## ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ ఖమ్మం..

ఖమ్మం: లోకల్ గైడ్ఈ రోజు అనగా 25.02.2026 నాడు, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గారు, ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్ మరియు ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన క్రింది నిందితులను అరెస్టు చేయడం జరిగింది: 1.తల్లూరి కృష్ణ నివాసం: వినోబా నవోదయ కాలనీ, ఈనాడు కార్యాలయం సమీపంలో, ఖమ్మం. 2.మంకిడి లింగ రాజు ఏ లింగయ్య నివాసం: వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం. 3ముడిగ రాములు నివాసం: ములగూడెం గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం. పై నిందితులు గ్యాంగ్‌గా ఏర్పడి, తాము ప్రాణ= భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారం చేసి, అమాయక ప్రజలను ప్రేరేపించి భూదాన్ భూముల్లో గృహ స్థలాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ. 40,000/- నుండి రూ. 1,00,000/- వరకు వసూలు చేశారు. తదనంతరం భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు మరియు ప్రైవేట్ పట్టా భూములను అక్రమంగా ఆక్రమించి షెడ్లు నిర్మించారు. ఆ భూములను మరికొంతమంది అమాయకులకు అమ్మకానికి చూపించి మోసం చేశారు. ఈ చర్యల వల్ల అనేక మంది బాధితులు మోసపోయారు. అలాగే 07.02.2026 నాడు, నిందితులు మరియు ఇతర భూదాన్ కాలనీ సభ్యులు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని కంపార్ట్‌మెంట్ నెం. 40 అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, అటవీ శాఖ అధికారులు సరిహద్దు చైన్‌లింక్ ఫెన్సింగ్ పనులు నిర్వహిస్తున్న సమయంలో వారి విధి నిర్వహణకు అడ్డంకులు కల్పించి, వారిపై దాడి చేశారు. నిందితులు గృహ స్థలాలు ఇస్తామని చెప్పి అమాయక ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసినట్లు తేలింది. ఇట్టి కేసులలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఎవరైనా బాధితులు మోస పోయినట్లాయితే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.ఎస్. ఖానాపురం హవేలీ,ఖమ్మం

## ఏదులాపురంలో క్రికెట్ కిక్..

**మార్చి 1 నుంచి పాలేరు స్థాయి పరుగుల పండగ**

**– కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం**

కరుణగిరి :లోకల్ గైడ్ :కరుణగిరి : పాలేరు నియోజకవర్గ క్రికెట్ ప్రేమికులకు పండుగలాంటి వార్త! ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. మార్చి 1వ తేదీ నుంచి ఏదులాపురం కరుణగిరిలోని కేంద్రీయ విద్యాలయం రోడ్డు మైదానంలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### ఎనిమిది ఓవర్ల పోరు

ఈ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా 8 ఓవర్ల ఫార్మాట్‌లో సాగనున్నాయి. పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జట్లు పాల్గొని తమ సత్తా చాటాలని నిర్వాహక కమిటీ ఆహ్వానం పలుకుతోంది. టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్లకు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు. ప్రథమ విజేతకు రూ. 25,000, ద్వితీయ విజేతకు రూ. 15,000 మరియు తృతీయ విజేతకు రూ. 10,000 నగదు బహుమతులు అందజేయనున్నారు.

### క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తి

ఈ పోటీలలో పాల్గొనే జట్లు రూ. 799 ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని, ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందే జట్లు మైదానానికి చేరుకోవాలని, అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఆసక్తి గల జట్లు ఇతర వివరాల కోసం పి. సంపత్ (9912189317), జి. శ్రీకాంత్ (9908858329), నాయుడు (9490025982), పవెల్ (9100545354) నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఏదులాపురం ప్రాంత క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరచాలని కరుణగిరి యూత్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## తిమ్మారెడ్డి గూడెంలో ఇందిరమ్మ ఇళ్ళు. సీసీ రోడ్డు ప్రారంభించిన.

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్ తెలంగాణ )వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధి దారులు సూర్యపెల్లి జ్యోతి శ్రీను నూతన ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లబ్ధి దారుల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్లు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## సత్తుపల్లి నియోజకవర్గం-- పెనుబల్లి ......ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన



పెనుబల్లి:లోకల్ గైడ్ :పెనుబల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించిన ..... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి సింగరేణి వారి ఆధ్వర్యంలో సహకారం తో పెనుబల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి కీ వైద్య పరికరాలు అందించిన . రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ ... ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో,ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, ఆసుపత్రి సూపెరడెంట్ కిరణ్ , కల్లూరు చైర్మన్ నీరజ చౌదరి,వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు , ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్స్, హాస్పిటల్ సిబ్బంది, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....



## ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతం చేయాలి నిర్లక్ష్యానికి తావు ఉండదు. ---మేయర్

**ఉడెఫ్ , ఎం జి ఎఫ్ నిధులతో కొనసాగుతున్న పనులపై మేయర్ సమీక్ష**



ఖమ్మం,:లోకల్ గైడ్ :నగరపాలక సంస్థ పరిధిలో యుఐడిఎఫ్ , ఎం జి ఎఫ్ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై నగర మేయర్ శ్రీమతి పునుకులు నీరజ, సమగ్ర సమీక్ష నిర్వహించారు. మేయర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. నగరంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ పనుల పురోగతిని మేయర్ విడమరచి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని, పనులలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనులు సమయానికి పూర్తయితేనే ప్రజలకు నిజమైన ప్రయోజనం చేకూరుతుందని మేయర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ ఈ కృష్ణలాల్, డిఇలు ఏలు హాజరయ్యారు.

## గీతంలో ప్రమాణ కోసం సర్వం సిద్ధం

**-ప్రతిభ, అనుభవపూర్వక అభ్యాసంతో**

**-అబ్బురపరచనున్న వార్షిక వేడుక**




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వార్షిక ఉత్సవం 'ప్రమాణ 2026'ను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనుంది. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మార్గదర్శనంలో స్టూడెంట్ ఆర్గనైజింగ్, లీడర్ షిప్ కమిటీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ముందస్తు వేడుకలతో ఈ యేడాది ప్రమాణ ఆరంభమైంది. ఇందులో నృత్య, పాటల పోటీలు, ఆటో ఎక్స్ పో, ముఖాముఖి చర్చలను ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్లు అన్నింటిలో హైదరాబాద్ ప్రాంగణ అధికార మస్కట్ రోరోను ప్రదర్శిస్తున్నారు. ఇక తొలిరోజు ప్రమాణ 2026 ఆటో ఎక్స్ పోతో శుభారంభం కానుంది. ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి ప్రదర్శనతో పాటు డి.జే నందిజీ యొక్క హై-ఎనర్జీ డీజే సెట్ వంటివి అలరించనున్నాయి. చివరి రోజు, ఫిబ్రవరి 28న, కశ్యప్ ప్రదర్శనలు, డీజే స్వాట్రెక్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం ప్రదర్శనను ప్రేక్షకులు వీక్షిస్తారు. వాటికి నృత్యం, సంగీతం, నాటకం, సాంస్కృతిక యుద్ధాలు వంటి ఉన్నత స్థాయి పోటీలు జతకలుస్తాయి. వీటికి అదనంగా, 'మూడు రోజులు మూడు అనుభూతులు' పేరిట మోటార్ స్పోర్ట్స్, గ్లామ్ అండ్ గాలా, ప్రధాన పాత్ర వంటి ఇతివృత్తాలతో నిర్వహిస్తున్నారు. 'ప్రమాణ ఉత్సవం కంటే ఎక్కువ. ఇది ఆచరణతో కూడిన అనుభవపూర్వక అభ్యాసం. ప్రణాళిక, బడ్జెట్, అమలు, సమన్వయం, సమయ నిర్వహణ వంటి విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు అవసరమైన అన్ని ప్రధాన జీవన నైపుణ్యాలను ఆచరణాత్మకంగా నేర్చుకుంటారు. మరీ ముఖ్యంగా, ఆనందాన్ని ఆస్వాదిస్తూ నేర్చుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. బాధ్యత, వేడుకల సమతుల్యత ప్రమాణకు నిజమైన నిర్వచనం' అని ప్రమాణ విస్తృత ప్రభావాన్ని క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వివరించారు. మొత్తంమీద, ప్రతిభ, నాయకత్వం, అభ్యాసం వంటివి తరగతి గదికి మించి నేర్చుకునే శక్తివంతమైన వేదికగా ప్రమాణ 2026 నిలుస్తుంది.

## కేటీ రామారావు పేదల పక్షాన పోరాటం.. ఖమ్మం భూదాన్ బాధితులకు పరామర్శ

**-నాగర్ కర్నూల్ బాలిక కుటుంబానికి రూ.1 లక్ష సహాయం**

**-కేటీఆర్ సేవలను, పోరాటాలకు పూర్తి మద్దతు..పార్ నంది శ్రీకాంత్**





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఖమ్మం అర్బన్ మండలంలోని భూదాన్ భూముల గుడిసెల కూల్చివేత ఘటనలో బాధిత కుటుంబాల ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. బాధితులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..భూదాన్ భూములలో సంవత్సరాలుగా నివసిస్తున్న పేదలను ముందస్తు నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయమని విమర్శించారు. ప్రత్యామ్నాయ స్థలం లేదా గృహాలు కల్పించకుండా కూల్చివేతలు చేపట్టడం సరైంది కాదన్నారు. పేదల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో నాగర్ కర్నూల్ జిల్లాలో మరణించిన బాలిక కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం ప్రకటించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాల కు న్యాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. చందానగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ కేటీఆర్ చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటించారు. పేదల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికీ వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్ నంది శ్రీకాంత్ మాట్లాడుతూ.. కేటీఆర్ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఖమ్మం గుడిసె వాసుల సమస్యపై కూడా న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కేటీఆర్ పరామర్శతో బాధిత కుటుంబాలకు ధైర్యం కలిగిందని స్థానికులు పేర్కొన్నారు.

# చలో వరంగల్.

**హాస్పిటల్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.**

**రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.**

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 26. (లోకల్ గైడ్)ఈనెల 28వ తేదీన వరంగల్ లో జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండలోనీ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులు పర్మినెంట్ కు నోచుకోలేదని నేటికీ శ్రమదోపిడికి గురవుతున్నారని కావున ఆసుపత్రి కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకున్నా అరకొర వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రభుత్వ ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారని అన్నారు.. సమాన పనికి సమాన వేతనం అందించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి దశాబ్దాలు గడుస్తున్న కోర్టు తీర్పులను కూడ అమలు చేయకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యరంగంలో ఏజెన్సీల విధానం ద్వారా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు అందిస్తున్నారని దీనిద్వారా ఏజెన్సీల కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారే తప్ప ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వారి సంక్షేమం ప్రభుత్వ ఖజానా గణాంకాల్లో లెక్కలు తప్ప క్షేత్రస్థాయిలో కాంట్రాక్టు కార్మికుల బతుకులు ఆగం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీల విధానం రద్దుచేసి తక్షణమే కార్పొరేషన్ ద్వారా నేరుగా కార్మికులకు జీతభత్యాల అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే హాస్పిటల్ కార్మికులకు వచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవటం లేదని టెండర్ల కాలపరిమితి ముగిసిన నేటికీ పాత టెండర్లను కొనసాగిస్తూ తక్కువ వేతనాలతో పని చేయిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే కొత్త టెండర్లు పిలిచి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధనకై ఈ నెల 28న వరంగల్ జిల్లా కేంద్రంలో వేలాదిమందితో భారీ ప్రదర్శన కార్మిక సభను ఏర్పాటు చేస్తున్నామని కనుక వరంగల్ సభకు మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున తరలి రావాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఏం యాదగిరి పి ఎల్లమ్మ పద్మ అన్నపు లింగస్వామి, మధు. లక్ష్మణ్ ,భాగ్యమ్మ , అనూష, లక్ష్మీ,సబిత అలివేలు సంపూర్ణ కవిత కల్పన యాదమ్మ, ఏ శ్రీదేవి మమత, నవీన్, ప్రసాద్ మహేష్ మంజుల సైదమ్మ శివ , విజయ్, టి పద్మ ,అండాలు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు మానవత్వంతో పని చేయాలి. పేదలకు వైద్య సేవలు అందించాలి.

**నల్గొండ మెడికల్ కళాశాలను రాష్ట్రంలోని ఉత్తమమైన కళాశాలగా తీర్చిదిద్దుతాం.**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 26.( లోకల్ గైడ్). డాక్టర్లు తెల్ల కోటుకు పరిమితం కాకుండా, మానవతా దృక్పథంతో పేదలకు వైద్య సేవలందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో "అద్వితీ -2026" పేరున నిర్వహించిన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు . నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయబడిందని, వైద్య కళాశాలలో చదివే విద్యార్థులు సబ్జెక్టులతో పాటు, మానవత్వాన్ని కూడా నేర్చుకోవాలని, తెల్ల కోటు బాధ్యతకు "సింబల్ "అని అన్నారు. కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తీర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని , వైద్య కళాశాల విద్యార్థుల కోసం రెండు ఏసీ బస్సులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. నెలలోపు వీటిని మంజూరు చేస్తామన్నారు. ఇటీవలే ఏఐజి ఆసుపత్రి డాక్టర్ నాగేశ్వరరెడ్డిని ప్రభుత్వ వైద్య కళాశాలకు తీసుకురావడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో చదివిన పి జి విద్యార్థులను పరిశోధన నిమిత్తం తన ఆసుపత్రిలో ప్రతి సంవత్సరం 45 మంది చొప్పున తీసుకునేందుకు అంగీకరించారని, ఇందుకు సంబంధించిన ఎం ఓ యు ను త్వరలోనే కుదుర్చుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో వైద్య విద్యనే కాకుండా, చదువుకోసం ప్రతి పేద విద్యార్థికి సహకారం అందిస్తామని, ఇందుకు తమను సంప్రదించాలని, విద్యాభివృద్ధిలో భాగంగా బొట్టు గూడా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను, అలాగే ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని , పట్టణంలోని మరికొన్ని పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దుతామని, 900 కోట్ల రూపాయలతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో నల్గొండను స్మార్ట్ సిటీగా, మోడల్ సిటీగా చేస్తామని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాబోయే డాక్టర్లు గ్రామాలలో పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ వత్తి పవిత్రమైందని, రోగులను చిరునవ్వుతో పలకరించి వారికి వైద్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ అష్రఫ్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,డాక్టర్లు ఆయా వైద్య విభాగాల అధిపతులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మేయర్లు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముచింతల్ స్వర్ణ భారతి ట్రస్ట్ లో కేశంపేట మండలం 29గ్రామపంచాయతీ ల సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమం



లోకల్ గైడ్ కేశంపేట :రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల కు పంచాయతీ రాజ్ చట్టం పై అవగాహన, సర్పంచ్ విధులు, బాధ్యతలు, ఆర్థిక వనరులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ల పై పంచాయతీ రాజ్ శాఖ లో అనుభవం కలిగిన అధికారులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, ఈ శిక్షణ లో సర్పంచ్ లు ఈ శాఖ పై అవగాహన తెలుసుకొని మంచి పరిపాలన అందిచడానికి ఉపయోగం ఉంటుంది, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమం లో వసతులు చాలా బాగా ఏర్పాటు చేసారు మా సర్పంచుల అందరికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియచేసారు.

## సాహస వీరుడు సావర్కర్ బిజెపి




నారాయణపేట ఫిబ్రవరి 26(లోకల్ గైడ్): స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన దామోదర సావర్కర్ సాహస వీరుడని బిజెపి నాయకులు పేర్కొన్నారు. గురువారం వీరసవర్కర్ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులుమిర్చివెంకటయ్య. కేంద్ర ప్రభుత్వ న్యాయవా ది.రఘువీర్ యాదవ్. పట్టనబీజేపీ ప్రధాన కార్యదర్శినక్కసత్యనారాయణ. జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ సీనియర్ నాయకులు. నాయకులు జిలక్మి కాంత్,డి.మల్లేష్, బాబు,రఘు,దొండే నర్సింహా,చలపతి, కుర్వ శ్రీనివాస్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేట కలెక్టర్ పట్నాయక్ బదిలీ

## నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్





నారాయణపేట ఫిబ్రవరి 26:(లోకల్ గైడ్): నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బదిలీ అయ్యారు.ఆమెను ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది.ఆమె స్థానంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను నారాయణపేట జిల్లా కలెక్టర్ గా నియమించింది. పట్నాయక్ జిల్లా కలెక్టర్ గా తనకంటూ ఒక ముద్ర వేసుకుని ప్రజల మన్ననలు పొందారు.కాగా నారాయణపేట జిల్లా కలెక్టర్ గా నియమితులైన 2017 ఐ ఏ ఎస్ క్యాడర్ ప్రతీక్ జైన్ భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పని చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించా రు.ప్రస్తుతం బదిలీ లో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ గా నియమ తులయ్యారు.

# న్యాయవాదుల నాల్గవ రోజు దీక్షకు మద్దతు పలికిన బిజెపి నాయకులు



నారాయణపేట ఫిబ్రవరి 26:(లోకల్ గైడ్): న్యాయవాద పరిరక్షణ చట్టం అమలు కొరకై గత నాలుగు రోజులుగా నారాయణపేట కోర్టు ముందు దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు నాలుగవ రోజు గురువారం బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు.బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య నాయ కత్వంలో బిజెపి కార్యకర్తలు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపినారు. సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ ఈరోజు రాష్ట్రం నలుమూలల నుండి ఫెడరే షన్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు అన్ని కోర్టుల పరిధిలో నుండి రోడ్డెక్కి పాద యాత్రలు చేస్తున్న న్యాయవా దులకు పాదయాత్రలకు మద్దతుగా నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షు డు దామోదర్ గౌడ్ ఆధ్వ ర్యంలో నాలుగు రోజులుగా దీక్షలు కొనసాగిస్తున్నారని అన్నారు. దీక్షలో ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి కోట కొండ సీతారామారావు కురుమన్న గౌడ్ టి రామ చంద్రయ్య లక్ష్మీపతి గౌడ్ కే నరసింహులు క్రాంతి కుమార్ సంజన లక్ష్మీనారాయణ కృష్ణ పాల్గొనగా ఉదయము కాలేశ్వరం నాయకత్వంలో రాములు మోహన్ యాదవ్ మహేష్ యాదవులు పాద యాత్రకు బయలుదేరి వెళ్ళారు.సంఘీభావం తెలిపిన వారిలో బిజెపి నాయకులు కృష్ణ, లక్ష్మీకాంత్, బాబు,మల్లేష్,నక్క సత్యానా రాయణ,చలపతి,కు ర్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హిందుత్వ" సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన

# ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్



నారాయణపేట ఫిబ్రవరి 26:(లోకల్ గైడ్): హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్ అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ అన్నారు. గురువారం నారా యణపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ చౌరస్తాలో వీరసావర్కర్ వర్ధంతి వేడు కలను విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌరస్తాలో ఉన్న సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీర సావర్కర్ 1883 సంవత్సరం నాసిక్ సమీపంలోని భాగూర్ గ్రామంలో జన్మించాడన్నారు. వీర సావర్కర్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, రాజకీయ నాయకుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోబ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలు చేశాడని తెలిపారు. అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించాడనీ పేర్కొన్నారు. బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. వీర సావర్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో మురళీ భట్టడ్, రవికుమార్ గౌడ్, అరవింద్, కడుదాస్ ప్రవీణ్, శ్రవణ్, మ్యాతరి ఆకాష్, చక్రి, భోగం అన్వేష్, గిరీష్, బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకి పోలీసులు అమలు చేసిన పేట రూరల్ పోలీసులు



నారాయణపేట ఫిబ్రవరి 26(లోకల్ గైడ్): ప్రజల చెంతకు పోలీసులు కార్యక్రమాన్ని గురువారం నారాయణపేట రూరల్ పోలీసులు అమలు చేశారు.గ్నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోట కొండ గ్రామంలో చోటుచేసు కున్న అగ్ని ప్రమాద ఘటనపై పోలీసులు తక్షణమే స్పందిం చి ఘటన స్థలంలోనే కేసు నమోదు చేశారు.కోటకొండ గ్రామానికి చెందిన మూడింట్ల కృష్ణ కు చెందిన టి ఎస్ ఓ జి యు ఏ 4941 నంబర్ గల ఆటోను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టి కాల్చివేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్సై రాముడు సంఘటనా స్థలానికి చేరు కుని బాధితుడితో మాట్లాడి వివరాలు సేకరించారు.బాధితుడి నుంచి పిటిషన్ స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రాముడు తెలిపారు. ఆటోకు నిప్పు పెట్టిన వ్యక్తు లను త్వరలోనే గుర్తించి పట్టుకుని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన స్పష్టం చేశారు.ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



నారాయణపేట ఫిబ్రవరి 26:(లోకల్ గైడ్): కృష్ణ మండలం కున్సీ జిల్లా పరిషద్ హై స్కూల్ లో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్స వాన్ని ఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్, డి.ఈ.ఓ, మండల విద్యాధికారి, చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులుగా బాధ్య తలు స్వీకరించి తరగతులకు తామే బోధించారు.కలెక్టర్‌గా శిరీష, డి.ఈ.ఓగా ఐశ్వర్య, మండల విద్యాధికారిగా శంకర్ లింగ, చైర్మన్‌గా పవిత్ర, ప్రధానోపాధ్యాయునిగా కవిత బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మహా దేవి, దివ్య, అక్షయ,నింగమ్మ, అక్షిత, వైష్ణవి, మాధవి, లక్ష్మి, కీర్తి సేవలందించారు. పి.ఈ.టిలుగా పవన్, పవిత్ర; అటెండర్‌లుగా బాబు, తిమ్మ ప్ప, సునీల్, సాయి తదిత రులువ్యవహరించారు.అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయిని బి. సంతోషి, ఉపాధ్యాయులు ఖాసీం అలీ, సత్యనారాయణ రెడ్డి, నరేందర్, నర్సిములు, సౌమ్య, స్వాతి, గీత, నగేష్, ఆరిఫ్, రాధిక, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

## హాజరు శాతం 98.03% నమోదు

లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు.మొత్తం 15,515 మంది విద్యార్థులకు గాను 15,209 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 14,296 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 913 మంది విద్యార్థులు హాజరైనారని తెలిపారు.మొత్తం 306 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, అందులో జనరల్ కోర్సుకు చెందిన 259 మంది, వృత్తి కోర్సుకు చెందిన 47 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం హాజరు శాతం 98.03% నమోదైందనీ,ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్, డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 5 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 14 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కార్పొరేటర్ బరిలో వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

-రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువ

-సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అండతో రంగంలోకి


-ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్న వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రముఖ బిల్డర్, సంఘ సేవకుడు, మృదు స్వభావి అయిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఈసారి సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటి రామారావు అండదండలతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా సమాజ సేవలో నిరంతరం కొనసాగుతు న్న ఆయన, ప్రజల ఆశీస్సులతో సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. “రెండు దశాబ్దాల సేవా ప్రయాణం“ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ గత ఇరవై ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం వేలాది జ్యూట్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు.“ప్రజల కోసం ఉచిత అంబులెన్స్“ సామాజిక బాధ్యతగా అత్యవసర వైద్య సదుపాయాల కోసం అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచడం ఆయన సేవా కార్యక్రమాలలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య సహాయం అందేలా పలు కార్యక్రమాలు చేపట్టారు. “అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు“ సైబరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఒక డివిజన్ నుండి కార్పొరేటర్‌గా పోటీ చేయనున్న ఆయన, పారదర్శక పరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణ వంటి అంశాలను ప్రధాన అజెండాగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటివరకు చేసిన సేవలకు ప్రజలు చూపిన ఆదరణే నాకు ప్రేరణ. బిఆర్ఎస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా, నాయకత్వంలో ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాను. ఈసారి ప్రజాప్రతినిధిగా సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను అని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయన పోటీ స్థానిక రాజకీయాలలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రజల ఆశీర్వాదంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్ లో అత్యాధునిక సంతాన సాఫల్య కేంద్రం అందుబాటులోకి రావడం అభినందనీయం

## శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట :షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, షాద్‌నగర్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ఏర్పాటు కావడం సంతాన సాఫల్యం కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ఇటువంటి వైద్య సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో 'ఏఐ' ట్రాఫిక్ మంత్రం

## -జ్యూరిక్ సాంకేతికతపై సీపీ డాక్టర్ ఎం.రమేష్ సమీక్ష




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా పోలీసులు సరికొత్త వ్యూహాలను అమలు చేయడానికి సిద్ధమవుతున్నారు. యూరప్ దేశాలలో విజయవంతంగా అమలవు తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ప్రిడిక్టివ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ విధానాన్ని సైబరాబాద్‌లో ప్రవేశపెట్టే అవకాశాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గచ్చిబౌలిలోని పీఎస్ఐఓసీ, ఎస్‌సీఎస్‌సీ సమావేశ మందిరంలో సీపీ డాక్టర్ ఎం.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్విట్జర్లాండ్‌కు చెందిన ట్రాన్స్ స్కాలిటీ సంస్థ సీఈఓ డాక్టర్ లూకాస్ అంబుల్ ఏఐ ఆధారిత ట్రాఫిక్ పరిష్కారాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ముందుగానే రద్దీ అంచనా ఏఐ సాంకేతికత ద్వారా నగరంలోని ట్రాఫిక్ నమూనాలను విశ్లేషించి, ఎక్కడ రద్దీ ఏర్పడే అవకాశం ఉందో ముందుగానే గుర్తించ వచ్చని తెలిపారు. ఈ వ్యవస్థ సిగ్నల్‌లను స్వయంచాలకంగా నియంత్రించి వాహనాల రాకపోకలను సమర్థవంతంగా నిర్వహించగలదని వివరించారు. దీని వల్ల ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ఇంధన వినియోగం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.“రోడ్డు భద్రతే లక్ష్యం“ నగరంలో అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ట్రాఫిక్ ప్రణాళికలు రూపొందించాలని సీపీ అధికారులను ఆదేశించారు. ఆధునిక ఇంటెలిజెంట్ ట్రాఫిక్ టెక్నాలజీల వినియోగం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడటంతో పాటు పోలీసు సిబ్బంది పనితీరు కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు టి.అన్నపూర్ణ, ఐ. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్, ఆస్కి (ఏఎస్ సీఐ) ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మారుతి నెక్స షోరూంలో మొదటి ఈ-విటరా వాహనాన్ని ప్రారంభించిన టిజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి




లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డిలోని నూతనంగా ప్రారంభించిన మారుతి నెక్సా షోరూంలో మారుతి సుజుకి సంస్థకు చెందిన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈ విటరా వాహనాన్ని ప్రారంభించిన టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడం దేశ అభివృద్ధికి శు భపరిణామం. గ్రీన్ మొబిలిటీ దిశగా భారత్ ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ విటారా వంటి వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాను.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మారుతి సుజుకి సాయి సర్వీస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి , మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శిరీష , వెంకట్ , మారుతి సాయి సర్వీస్ జనరల్ మ్యానేజర్ గిరిబాబు , నెక్స మ్యానేజర్ అబిద్ , మ్యానేజర్లు గోళ్ళూరి వరదరాజు , రాజేంద్ర చారి , రవి , హేమంత్, సురేందర్ , సచిన్, దినకర్ , శిరీష , ప్రమానిక్ , శివ , దినేష్, చరణ్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే.





మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంకుని ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలువారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ కౌన్సిలర్స్ చక్రపాని, అవట శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాతూరి ప్రసాద్, నాగలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బ్లైండ్ విద్యార్థులకై ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ కార్నర్ సదుపాయాలను నల్లగొండ జిల్లా గ్రంథాలయంలో ప్రారంభించడం గర్వకారణం.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ నల్లగొండ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్).జిల్లాలో పప్రథమంగా బ్లైండ్ విద్యార్థుల కై ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ కార్నర్ సదుపాయాలను నల్గొండ జిల్లా గ్రంథాలయంలో ప్రారంభించడం గర్వకారణమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం ఏ ఆఫీజ్ ఖాన్ తెలిపారు.గురువారం నల్గొండ. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బ్లైండ్ (దృష్టి లోపం ఉన్న) పాఠకులు,విద్యార్థుల కై ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ కార్నర్ ను ఆయన ప్రారంభించారు.విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలని,ఇందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.బ్లైండ్ విద్యార్థుల కు ఏర్పాటు చేసిన సదుపాయాలు,బ్రెయిలి పుస్తకాలు,ఆడియో బుక్స్ ,ఈ-బుక్స్‌స్క్రీన్ రీడర్ సాఫ్ట్‌వేర్‌తో కూడిన కంప్యూటర్లు,ప్రత్యేకంగా చదువుకునే విభాగం సహాయక సాంకేతిక పరికరాలలు ఉపయోగించుకోవాలని చెప్పారు. అనంతరం 202627 సంవత్సరానికి సంబంధించిన జిల్లా గ్రంథాలయ సంస్థ వార్షిక బడ్జెట్ సమావేశం గ్రంథాలయ సంస్థ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌కు సమావేశం ఆమోదం తెలిపింది. ఈ బడ్జెట్ ద్వారా గ్రంథాలయాల అభివృద్ధి, పుస్తకాల కొనుగోలు, భవనాల మరమ్మతులు, డిజిటల్ లైబ్రరీ విస్తరణ, భద్రతా చర్యలు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.జిల్లాలో అవసరమైన చోట పబ్లిక్ రీడింగ్ సెంటర్లు ప్రారంభిస్తామన్నారు.గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీలు గ్రంథాలయ సెస్ ను సకాలంలో చెల్లించాలన్నారు.జిల్లాలోని ప్రతి గ్రంథాలయాన్ని సమగ్ర జ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని చైర్మన్ స్పష్టం చేశారు.విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కార్యదర్శి బాలమ్మ , అనిల్ కుమార్, కృష్ణ ,మోహన్ నరసింహారెడ్డి గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి బదిలీ

-యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా నియామకం

-నూతన తహసీల్దార్ గా మహిపాల్ రెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకారెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలువురు డిప్యూటీ కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు బదిలీ అయ్యారు. శేరిలింగంపల్లి నూతన తహసీల్దార్‌గా ప్రస్తుతం నర్సాపూర్ ఆర్డీవోగా పనిచేస్తున్న మహిపాల్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఇతర నియామకాలు ఇలా ఉన్నాయి: జోగులాంబా గద్వాల జిల్లా డీఆర్‌వోగా పద్మజా రాణి,మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా హరిప్రియా, అదిలాబాద్ అదనపు కలెక్టర్‌గా భుజంగరావు, గద్వాల ఆర్డీవోగా టి.శ్రీనివాస్ రావు, నర్సాపూర్ ఆర్డీవోగా పి.రామకృష్ణ, చేవెళ్ల ఆర్డీవోగా ప్రతాప్ సింహారెడ్డి,ఖమ్మం ఆర్డీవోగా శ్రీనివాస్, మెట్పల్లి ఆర్డీవోగా నర్సింహారావు, నల్గొండ స్పెషల్ కలెక్టర్‌గా మాధవి దేవి, ఎల్లారెడ్డి ఆర్డీవోగా ప్రభాకర్, వీరితో పాటు పలువురు స్పెషల్ కలెక్టర్లను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. తాజా బదిలీలతో సంబంధిత జిల్లాల్లో పరిపాలనా మార్పులు చోటుచేసుకున్నాయి.

## అభ్యాస్ టెక్నో హెస్కూర్ లో స్వపరిపాలనా దినోత్సవం .

విద్యార్థులు అధికారులు అయిన వేళ.

మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్ తెలంగాణ )స్థానిక సంతోష్ నగర్ నందు గల అభ్యాస్ టెక్నో హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థినీ విద్యార్థులు గురువారం నాడు స్వపరిపాలనా దినోత్సవంను ఉత్సాహంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా యు. వేదశ్రీ ఎంఈఓ గా జె. గీతిక, డిఇఓగా జి.ప్రసన్న.ఆర్డీవో గా ఎం.మణి ప్రియ కలెక్టర్ గా రోహన్ కృష్ణ సబ్ కలెక్టర్ సాక్షితా రెడ్డి ఆర్జెడిగా మణి ప్రియ ఎడ్యుకేషన్ సెక్రటరీ గా సింధుఎడ్యుకేషన్ మంత్రిగా ఎం రితీష్ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు స్వపరిపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి కరస్పాండెంట్ వంగాల పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పోలీస్ దర్బార్ నిర్వహించిన పేట
# జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 26:లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లోని ఆర్మడ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది,హోం గార్డులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం పోలీస్ దర్బార్ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సర్వీస్ కు సంబంధించి సమస్యలు, హెడ్ క్వాటర్స్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలు, సూచనలు, రోజువారి విధి నిర్వహణ అంశాలను స్వయంగా విన్న ఎస్పీ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మరియు హోం గార్డుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు మరియు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ప్రధానమని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు.సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాల వంటి అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యంపెంపొందించుకోవాలని, అలాగే తమతల్లిదండ్రులను ఫ్యామిలీని బాగా చూసుకోవా లని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.హోం గార్డులు కూడా పోలీసు కుటుంబంలో భాగమేనని, వారి సేవలు అమూల్యమని ఎస్పీ ప్రశంసించారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి ఉండాలని స్పష్టం చేశారు.ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వ్ అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్ ఎస్సై లు శ్వేత, కృష్ణ చైతన్య, శివన్న, ఏ ఆర్ ఎస్సై లు, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు, హోమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్స వాలు



నారాయణపేట ఫిబ్రవరి 26లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో గురువారం ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహానికి వేద పండితులు ప్రాణ ప్రతిష్ఠ చేశారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ ఆడపడుచులు,మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అభ్యాస్ టెక్నో హెస్కూల్ లో స్వపరిపాలనా దినోత్సవం .

విద్యార్థులు అధికారులై అలరించిన వేళ



మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్ తెలంగాణ )స్థానిక సంతోష్ నగర్ నందు గల అభ్యాస్ టెక్నో హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థినీ విద్యార్థులు గురువారం నాడు స్వపరిపాలనా దినోత్సవంను ఉత్సాహంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా యు. వేదశ్రీ ఎంఈఓ గా జె. గీతిక, డిఇఓగా జి.ప్రసన్న.ఆర్డీవో గా ఎం.మణి ప్రియ కలెక్టర్ గా రోహన్ కృష్ణ సబ్ కలెక్టర్ సాక్షితా రెడ్డి ఆర్జెడిగా మణి ప్రియ ఎడ్యుకేషన్ సెక్రటరీ గా సింధుఎడ్యుకేషన్ మంత్రిగా ఎం రితీష్ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు స్వపరిపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి కరస్పాండెంట్ వంగాల పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని
## సద్వినియోగం చేసుకోవాలి ...
## ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్




ఖమ్మం:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు ఫిబ్రవరి 27న (శుక్రవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని నేలకొండపల్లిలోని మధుకాన్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించబడతాయని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతం....
## ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు

ఇంటర్ రెండవ సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు

16 వేల 525 మంది విద్యార్థులు హాజరు




ఖమ్మం:లోకల్ గైడ్ :జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ద్వితీయ భాష పేపర్ -1 గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 16 వేల 829 మంది హాజరు కావాల్సి ఉండగా, 16 వేల 525 మంది హాజరు అయ్యారని, 304 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడి యేట్ జిల్లా అధికారి రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా
## బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు



లోకల్ గైడ్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల:జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం తేదీ: 26-02-2026,రోజున బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ ను కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 25-2-2026 బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేత
## తిరిగి ప్రత్యాన్మామై ఏర్పాటు చేయాలి

అఖిలపక్ష నాయకుల డిమాండ్

సిపిఐ, సిపిఐఎం, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,మాస్ లైన్



ఖమ్మం :లోకల్ గైడ్ : ఖమ్మం పట్టణంలో వెలుగుమట్ల ప్రాంతంలో పది సంవత్సరాల క్రితం పేద ప్రజలు భూధన భూమిలో ఇండ్ల నిర్మాణం చేసుకొని ఇక్కడ జీవిస్తున్నారు ఈ భూమి 31 ఎకరాల ఏడు గుంటలుగా ఉంది ఇందులో 600 కుటుంబాలకు పైగా ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు 2 వేల మందికి పైగా జనాభా జీవిస్తున్నారు. ఈనెల 24 వ తారీకు తెల్లవారుజామున 2 వేల మంది పోలీసులకు పైగా వెలుగుమట్ల కాలనీలో ప్రభుత్వం దించి అత్యంత ఆధునికమైన యంత్రాలతోటి పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేశారు. దీనిని వ్యతిరేకించిన ప్రజలను మహిళలను,రాజకీయ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు.తప్పుడు కేసులు కూడా నమోదు చేశారు. ఇది తీవ్రమైన అన్యాయం చట్ట విరుద్ధం ఇప్పటికైనా కింద విధంగా ఈ సమస్యను తమరు జోక్యం చేసుకొని పరిష్కరించవలసిందిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ గారిని అఖిలపక్ష నాయకులు కోరడం జరిగింది. డిమాండ్స్ ఇండ్ల కూల్చివేతకు గురైన ప్రతి కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలి తక్షణమే ఈ చర్యలు చేపట్టాలి. నిర్వాసితులైన కుటుంబానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలి ఉపాధి అవకాశాలు కల్పించాలి. నిర్వాసితులపై రాజకీయ నాయకుల పై అక్రమంగా పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి. ఇల్లు నిర్మించేంతవరకు ప్రభుత్వమే వసతి సౌకర్యాలను కల్పించాలి. తక్షణ సహాయంగా లక్ష రూపాయలు ప్రతి కుటుంబానికి అందజేయాలి ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, మాస్ లైన్ జిల్లా నాయకత్వం దండి సురేష్, నరసింహారావు,పోతినేని సుదర్శన్ నున్న నాగేశ్వరరావు, అవునూరి మధు, గోకినపల్లి వెంకటేశ్వరరావు, సివై పుల్లయ్య, వై ప్రకాష్, వై విక్రం, ఝాన్సీ శిరోమణి,ఎం కాశీం, గొర్రెపాటి రమేష్, శ్రీనివాస్ రామయ్య శ్రావణ్ చింతల రమేష్ బషీర్ మస్తాన్ శ్రీకాంత్ ఉదయ్ అక్క అఖిలపక్ష నాయకులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## నాయకుడిని కాదు సేవకుడుని
## కౌన్సిలర్ ఆదిఅజయ్ కుమార్



మూడు చింతలపల్లి : లోకల్ గైడ్ :ఆద్రాస్ పల్లి 22వ వార్డు కౌన్సిలర్ ఆది అజయ్ కుమార్ గురువారం గ్రామ దేవతలకు మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు 13 వార్డు విష్ణువర్ధన్ రెడ్డి, 14వ వార్డు జంగారెడ్డి, 12వ వార్డు మౌనిక శివప్రసాద్, 11వ వార్డు కొల్లాస్ రాజు, 6వార్డు నీరజ్ గౌడ్, 19 వార్డు గిరిపల్లి రమేష్,18 వార్డు గిరిపల్లి జ్యోతి స్వామి, మాజీ సర్పంచ్ బోయిని లలిత నర్సిములు, శ్రీపతి నర్సింలు, శ్రీపతి పున్నయ్య, రంగా నాగేష్, గ్యార బిక్షపతి, గ్యార మల్లేష్, చిలక మల్లేశ, యంజాల బాలయ్య, మున్సిపల్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 22 వార్డు కౌన్సిలర్ పాల్గొని మాట్లాడుతూ నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన అవకాశంగా భావిస్తానని, వార్డులో చాలామంది చదువుకున్న యువతి యువకులు ఉన్నారు. వాళ్ళందరికీ ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తానని అలాగే నా వార్డు సంబంధించిన ప్రతి సమస్యని పరిష్కరించే విధంగా పనిచేస్తానని, 22వ వార్డులో కొన్ని సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వారి దృష్టికి వచ్చిందని, కచ్చితంగా అన్ని సమస్యలు మున్సిపల్ చైర్మన్ సహకారంతో తొందరలోనే తీరుతాయని మాట ఇస్తున్నానని అన్నారు. చదువు తోనే కుటుంబ వ్యవస్థ మెరుగుపడుతుందని, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## సిద్దిపేట పురపాలక సంఘం లో జరిగిన
## బడ్జెట్ సమావేశాలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) గురువారం సిద్దిపేట పురపాలక సంఘం లో జరిగిన బడ్జెట్ సమావేశాలకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మరియు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట్రావ్ బడ్జెట్ ప్రసంగము చేయగా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆమోదించడం జరిగింది 2026-2027 సంవత్సరానికి సంబంధించిన 181.99 కోట్ల అంచనాల బడ్జెట్ ను మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు సమావేశ మందిరంలో ప్రవేశపెట్టగా పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలియజేసారు.మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు కాగా 2026 -27 ఆర్థిక సంవత్సరానికి చేయబోయు అంచనాల వ్యయం 181 కోట్ల 93 లక్షలు. మిగులు వ్యయం 6.10 లక్షలు.మొత్తము సాధారణ ఆదాయం 52.96 కోట్లుగా కేటాయించారు.మొత్తము సాధారణ వ్యయం 52. 93 కోట్లుగా కేటాయించారు. సాధారణ వ్యయములో 1/3 వంతు వెనుకబడిన మురికివాడల, విలీన గ్రామాలు మొదలగు మౌళిక వసతుల అభివృద్ధికి 2.73 కోట్లు కేటయించారు.మొత్తము సాధారణ బడ్జెట్ లో 10 శాతం హరిత బడ్జెట్ కు 5.29 కోట్లు కేటయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించడం జరిగింది. దీనికి సంబంధించి సాధారణ ఆదాయం ఇతరత్ర మార్గాల ద్వారా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలను బడ్జెట్ లో సంపూర్ణంగా వివరించడం జరిగింది. మొత్తము అంచనా వేసిన ఆదాయం 2026-27 సంవత్సరానికి గాను రూ 181 కోట్ల 99 లక్షల 50 వేలు నిర్ణయించడం జరిగిందని దీని ఆమోద నిమిత్తం ప్రభుత్వనికి ప్రతిపాదనలు అందించనున్నట్లు తెలిపారు. వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిశీదకు సిద్దిపేట మున్సిపల్ ఛైర్పర్సన్ ,పాలకవర్గం సభ్యులకు మరియు అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## వర్షాల దెబ్బకు వంగిన స్తంభాలు
## ప్రమాదం తప్పించిన చర్యలు

గంగారం గ్రామంలో విద్యుత్ సమస్యలపై స్పందన

విజ్ఞప్తి మేరకు రంగంలోకి దిగిన విద్యుత్ శాఖ



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్): వర్షాల ప్రభావంతో గంగారం గ్రామంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోవడం, తీగలు దిగువకు వేలాడుతూ ప్రమాద సూచనగా మారడం గ్రామస్తుల్లో ఆందోళన కలిగించింది. గాలి, వాన పెరిగితే ఎప్పుడైనా అపాయం సంభవించే పరిస్థితి నెలకొంది.గ్రామ సమస్యను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వంగిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ప్రతిష్ఠించారు. దెబ్బతిన్న విద్యుత్ తీగలను మార్చి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేశారు.సహాయ ఇంజినీరు హుస్సేన్ ఆధ్వర్యంలో లైన్మెన్ రాజు, సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని సహకరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్ పనులను పరిశీలించారు.విద్యుత్ ప్రమాదాలకు దారి తీసే పరిస్థితులు తొలగించడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా క్రమం తప్పని తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉంది.

## రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో.



నల్గొండ జిల్లా బీసీలకు అవకాశం కల్పించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి


టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేసిన.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్ తెలంగాణ )రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో నల్గొండ జిల్లా బీసీలకు శాతం అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.2023 డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో ప్రాధాన్యత కలిగిన మరియు అధిక శాతం పదవులను ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించారని నియమిత పదవులలో కూడా బీసీలకు అవకాశం ఇవ్వకపోతే ఎలా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నాం.పేరుకే సామాజిక న్యాయం అని చెప్పుకొని తిరుగుతూ చేతల్లో చూపించకుంటే ఎట్లా అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని నమ్ముకుని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన బీసీలకు మొదటగా మీ చేతిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్ పదవులను బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఇచ్చి బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని నల్గొండ జిల్లాలో పార్టీలు మారిన అగ్రకులాలకు పదవులు ఇస్తున్నారు గాని మొదటి నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ బీసీలకు మాత్రం ఎలాంటి న్యాయం జరగడం లేదని విచారం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నల్గొండ జిల్లాలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## అమీన్పూర్ డివిజన్ చక్రపురి కాలనీలో
## మంచినీటి పైప్ లైన్ పనులకు శ్రీకారం

-పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని చక్రపురి కాలనీ సుబ్బారెడ్డి లేఅవుట్‌లో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మంచినీటి సమస్యకు పరిష్కారంగా కొత్త పైప్ లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం ఈ పనులను మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ప్రారంభించారు. ఈ పైప్ లైన్ నిర్మాణం పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వం, సహకారంతో చేపట్టడం సంతోషం. కాలనీలో తాగునీటి సరఫరా లోపాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అమీన్పూర్ డివిజన్‌లో మరిన్ని మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రీనివాసులు ఈ అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని
## సదా శివ నగర్ మండలంలోని కు



(లోకల్ గైడ్:ప్రియాల్ గ్రామంలో ఆకస్మిక అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు సర్పంచ్ రాజమణి. ఆమె మాట్లాడుతూ పిల్లలకు నాణ్యత మైనా భోజనం అందించాలని అంగన్వాడి టీచర్ కు నవ్య తెలియపరిచారు అంగన్వాడిలో ఎటువంటి ఇబ్బందులు వచ్చిన మాకు వెంటనే తెలపాలి కార్యక్రమంలో కార్యదర్శి గణేష్ ఉపసర్పంచ్ అన్వేష్ గౌడ్ వార్డ్ సభ్యులు తాటి పెల్లి రవి లింగవ్వ సీనియర్ గ్రామపంచాయతీ కారాబార్ భూపాల్ రెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు

# 15వ వార్డులో బోర్వెల్ కు మరమ్మతులు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 15వ వార్డులో పాడైపోయిన బోర్వెల్ కు వార్డు కౌన్సిలర్ చింతల వసంత గురువారం మరమ్మతులు చేయించారు.టేకుల బస్తీలోని సులబ్ కాంప్లెక్స్ వద్ద గల బోరవెల్ చెడిపోవడంతో సమస్యను బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసి మున్సిపల్ సిబ్బందితో దగ్గర ఉండి కౌన్సిలర్ మరమ్మతులు చేయించారు.అదేవిధంగా వార్డులో ప్రధాన కాలువలు చెత్తతో పేరుకు పోయిన విషయం తెలుసుకున్న ఆమె మున్సిపల్ కమిషనర్ కు తెలియపరచి మున్సిపల్ సిబ్బందితో దగ్గర ఉండి కాలువలు శుభ్రం చేయించారు. మకౌన్సిలర్ గా గెలుపొందిన అతి కొద్ది రోజుల్లోనే ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తు ప్రతి ఒక్కరికి తానున్నాను అనే భరోసా కల్పిస్తున్న15వ వార్డు కౌన్సిలర్ కు స్థానిక బస్తీ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్

మిడ్జిల్, ఫిబ్రవరి 26:(లోకల్ గైడ్ ):అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గురువారం మిడ్జిల్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫిబ్రవరి 26వ తేదీ ఉదయం 5.00 గంటల సమయంలో కొత్తూర్ వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నం. టీజీ 06 టి 6420 ను మల్లాపూర్ గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న కావలి లక్ష్మయ్య (40), తండ్రి చెన్నాయ్య, నివాసం కొత్తూర్ గ్రామం, ను పోలీసులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" .... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్




ఖమ్మం,:లోకల్ గైడ్ :రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అవుతారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక టిఎన్జిఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం అంతర్జాతీయ సంస్థ వీ లవ్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అని కొనియాడారు.వేసవి కాలంలో సాధారణంగా రక్తదానం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, అలాంటి సమయంలో కూడా సేవా సంస్థ ముందుకు వచ్చి శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే వారు తక్కువ మంది మాత్రమేనని తెలిపారు. సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని, ఆరోగ్యపరంగా కూడా రక్తదానం లాభదాయకమని వివరించారు. ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్‌లెట్స్, రక్తంగా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో 200 మంది పాల్గొనగా 122 మంది రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్‌ఓడి సందీప్, సంబంధిత అధికారులు, సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ బ్యాంకు మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా

సోషల్ మీడియా జిల్లా ప్రచార కార్యదర్శిగా.

గంట.కృష్ణయ్య యాదవ్ నియామకం



మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్,తెలంగాణ )ఆల్ బ్యాంకు మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా సోషల్ మీడియా నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా గంట.కృష్ణయ్య యాదవ్ ఏకగ్రీవ ఎంపిక.ఆల్ బ్యాంక్ మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా సోషల్ మీడియా నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా అసోసియేషన్ రూల్స్ ప్రకారం బాధ్యతలను నిర్వర్తిస్తామని నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన గంట కృష్ణయ్య యాదవ్ తెలిపారు.గురువారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మేటి సైదులు అనుమతితో గంట.కృష్ణయ్య యాదవను ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా క్రిష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ ఆల్ బ్యాంకు మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూల్స్ ను అంగీకరిస్తూ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు.ఏడాది కాలం పాటు ఈ పదవి ఉంటుందని చెప్పారు.అసోసియేషన్ రూల్స్ ను పాటించకుండా పొరపాట్లు జరిగిన స్వచ్ఛందంగా ఈ అసోసియేషన్ నుంచి తొలగించవచ్చని స్వయంగా తానే తప్పుకుంటానని చెప్పారు.అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలుపుతూ...నాకు ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చందానగర్ హూడా కాలనీలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం

-పోల కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు






శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ హూడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం, 2026 మార్చి1న భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా రోజంతా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణలు నిర్వహించ నున్నారు. ఉదయం 6.00 గంటలకు అభిషేక కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 7.00 గంటలకు హోమం నిర్వహించబడుతుంది. ఉదయం 9.00 గంటలకు భక్తులకు అల్పాహారం వడ్డించనున్నారు. మధ్యాహ్నం 1.00 గంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది. సాయంత్రం 6.00 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. సాయంత్రం 8.00 గంటలకు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయనున్నారు. దేవాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవాలయ నిర్వాహకులు కోరారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల ఐక్యతను మరింత బలపరుస్తాయని వారు పేర్కొన్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

పదో తరగతి

విద్యార్థులు చదవాలి.. రాయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం

బొప్పాపూర్ జడ్పీ హై స్కూల్ లో

పనులు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని

పరిశీలించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా,లోకల్ గైడ్ తెలంగాణ: పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచాలని, రానున్న 20 రోజుల్లో పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యాలయంలో విద్యార్థులు సంఖ్య, ఎన్ని తరగతి గదులు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి

అనంతరం పదో తరగతి విద్యార్థుల క్లాసు రూమ్ కు వెళ్లి వారితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకమని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకొని, ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బొప్పాపూర్ గ్రామంలో మంద స్వరూప ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిందా అని ఆరా తీశారు. మూడు విడుతల్లో కలిపి తనకు మొత్తం రూ. నాలుగు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ దృష్టికి మంద స్వరూప తీసుకువెళ్లారు. మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారుకు కలెక్టర్ సూచించారు. తుది దశ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, హౌసింగ్ డీఈ ముజఫర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణరావు, ఎంఈఓ, ఏఈలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెద్ద కోరుకోండి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కల్లూరు,:లోకల్ గైడ్ :సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం, పెద్ద కోరుకోండి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 95 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గురువారం ఘనంగా శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ 95 లక్షల నిధులతో చేపట్టే సిసి రోడ్ పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద కోరుకోండి గ్రామ సర్పంచ్ శ్రీమతి దేవవరపు నాగమణి,, ఛైర్మన్ నీరజా ప్రభాకర్ చౌదరి,కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ గారు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్ర రావు గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని

# వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు..





బోనకల్ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్):రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026" (ఫేజ్2) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఏసీపి వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు.ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు, కుటుంబాలపై పడే ప్రభావం,చట్టపరమైన చర్యలు,ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కి చెప్పారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరని,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,మొబైల్ వాడకం, సిగ్నల్ జంపింగ్,ఓవర్ స్పీడ్,ఓవర్ లోడింగ్ నివారించాలన్నారు.ఎల్లప్పుడూ ఎడమ వైపున ఉంటూ,జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు, ఎస్సై వెంకన్న,పాల్గొన్నారు...

## ఇటుక బట్టీలకు చెరువులో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న వారిపై ఫిర్యాదు ఇచ్చిన

గ్రామ సర్పంచ్ కుందూరు యాకన్న



లోకల్ గైడ్ :తెలంగాణ పెద్దవశీగర మండల:మహబూబాబాద్ జిల్లా పెద్దవశీగర మండలం పోచంపల్లి గ్రామంలో దొంగ మట్టి గురించి రోజున పోచంపల్లి గ్రామంలో ఎర్రగుంట్ల చెరువులో అక్రమంగా మట్టి త్రవ్వకం గురించి మండల రెవెన్యూ అధికారి పెద్దవంగర మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పెద్ద వంగర ఇరిగేషన్ ఏఈ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది విషయమేమనగా పోచంపల్లి గ్రామంలో రాత్రి గ్రామ ప్రజలు పడుకున్న సమయంలో ప్రాంతాన కొరిపల్లి గ్రామానికి దగ్గర సమీపంలో ఇటుక పట్టి ఓనర్ రవి అనే వ్యక్తి 600 ట్రిప్పుల మట్టి అక్రమంగా గత రెండు రోజుల క్రితం నుంచి తవ్వి తీసుకపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని గమనించిన స్థానిక మండల పోచంపల్లి గ్రామస్తులు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన పోచంపల్లి గ్రామ సర్పంచ్ కుందూరు వెంకన్న గ్రామ ప్రజలు ఫిర్యాదు మేరకు ఎమ్మార్వో మరియు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయడం ఫిర్యాదు విషయలో సర్పంచ్ తెలుపవపరిచిన మా గ్రామం మట్టితోవ్వకాలు డాక్టర్లు టిప్పర్లతో రాత్రివేళ శబ్దాలకు నుండి అర్ధరాత్రి ప్రజలు పడుతున్న బాధను చెరువు మట్టిన క్రమంగా ఇటుక బట్టీలకు కోసం గత కొన్ని రోజులుగా పెద్ద వశీగర శివారు ఇటుక బట్టీలు యాజమాన్యాలు యాజమానీ రవి అనే వ్యక్తికి కొంతమంది స్థానికులు సహాయంతో అక్రమంగా రవాణా చేస్తున్న గ్రామీణ వనరులను దోచుకుంటున్నాడు దీనిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేయడానికి సిద్ధపడి నా దగ్గరకు వచ్చినారు వారికి నేను సర్ది చేప్పి నీను ఇట్టి విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను కాబట్టి ఇట్టి చర్యలను అక్రమ చర్యగా పరిగణించి దీనికి సహాయం చేస్తున్న స్థానికులు మరియు ఇటుక బట్టి యజమాని పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని మా గ్రామ ప్రజలు తమ న్యాయం చేయగలరని మా యొక్క మనవిగా సంబంధిత ఎమ్మార్వో మరియు పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు రూపంలో ఇవ్వడం ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తండాల ఉమా యాకాంబరం సోమ నరసమ్మ యకబిక్షం గ్రామ ప్రజలు కే వెంకన్న ఎస్ రామ్మూర్తి సోమయ్య యాకన్న తదితరులు పాల్గొన్నారు


ది. 26. 2. 2026

## బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

### బాల్య వివాహాలపై అవగాహన కై ప్రచార రథం ప్రారంభం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత,చిన్నారుల బాల్యాన్ని పరిరక్షించుకుందాం.బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్జీవో, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం అడిషనల్ డి సి పి రవి, ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్.ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్,షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లాల కో -ఆర్డినేటర్ శిరీష, జ్ఞానేశ్వరి, జమున, ప్రశాంతి, కల్పన, గాయత్రి, చామంతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియాకు భీష్మరాజ్ ఫౌండేషన్ 85 వేల విరాళం



నారాయణపేట ఫిబ్రవరి 26(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట మండలం కొలం పల్లి ఉన్న మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా, కొలం పల్లి విద్యార్థుల కోసం 85 వేల చెక్కును ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి విరాళంఅందించారు.ఈ సందర్భంగా సయ్యద్ అహ్మద్ హుసైనీ మాట్లాడు తూ, విద్యార్థులకు ఆధునిక యుగానికి అనుగుణంగా కంప్యూటర్ విద్యను అందించేందుకు ఫౌండేషన్ అందించిన 85 వేల ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. ఈ సహా యానికి భిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్‌కుమార్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.భిష్మరాజ్ ఫౌండేషన్ నారాయణపేట జిల్లాలో పలు ఫలాహీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తోందని, ఇది అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ ప్రతి నిధులు మరియు స్థానిక కొలం పల్లి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శారద ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి విశాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, షాద్‌నగర్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఫెర్టిలిటీ అండ్ ఐవిఫ్ సెంటర్ ఏర్పాటు కావడం సంతాన సాఫల్యం కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా నాణ్యమైన




వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ఇటువంటి వైద్య సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియాకు భీష్మరాజ్ ఫౌండేషన్ 85 వేల విరాళం



నారాయణపేట ఫిబ్రవరి 26(లోకల్ గైడ్ న్యూస్):నారాయణపేట మండలం కొలం పల్లి ఉన్న మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా, కొలం పల్లి విద్యార్థుల కోసం 85 వేల చెక్కును ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి విరాళంఅందించారు.ఈ సందర్భంగా సయ్యద్ అహ్మద్ హుసైనీ మాట్లాడు తూ, విద్యార్థులకు ఆధునిక యుగానికి అనుగుణంగా కంప్యూటర్ విద్యను అందించేందుకు ఫౌండేషన్ అందించిన 85 వేల ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. ఈ సహా యానికి భిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్‌కుమార్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ ప్రతి నిధులు మరియు స్థానిక కొలం పల్లి నాయకులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి రావడం ఆనందకరం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

శ్రీ శారద ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శారద ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షాద్‌నగర్ వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఫెర్టిలిటీ సెంటర్ ఏర్పాటు కావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సంతాన సాఫల్యం కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంతోషం కోసం ఇటువంటి వైద్య సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్. నటరాజన్, కౌన్సిలర్లు ఒగ్గు జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, ఎస్పీ శివ, గోపాల్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, నందకిషోర్, జూపల్లి శంకర్, నాయకులు అంచ రాజు తదితరులు, ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ భారత జాతీయ విభాగానికి డాక్టర్ కుందవరం రాజానందన్ విజ్ఞాన్ అధ్యక్షుడిగా నియామకం



కుత్బుల్లాపూర్, 26 ఫిబ్రవరి లోకల్ గైడ్ ప్రతినిధి):అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఐ హెచ్ ఆర్ సి జెనీవా) భారత జాతీయ విభాగానికి అధ్యక్షుడిగా డాక్టర్ కుందవరం రాజానందన్ విజ్ఞాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సామాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.డాక్టర్ రాజానందన్ విజ్ఞాన్ మాట్లాడుతూ, ఐ హెచ్ ఆర్ సి జెనీవా అనేది మానవ హక్కులను ప్రోత్సహించడానికి మరియు రక్షించడానికి అంకితమైన ప్రపంచ సంస్థగా, ఇది ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక మండలి (ఈకోసోక్)తో సంప్రదింపుల హోదా కలిగినదని, అలాగే ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హై కమిషనర్ కార్యాలయం (ఓహెచ్ సిహెచ్ ఆర్)తో అనుబంధంగా ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, శాంతి, సమానత్వం మరియు న్యాయం కోసం ఐ హెచ్ ఆర్ సి నిరంతరం



కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.భారత జాతీయ విభాగం ఏర్పాటు ద్వారా దేశంలోని ప్రతి రాష్ట్రంలో మానవ హక్కుల అవగాహన, విద్యా కార్యక్రమాలు, హక్కుల పరిరక్షకులకు మద్దతు, మరియు ప్రభుత్వ జవాబుదారీతనాన్ని పెంపొందించడమే లక్ష్యమని ఆయన వివరించారు. “మానవ హక్కులు గౌరవించబడే సమాజం కోసం మనం అందరం కలసి పనిచేయాలి” అని విజ్ఞాన్ పిలుపునిచ్చారు.జాతీయ కమిటీ సభ్యులుగా దేశంలోని పలు రాష్ట్రాల నుంచి డాక్టర్ ఎస్. శ్యామ్ సుందర్ (మహారాష్ట్ర), జి. దేవిడ్ రాజు (అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు), జి. నాగరాజు (వెస్ట్ ఢిల్లీ), పూనమ్ లక్రా (తెలంగాణ), టి. ఉదయ్ బాబు (కర్ణాటక), విజయ్ ఫ్రాడ్రిక్ సింగ్ (హర్యానా), అరుల్ థామస్ (ఆంధ్రప్రదేశ్), రాజేశ్వరి (ఆంధ్రప్రదేశ్), ప్రభురాజ్ కుమార్ (తెలంగాణ), డాక్టర్ ఎన్. సమత (తెలంగాణ), ఎన్. అంజున్ ఖాన్ (తెలంగాణ), ఎస్. ప్రవీణ్ (తెలంగాణ), పి. రోస్లిన్ (తెలంగాణ), జి. విజయ (తెలంగాణ) తదితరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజానందన్ విజ్ఞాన్ మాట్లాడుతూ, భారతదేశంలో మానవ హక్కులను ముందుకు తీసుకెళ్లడానికి, అందరికీ శాంతి, న్యాయం, గౌరవం మరియు సమానత్వం లభించే సమాజం ఏర్పడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## అన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్ నగర్ మండలంలోని అన్నారం గ్రామంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా డీ.ఎం.ఎఫ్.టి నిధులు 6 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,ఎస్డీఎఫ్ నిధులు 32 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్,ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,రఘు గౌడ్,రాయికల్ శ్రీనివాస్,రామకృష్ణ, కంసాన్ పల్లీ శేఖర్, రాములు గౌడ్,సురేష్ యాదవ్,బాలు నాయక్,రాయికల్ సర్పంచ్ జ్యోతి,అన్నారం సర్పంచ్ లావణ్య,పంచాయతీ రాజ్ ఏఈ గోపాల్, ఫరూఖ్ నగర్ మండల పంచాయతీ అధికారి జయంత్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ముల్ నర్వ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి.

గ్రామపంచాయతీ నిధులు నాలుగు లక్షల రూపాయలతో.

కొత్త పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్.



లోకల్ గైడ్ కొత్తూరు.:కొత్తూరు మండలం ఇనుముల్ నర్వ గ్రామంలో మంచినీటి సమస్యలను పరిష్కరించడానికి కొత్త పైపులైను పనులను ప్రారంభించిన సర్పంచ్ లలితగోపాల్ నాయక్.గ్రామంలో నల్లాల ద్వారా నీటి సరఫరా సరిగా రావడం లేదు కాబట్టి అట్టి సమస్య ను తొలగించడం కొరకు ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని జీపీ నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలతో కోడిచెర్ల రోడ్డు ప్రక్కన గల అండర్ గ్రౌండ్ సంపునుండి మెయిన్ రోడ్ దగ్గర గల ట్యాంకు వరకు వాటర్ పైప్ లైన్ నూతనంగా ఏర్పాటు పనులను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ సిరాజ్, గ్రామ సెక్రెటరీ, గొడుగు రవి, రషీద్, వార్డు మెంబర్లు పీఎం రవికుమార్, కే కుమార్, రాజన్ వై బాబు, మంజుల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకరన్న నా మజాకా అభివృద్ధిలో తనకు తానే సాటి తనకు తానే పోటీ

కొందుర్గు మండలంలో ప్రారంభమైన ఎమ్మెల్యే శంకరన్న కాంతి వెలుగులు



లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు:షాద్ నగర్ శాసనసభ్యులు శంకరన్న ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన కొందుర్గు మండల హైమాస్ట్ మరియు స్ట్రీట్ లైట్స్ శంకుస్థాపన కార్యక్రమాలుగురువారం స్వయంగా ఎమ్మెల్యే శంకర్ లక్ష్మీదేవుంపల్లి లో హై మస్ట్ లైట్స్ కు శంకుస్థాపన చేశారు .కొందుర్గు, చౌదరి గూడ మండలాల లోని గ్రామ పంచాయతీ లకు హైమాస్ట్ 123,ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ 5510 మంజూరు చేశారు.షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకరన్న సహకారంతో హెచ్ఎండిఏ నిధుల ద్వారా 5 కోట్ల 36 లక్షలు మంజూరు కాగా దానిలో భాగంగా ఈరోజు శ్రీరంగాపూర్, అయోధ్య పూర్,చిన్న ఎల్కి చెర్ల,పుల్సుమామిడి ,పర్వతాపూర్,లక్ష్మీదేవునిపల్లి గ్రామాలలో నేడు శంకుస్థాపన చేసారు .శ్రీరంగాపూర్ హైమాస్ట్ (3)స్ట్రీట్ లైట్స్ (95)చిన్న ఎల్కేచర్ల హైమాస్ట్ (2)స్ట్రీట్ లైట్ (76)అయోధ్య పూర్ తాండ హైమాస్ట్ (2)స్ట్రీట్ లైట్స్ (114)పులుసు మామిడి హైమాస్ట్ (3)స్ట్రీట్ లైట్స్ (95)పర్వతాపూర్‌హై మాస్ట్ (2)స్ట్రీట్ లైట్స్ (95)లక్ష్మీదేవి పల్లిహై మాస్ట్ (1)స్ట్రీట్ లైట్స్ (57)ఎప్పుడూ పట్టణ ప్రాంతాలకే పరిమితమైన అభివృద్ధి పనులను మారుమూల గ్రామాలకు చేరవేస్తున్న గౌరవ శాసనసభ్యులు వీర్లపల్లి శంకరన్న గారికి ఉమ్మడి కొందుర్గు



మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమం లో కొందుర్గు మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి,కాంగ్రెస్ పార్లమెంటరీ నేత కోగురి పురుషోత్తం రెడ్డి,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ స్దాదిక్,మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్,సర్పంచులు గోపాల్ నాయక్,రాజు,రమేష్,అమర్నాథ్ రెడ్డి,శ్రీనువాస్ నాయక్,జంగిర్,అశోక్,,రవీందర్ యాదవ్ మైపాల్ రెడ్డి,పర్వతాలు,యాదయ్య,రాము,డిప్యూటీ సర్పంచులు,వార్డ్ సభ్యులు ,గణేష్ శ్రీన్వాస్రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## పసిపాప మృతికి కారణమైన. నిందితులను వెంటనే అరెస్టు చేయాలి.

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, చేతి వృత్తిదారుల సంఘాల డిమాండ్




తొర్రూరు(లోకల్ గైడ్ )నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న దారుణ ఘటన కలకలం రేపుతోంది. కులవివక్షతో రెచ్చిపోయిన పెత్తందారుల దాడిలో రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై ఖండిస్తూ తొర్రూరులో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి బస్టాండ్ సమీపంలోని హరిపిరాలకు వెళ్లే రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు చింతల రాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ ,రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య , ఎమ్మార్పీఎస్ మహబూబాద్ జిల్లా నాయకులు మంద యాకమల్లు మాదిగలు మాట్లాడుతూ ఈ నెల 18న మల్లన్న స్వామి జాతరకు వెళ్లిన కీర్తి కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు. దాడిలో రెండు నెలల శిశువు మృతిచెందగా, గణేష్ తీవ్రంగా గాయపడ్డారని, మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనలో శ్రీనివాస్ రెడ్డి, తుక్కరం రెడ్డి, సర్పంచ్ సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కన్నెరెడ్డి, నరేష్ తదితరులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటివరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం అనుమానాలకు తావిస్తోందని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని నిందితులపై హత్యా కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోరూర్ మండల కార్యదర్శి పొడగంటి శేఖర్, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, మడిపెద్ది సమ్మక్క ,వడ్డేపల్లి రామక్క , చింతల ఉమా, మడి పెద్ది రేణుక,మడిపెద్ది మల్లేష్ ,పైండ్ల రాజేష్, చింతల మల్లేష్ ,గొల్లపల్లి వెంకటేష్ , చింతల ఉపేందర్, పోరండ్ల సురేష్ , చింతల మధు, పైండ్ల సోమన్న,పైండ్ల సంపత్ ,మడిపెద్ది కార్తీక్, పైండ్ల వినయ్, ఓరుగంటి ప్రవీణ్ ,మడి పెద్ది ప్రవీణ్, లొంక రాజ్ కుమార్,పైండ్ల సుధాకర్,చింతల నాగన్న,సట్ల శ్రావణ్ ,సట్ల చంటి,చింతల వినయ్, చింతల సోమన్న,పైండ్ల వెంకటయ్య,మరిపెద్ది రాజేష్,ఓరుగంటి కార్తీక్,పోరండ్ల సందీప్,పైండ్ల విజయ్,బిక్షపతి (ప్లంబర్),కొండ్రాతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,షాద్ నగర్,రాజేంద్రనగర్ నియోజక వర్గానికి చెందిన ముఖ్య నేతలు



( లోకల్ గైడ్ షాద్ నగర్)లిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు. శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం శంషాబాద్ లో మరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేశారు.ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన అనేక మంది పేదలకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్న లిమ్స్ యాజమాన్యం మరో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించడం శుభప్రదం అని అన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ హాస్టల్ విద్యార్థి పై హత్యాయత్నం



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూర్ పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పక్కన ఉన్న ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ లో ఫిబ్రవరి 24 అర్ధరాత్రి, స్కూల్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థి, దారావ త్ హర్షవర్ధన్, టీక్యా తండా, పెద్ద వంగర మండలం కు చెందిన ఐదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి గత మూడు సంవత్సరాలుగా ఆర్యభట్ట స్కూల్లో చదువుతున్నాడు మంగళవారం అర్ధరాత్రి విద్యార్థిని కళ్లకు గంతలు కట్టి నోటిలో గుడ్డలు పెట్టి మెడకు, టవాల్ తో ఉరివేసారని, విద్యార్థి తల్లి అనిత తండ్రి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తోటి విద్యార్థులతో తెలిసిన వెంటనే పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డిని నిలదీసి అడిగామని సమాధానం చెప్పకుండా, మమ్ములను పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయవద్దని , బెదిరించాడని ఆందోళన వ్యక్తం చేశారు, నా పిల్లవాడిని చంపడానికి ప్రయత్నం , ఎవరు చేశారని కరస్పాండెంట్, ను నిలదీస్తే సమాధానం చెప్పకుండా, వెళ్లిపోయాడని, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. కావున దీనంతటికీ ఆర్యభట్ట స్కూల్ కరస్పాండ్ కారణమని, కొత్త బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు నా కుమారున్ని బలి ఇవ్వాలని ఈ పని చేశాడని, తల్లిదండ్రులు ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్ ఎస్పీ విద్యాశాఖ అధికారి, తక్షణమే స్పందించి నా కుమారుడైన హర్షవర్ధన్ చంపుటకు ప్రయత్నించిన, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ పై న్యాయ విచారణ చేపట్టి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, మాకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## అంబర్ పేటలో ఘనంగా అఖిల భారత బహుజన సేన సమావేశం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అఖిల భారత బహుజన సేన ఆధ్వర్యంలో అంబర్ పేట మహారాణా ప్రతాప్ మినీ హాల్లో నిర్వహించిన సమావేశానికి బేరి రామచంద్ర యాదవ్ (తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు సామాజిక, రాజకీయంగా ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరాన్ని నేతలు ప్రస్తావించారు. అధికారమే అంతిమ లక్ష్యం, బహుజనులకు రాజ్యాధికారం సాధించాలి అనే నినాదంతో పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపు నిచ్చారు. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. బహుజనులు తమ ఓట్లను తాము వినియోగించుకొని తమ నాయకత్వాన్ని గెలిపించు కోవాలని, రాబోయే ఎన్నికలలో అసెంబ్లీ పార్లమెంట్‌లో బహుజన జెండా ఎగర వేయాలని అన్నారు. ఉద్యమాన్ని బలోపేతం చేసి త్వరలో పార్టీ ఎజెండాను సిద్ధం చేసి అధికార సాధన దిశగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్కే సాయన్న, కుమార్ యాదవ్, చంద్రశేఖర్, పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 33 జిల్లాల నుండి, హైదరాబాద్ నగరం నుంచి పెద్ద సంఖ్యలో బహుజనులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. చివరగా, తదుపరి భారీ స్థాయి వర్క్‌షాప్, సమావేశాన్ని నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు.

## శ్రీ శారద సంతాన సాపల్య కేంద్రం ప్రారంభోత్సవం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్ నగర్ పట్టణంలో జడ్చర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శారద సంతాన సాపల్య కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు బిఎస్ సుధీర్,ఎస్పీ శివ,మరియు యువ నాయకులు దినేష్ సాగర్,అన్వారీ రాజు,శివా చారి,సుదీర్,మధు,సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు.పట్టణంలో గురువారం జరిగిన ఎఐఎఫ్డిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.స్థానిక విద్యార్థుల,యువకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం1993సంవత్సరంలో బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని,బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం అని,కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇతర కోర్సులను అందుబాటులో ఉంచిందని,ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసిస్తు,ఉత్తీర్ణులవుతున్నారని,మారుతున్న కాలంతో పాటు భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా సాంకేతిక విద్యను మేలవించి కొత్తగా 2026-27 సంవత్సరానికి గాను ఆటోమేషన్ అండ్ రోబోటిక్ కోర్సును విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా 6కోట్ల రూపాయలతో అధునాతనమైన ల్యాబ్ సౌకర్యంతో నూతన కోర్సును బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశపెట్టబోతున్నారని,ఇది చాలా సంతోషకరమైన విషయమని నూతన కోర్సులను ప్రవేశపెట్టడంతో పాటు ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు,విద్యార్థులు కోరుకుంటున్నారని తెలిపారు.రాజకీయ నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతు ప్రజలను మభ్యపెడుతు మోసగిస్తున్నారని,నాటినుండి నేటి వరకు పాలిటెక్నిక్ కళాశాలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని కళాశాలను అప్ గ్రేడ్ చేయలేక పోయారని,దీంతో విద్యార్థులు కరీంనగర్,వరంగల్,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అన్నారు.గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం 9 కళాశాలలను ఇంజనీర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసిందని,అందులో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరమని,ఇప్పటికైనా ఎమ్మెల్యే,ఎంపి,మంత్రి స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందిచి,వారికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

### 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకీకరణ, రైతుల వివరాల నమోదు, ఫెర్టిలైజర్ యాప్ పై సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా, లోకల్ గైడ్ తెలంగాణ: ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు దీర్ఘకాలంపాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చని, పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ఆయిల్ పామ్ సాగు, ఫెర్టిలైజర్ యాప్, వ్యవసాయ యాంత్రీకీకరణ, రైతుల వివరాల నమోదు, క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.జిల్లాలో క్రాప్ బుకింగ్ కోసం



ఏఈఓలకు సహాయం అందించేందుకు 165 మంది వాలంటీర్లను నియమిం చామని కలెక్టర్ దృష్టికి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రాప్ బుకింగ్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని అందరు రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. చనిపోయిన, డబుల్ ఎంట్రీ వివరాలు జాబితాలో లేకుండా పకడ్బందిగా చేయాలని స్పష్టం చేశారు. ఏవోలు, ఏఈవోలు సంయుక్తంగా ఈ ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకీకరణ కింద జిల్లాకు మంజూరు అయిన పరికరాలకు రైతులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఫెర్టిలైజర్ యాప్ వినియోగం, రైతులకు అందుతున్న సేవలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష చేశారు. ప్రతి ఎరువుల షాప్, పీఏసీఎస్, ప్రైవేట్ షాప్స్ వద్ద హెల్ప్ డెస్క్, సహాయకులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగు పెంచాలిజిల్లాలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి, లాభాలు తదితర అంశాలు వివరించి సాగు విస్తీర్ణం పెంచేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. త్వరలో 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నేరుగా కలిసి మాట్లాడాలని, వారిని క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి ఏవో, ఏఈవో 10 ఎకరాల చొప్పున ఆయిల్ పామ్ సాగు కు డీడీలు రైతులు చెల్లించేలా చూడాలని సూచించారు. రైతు వేదికల్లో కనీస వసతులు కల్పించాలని జడ్పీ సీఈవో వినోద్ కుమార్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు తదితరులు ఉన్నారు.

## చందానగర్‌లో రోడ్డు విస్తరణకు సహకారం షాపు యజమానులను

-సముదాయించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

పార్ నంది శ్రీకాంత్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్‌లోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా కొన్ని షాపు యజమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. తమ వ్యాపారాలపై ప్రభావం పడుతుందనే ఆందోళనతో వారు అధికారులతో వాగ్వాదానికి దిగిన సందర్భంలో, చందానగర్‌కు డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పార్ నంది శ్రీకాంత్ అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. షాపు యజమానులతో మాట్లాడిన పార్ నంది శ్రీకాంత్ రోడ్డు విస్తరణ వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని, చట్టపరమైన విధానాల ప్రకారం సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అధికారులతో కూడా మాట్లాడి పనులు సజావుగా కొనసాగేందుకు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు అడ్డంకులు లేకుండా పూర్తి కావడం అత్యంత అవసరమని, వ్యాపారులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రాంతీయ ప్రజలు కూడా రోడ్డు విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా కొనసాగేందుకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని పార్ నంది శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

## క్షుద్ర రాజకీయానికి తెరలేపిన బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం లోకల్ గైడ్:నిరుపేదలకు ఇండ్ల ఆశ చూపి లక్షల్లో, కోట్లల్లో డబ్బులు వసూలు చేయడానికి ఇలాంటి ఏజెంట్లను పెట్టి మచ్చలేని మహా మనిషికి మచ్చ తేవాలని ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ ముఠా ఖమ్మం నగరంలో పేదలందరికీ ఇండ్లు కట్టించి పేదోడి సొంత ఇంటి కల సహకారం చేస్తున్న తుమ్మల గారిపై ఒక పద్ధతి ప్రకారం విషం చిమ్ముతున్న టిఆర్ఎస్ ముఠా తన సుదీర్ఘ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని మహా నాయకుడిగా నిస్వార్ధ రాజకీయం గడుపుతున్న నేతగా ఉభయ రాష్ట్రాల్లో కులమతాలు కతీతంగా అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన తుమ్మల నాగేశ్వరరావు గారి మీద విషం చిమ్ముతున్నారు . గడచిన రెండు సంవత్సరాలుగా ఖమ్మం నియోజకవర్గంలో రోడ్ల వెంట వీధుల వెంట గుడిసెలు వేసుకొని ప్రమాదకర జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు ఇచ్చి సొంత ఇంటి కలను సహకారం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించే బాధ్యత తీసుకున్న తుమ్మల గారిపై ఏమి చేయాలో పాలుపోని స్థితిలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు వారికి అనుకూలమైన సోషల్ మీడియాని ప్రోత్సహిస్తూ అడ్డగోలు రాతలు అడ్డగోలు మాటలు మాట్లాడుతున్న తీరు చూసి ప్రజల అసహ్యించుకుంటున్నారు ఒకవైపు తుమ్మల గారు పేదలకు ఇల్లు కట్టించి ఇస్తుంటే ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి హాస్పటల్ కట్టుకొని హాస్పిటల్లో చుట్టూ ప్రభుత్వ ధనంతో రోడ్లు లైట్లు నిర్మించుకొని జల్సాలు అనుభవిస్తూ అమాయకులైన పేద ప్రజలను తుమ్మల గారి వైపు ఉసిగొల్లపాలని చూస్తే అదే పేద ప్రజలు తనపై తిరుగుబాటు చేస్తారని తెలుసుకోవాలి మీరు చేసిన అవినీతి అక్రమ పాలనకు విసుగు చెంది మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెడితే కొంతమంది పనికిరాని ముఠాని వెంట వేసుకొని వారితోనే అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకోం ఖబడ్దార్ బిడ్డలారా ఇప్పటికే మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టాం రాబోయే రోజుల్లో బయట కూడా తిరగకుండా చేసే రోజులు ఎంతో దూరంలో లేవని గుర్తు పెట్టుకోవాలి గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తున్న ప్రజలు జరుగుతున్న బాగోతం అందరికీ అర్థమవుతుంది తుమ్మల గారి విమర్శిస్తే మనం పెద్దవాళ్ళం అయిపోతాం అనుకునే వారికి చంపపెట్టుల సమాధానం చెప్పబోతున్నారు ప్రజలు

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 26 లోకల్ గైడ్: లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ తెలిపారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ మార్చ్ 28 న జరుగనున్నది అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసెస్ కార్యదర్శి శ్రీమతి వింధ్య నాయక్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించ డానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాయమూర్తి తెలిపారు. తదుపరి నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అనుసరించి 6500 కేసులను టార్గెట్ ఇచ్చారు. తదుపరి డిస్పోసల్ కేసుల గురించి ఆరాదీశారు ఇచ్చిన టార్గెట్ ను కేసులని డిస్పోజల్ చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ లోక్ అదా లత్ ను కక్షిదారులు సద్విని యోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. త్వరగా పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ చర్యలు తీసుకొని కార్యక్ర మం విజయవంతం చేయడా నికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగిం చుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించా లని ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఏజెండా లోని అంశాల ను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను,ఎం ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు .పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ ఆ దాలాట్లో డిస్పోసల్ చేయాల ని పోలీస్ అధికారుల కు ఆదేశించారు. ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండ్డ బుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్,ఎం ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసుల గురించి ఆరాదీశారు. తదుపరి ఎం బి డబ్ల్యు కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించా లనిఆదేశించారు. తదుపరి 15100 నెంబర్ టొల్లె ఫ్రీ నో చార్ట్ ని ఆవిష్కరించారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్లో అఃజేశారు నోటీసు బోర్డు లో ఉండాలని న్యాయ మూర్తి ఆదేశించారు. ఈ సమావేశంలో న్యాయమూ ర్తులు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ , డి స్ పి లింగయ్య చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కే లక్ష్మిపతి గౌడ్, పోలీస్ అధికారులు కోర్ట్ కష్టాల్స్ పాల్గొన్నారు.

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్



ఖమ్మం,: లోకల్ గైడ్:వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేబాధితులకు ఇంటిస్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత మాదిప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్&కో విషప్రచారంబివరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నా మారని బీఆర్ఎస్ వైఖరిబికాళేశ్వరం ప్రాజెక్ట్ లో బీఆర్ఎస్ అవినీతికి బిజేపీ సహకారంకేసీఆర్ అసెంబ్లీకి రావాలి - మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి -మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ స్పష్టీకరణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారు, వివేక్ వెంకట స్వామి గారు ఆరోపించారు. గురువారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ



బలరాం నాయక్ గారు, రామసహాయం రఘుమారెడ్డి గారు, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి గారు, మాధవరెడ్డి గారితో కలసి మాట్లాడారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ.. 2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత సంఘటనల ఫోటోలను ప్రదర్శించారు. అంతేగాక వెలుగుమెట్లలో పేదలకు ఇండ్లు తిరిగి కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది. కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇళ్లు ఇస్తాం. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పెటెంట్. ఈవిషయంలో నిజంగా పేదలపై బీఆర్ఎస్ బావ మరుదులు, ఫాంహౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ వెంటనే స్పందించి కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టి ఎనిమిదవ వింతగా ప్రచారం చేసుకుంది. వారి హయాంలోనే లక్షల కోట్ల ప్రాజెక్ట్ కట్టడం, అవినీతి కారణంగా బీటలువారడం కూడా జరిగింది. నాలుగేళ్లలో 168 టిఎమ్‌సీ నీరు ఇస్తామని చెప్పి దీనిలో 50 టిఎంసీల నీటిని సముద్రం పాలుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బీఆర్ఎస్ కు ఎటీఎంగా మారిందన్న బిజేపీ నేతలు బీఆర్ఎస్ తో చేతులు కలిపారు. జస్టిస్ ఘోష్ కమీషన్ నివేదిక ఇచ్చినా, అసెంబ్లీలో తీర్మానం చేసి సిబిఐకి ఇచ్చినా ఇంతవరకు కేంద్రం కనీసం స్పందించలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వదిలేసిన ప్రాజెక్ట్ లను మేం పూర్తి చేస్తున్నాం. 16 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీకి కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలి. వారు గతంలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మేం కచ్చితంగా అవకాశం ఇస్తాం. వచ్చి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలి అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల విషయంలో ఉత్తర తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసింది. 196 టిఎంసీల నీరు ఇస్తామని చెప్పి 168 టీఎంసీలకు పరిమితం చేసింది. 50 టీఎంసీలు సముద్రంలో కలిపింది. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. మా ప్రభుత్వం వచ్చాక శ్వేత పత్రం ఇచ్చాం. కాళేశ్వరంపై చర్చించాం. కేంద్రం చర్యలు కోరాం. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 48వేల కోట్లు మిత్తీగా కట్టింది. కేంద్రప్రభుత్వం ఇకనైనా నిధులు ఇవ్వాలి అని కోరారు.మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అవినీతికి పాల్పడినందును దేశంలోని ప్రాంతీయ పార్టీల్లోకెల్లా ధనిక పార్టీగా మారింది.సుమారు వెయ్యి కోట్ల రూపాయిల ఫిక్సడ్ డిపాజిట్లు, ఎలక్ట్రోరల్ బాండ్లు దీనికి నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్ట్ కారణంగా ఏర్పడిన నష్టాన్ని కేసీఆర్ నుంచి వసూలు చేయాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్టర్లు, కాసుల కోసమే బీఆర్ఎస్ అనుకూల నీటిప్రాజెక్టులను చేపట్టింది.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై ఎంపిక పోటీలు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి గుర్రాల హనుమంత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికలు మొదటగా మండల స్థాయిలో మార్చి13నుండి17లోపు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల కేంద్రంలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారని,జిల్లా స్థాయి ఎంపిక పోటీలు మార్చి 30న జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాల వెనకాల బస్టాండ్ పక్కన నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హులు అయిన విద్యార్థిని,విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసంస్త్రజూం:7//స్త్రంర్.వశ్రీఖఅస్త్రుఖుఖు.స్త్రశీజ.అఅ/ వెబ్‌సైట్‌లో ఈనెల 26నుండి 4లోపు పేరు నమోదు చేసుకోవాలి అని తెలిపారు.ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థుల వయస్సు 4వ తరగతిలో ప్రవేశం కొరకు 8సంవత్సరాలలోపు ఉండాలని 01.09.2017నుండి 31.08.2018 మధ్యలో జన్మించి ఉండాలని,3వ తరగతి పూర్తి చేసుకొని 4వ తరగతి చదువబోతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులకు జిల్లాస్థాయి ఎంపికలు మార్చి 28న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల,జిల్లాస్థాయి క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ధృవపత్రాలు ఒరిజినల్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని పేర్కొన్నారు.ప్రస్తుత పాఠశాల నుండి వయస్సు,స్టడీ సర్టిఫికేట్ తహసిల్దార్,పంచాయతీ,మున్సిపాలిటీ,కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు,ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,5 ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాలని తెలిపారు.జిల్లా,రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు ఎత్తు,బరువు,30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,6ఐ10 మీటర్ షటిల్ రన్,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్,1కేజీ మెడిసిన్ బాల్ పుట్,800 మీటర్స్ రన్,మెడికల్ టెస్ట్ ఏజ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.


## భయపడొద్దు.. భవిష్యత్తు మనదే.

- కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది.
- కార్యకర్తలు అందరూ క్రియాశీలక పాత్ర పోషించాలి.
- దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.




లోకల్ గైడ్/ తాండూర్: బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు భయపడొద్దని రాబోయే రోజుల్లో మనమే అధికారంలోకి వస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ నాయకులకు ధైర్యాన్ని ఇచ్చారు. గురువారం తాండూర్ పట్టణంలోని బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నూతనంగా గెలిచిన కౌన్సిలర్లు మరియు మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులతో పాటు పార్టీ క్రియాశీలక నాయకులతో రోహిత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సమయంలో ప్రజల సమస్యలపై పోరాటం, పార్టీ పరంగా ముందుకు వెళ్లాల్సిన పలు అంశాలపై దేశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తు మనదే, మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయింది.. కౌన్సిలర్లు అందరూ ప్రజా సమస్యలపై చురుగ్గా స్పందించి, పోరాటం చేయాలన్నారు.ముఖ్యంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వార్డుకు 200 ఇండ్లు ఇస్తామన్న మాట, పరిగి సభలో ముఖ్యమంత్రి తాండూరు మున్సిపాలిటీకి వేయి కోట్ల నిధులు ఇస్తామన్న హామీలపై పోరాటం చేయాలి.అదేవిధంగాప్రతిరోజు వార్డుల్లో పర్యటించి మార్నింగ్ వాక్ చేయాలి..వార్డుల్లో వీధి దీపాలు, మురుగు కాలువలు, ప్రతి ఇంటికి త్రాగు నీరు వంటి కనీస మౌలిక సదుపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలనీ దిశా నిర్దేశం చేశారు.కాగా ఓడిపోయిన అభ్యర్థులు బాధపడకుండా గెలిచిన వారికి ధీటుగా పనిచేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, శోభా రాణి సంజీవ్ రావు, ఇర్ఫాన్, ఆసిఫ్, వెంకట్ రెడ్డి, అనురాధ రవీందర్, సుమిత్ గౌడ్, సంతోష్ గౌడ్, బంటారం సుధాకర్, అనిల్ బౌండ్, గుండప్ప, ఎర్రం శ్రీధర్, సంజీవరావు, రుద్రు పాటిల్, ఎజాజ్, ఇంతియాజ్, వెంకట్ చారి, రజాక్, మధుగౌడ్, కరుణాకర్, అబ్రార్ లాల, టిప్పు, ఫైసల్ ఖాన్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన బసిరెడ్డి కుమారుడు సుఖేందర్ రెడ్డి వివాహనికి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై, అక్షంతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ క్రమంలో రోహిత్ రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు సాయిపూర్ నర్సిములు, రాజుగౌడ్, జనగాం ముకుంద్ రెడ్డి,శ్రీనివాస్ చారి,వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## పెద్దేముల్ ఎస్సై శంకర్ బదిలీ.

- కొత్త ఎస్ఐగా ప్రశాంత్ వర్ధన్ నియామకం.
- ఉత్తర్వులు జారీచేసిన జిల్లా పోలీస్ శాఖ.

లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల ఎస్సై శంకర్ బదిలీ అయ్యారు. నూతన ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ ను తిరిగి నియమించారు.ఇది ఇలా ఉంటే గత సంవత్సరం నవంబర్ నెలలో పెద్దేముల్ మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శంకర్, మూడు నెలల అనతి కాలంలోనే ప్రజలకు చేరువై ఠాణాకు వచ్చిన బాధితుల పట్ల వినయంగా ఉంటూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించినట్లు పలువురు ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టితో కట్టడి చేశారు. ప్రస్తుతం ఎస్ఐ శంకర్ వికారాబాద్ బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దేముల్ ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ బాధ్యతలు స్వీకరించారు

## నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 26. (లోకల్ గైడ్)హైదరాబాద్ రోడ్డులోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల నేతృత్వంలోని సమావేశం నీ గణంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే విద్యార్థులు వారి మేధ శక్తిని వెలికితేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది అని మాట్లాడారు.విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య , కోఆర్డినేటర్ ప్రమీల వైస్ ప్రిన్సిపల్ ఆఫ్రీన్ , కవిత , విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా దీపా నర్సింలు

- నియామక పత్రం అందజేసిన రోహిత్ రెడ్డి.
- కౌన్సిలర్లు అందరితో సమన్వయంగా ముందుకెళ్లాలి.
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశం.

లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా 9 వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల దీపా నర్సింలు నియమితులయ్యారు. గురువారం పట్టణంలోని రోహిత్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన పార్టీ నాయకులు, కౌన్సిలర్ల సమక్షంలో రోహిత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...మున్సిపల్ కౌన్సిల్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున దీప నర్సింలు ఇకపై ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించనున్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై పార్టీ అభిప్రాయాలను కౌన్సిల్ సమావేశాల్లో బలంగా గొంతును వినిపించాలని సూచించారు. బాధ్యతల అనంతరం దీప నర్సింలు మాట్లాడుతూ.. పట్టణ ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని




హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్టీ కౌన్సిలర్లను సమన్వయం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దీప నరసింహులు నియామకంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె నాయకత్వంలో తాండూరు పట్టణ అభివృద్ధికి మేమందరం తన వెంట ఉంటాం అంటూ సహచర కౌన్సిలర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఏజెంట్లతో షాపింగ్.. మాస్టర్ కార్డ్ ఏజెంటిక్ కామర్స్ విప్లవం!



కృత్రిమ మేధ(ఏఐ) కేవలం సమాధానాలు ఇచ్చే స్థాయి నుంచి మన తరఫున పనులు పూర్తి చేసే ఏజెంటిక్ స్థాయికి చేరుకుంది. ఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వేదికగా మాస్టర్ కార్డ్ తన వినూత్న ఏజెంటిక్ కామర్స్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆవిష్కరించింది. కేవలం వస్తువులను సిఫార్సు చేయడమే కాకుండా వినియోగదారుడి అవసరాలను గుర్తించి బేరసారాలు ఆడి, సురక్షితంగా లావాదేవీలను పూర్తి చేసే సామర్థ్యం దీని సొంతం. ఈ సందర్భంగా మాస్టర్ కార్డ్ ఏఐ హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నితేంద్ర రాజ్‌పుత్ కొన్ని అంశాలు వెల్లడించారు.

### స్థానిక భాషల్లో ఆర్థిక లావాదేవీలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా మాస్టర్ కార్డ్ తన ఏజెంటిక్ వ్యవస్థను రూపొందించింది. కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వినియోగదారులకు సైతం ఏఐ ప్రయోజనాలను అందించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ వ్యవస్థలో వినియోగదారుడు మొదటగా తనకిష్టమైన భాషను ఎంచుకోవచ్చు. వాయిస్ సపోర్ట్‌తో కూడిన ఈ టెక్నాలజీ వివిధ భారతీయ భాషల్లో సంభాషించగలదు. భారతీయ నిబంధనలకు అనుగుణంగా డేటా స్థానికీకరణ , గోప్యత, భారతీయ ఆర్థిక చట్టాలకు లోబడి ఈ ఫ్రేమ్‌వర్క్ నిర్మించినట్లు కంపెనీ తెలిపింది. 'మేము భారతదేశంలో దశాబ్దాలుగా సర్వీసులు అందిస్తున్నాం. ఇక్కడి డేటా నిబంధనల ఆధారంగానే మా ఏజెంటిక్ కామర్స్ ఏర్పాటు చేశాం' అని రాజ్‌పుత్ స్పష్టం చేశారు.

### సాధారణ ఈ-కామర్స్ ఎం ఏజెంటిక్ కామర్స్

సాధారణ ఈ-కామర్స్‌లో మీరు ఒక వెబ్‌సైట్‌కి వెళ్లి వస్తువులను వెతికి, ధరలను పోల్చి, మీరే ఆర్డర్ చేస్తారు. ఇక్కడ ఏఐ కేవలం 'మీకు ఫలానా వస్తువులు నచ్చవచ్చు' అని సిఫార్సులు మాత్రమే చేస్తుంది. ఏజెంటిక్ కామర్స్‌లో ఒక ఏఐ ఏజెంట్ ఉంటుంది. మీరు దానికి ఒక పని చెబితే (ఉదాహరణకు: వచ్చే వారం మా నాన్నగారి పుట్టినరోజు కోసం రూ.5000 బడ్జెట్‌లో ఒక మంచి వాచ్ కొనాలి), అది స్వయంగా ఇంటర్నెట్‌లో వెతుకుతుంది. రివ్యూలు చదువుతుంది. ఉత్తమమైన ధర ఎక్కడ ఉంటుందో తెలుసుకుంటుంది. చివరగా మీ అనుమతితో లావాదేవీని పూర్తి చేస్తుంది.


### మోసాలకు తావులేని ఆటోమేషన్

ఏఐ ఏజెంట్లు స్వయంగా ఖర్చు చేస్తాయంటే భద్రతపై ఆందోళన కలగడం సహజం. దీన్ని అరికట్టడానికి మాస్టర్ కార్డ్ టోకెనైజేషన్, పాస్ కీ వంటి అధునాతన భద్రతా ప్రమాణాలను ప్రవేశపెట్టింది. ఏజెంట్ లావాదేవీ చేయాలంటే వినియోగదారుడి అనుమతి తప్పనిసరి. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి కంపెనీ తన ప్లాట్‌ఫామ్‌ను మరింత బలోపేతం చేసింది. ఇది వినియోగదారుడి గత చరిత్రను విశ్లేషించి అసాధారణ మార్పులను వెంటనే గుర్తిస్తుంది. గ్రాఫ్ ఆధారిత సాంకేతికత ద్వారా సింథటిక్ ఐడెంటిటీలు, అంతర్జాతీయ మోసగాళ్ల నెట్‌వర్క్‌లను పసిగట్టడం మాస్టర్ కార్డ్ ప్రత్యేకతని కంపెనీ తెలిపింది.

### ఉద్యోగాల కోత కాదు..

ఏజెంటిక్ ఏఐ రాకతో ఫిన్‌టెక్ రంగంలో ఉద్యోగాలపై ప్రభావం గురించి అడిగిన ప్రశ్నకు రాజ్‌పుత్ స్పందిస్తూ 'కచ్చితంగా ఉద్యోగాల స్వరూపంలో మార్పు ఉంటుంది. అయితే ఉద్యోగాల కోత కంటే వివిధ జాబ్ రోల్స్‌పై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది' అని విశ్లేషించారు. మెకానికల్ పనులను ఏఐ చూసుకుంటే మానవులు మరింత సృజనాత్మక, వ్యూహాత్మక పనుల వైపు మళ్లాలని సూచించారు.

# ఏఐ యుగం.. సముద్రంలో కేబుళ్లు కాపాడుకోవడమే కీలకం



న్యూఢిల్లీ: ఏఐ యుగంలో డిజిటల్ లక్ష్యాల సాధనకు సముద్ర అంతర్భాగంలో (సబ్ సీ) వేసే కేబుల్ నెట్‌వర్క్ కీలకమైందని టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లాహోటి తెలిపారు. అయితే, ప్రకృతి విపత్తులు, భౌగోళిక--రాజకీయ ఉద్రిక్తతలు, డేటాకి డిమాండ్ మొదలైన వాటి వల్ల తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందుకుసంబంధించిన సవాళ్లను పరిష్కరించేందుకు సాంకేతిక ఆవిష్కరణలు, నిర్వహణపరమైన సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడం, విధానాల పరమైన చర్యల్లాంటి బహుముఖ వ్యూహం అవసరమని పేర్కొన్నారు. కేబుల్స్ వేసే మార్గాల ప్లానింగ్, రిస్కులు తక్కువగా ఉండే ప్రాంతాలను ఎంచుకోవడం, రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను వినియోగించడంలాంటి అంశాలతో నష్టాలను నివారించవచ్చని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సందర్భంగా లాహోటి చెప్పారు. సబ్‌మెరీన్ కేబుల్ వ్యవస్థ భద్రతను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సహకారం, పటిష్టమైన నియంత్రణ విధానాలు అవసరమన్నారు. సబ్ సీ కేబుల్, డిజిటల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు డిజిటల్ ప్రపంచానికి, ఏఐ యుగానికి కీలకమైన ఇన్‌ఫ్రాగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో క్లౌడ్ మౌలిక సదుపాయాలకు సంబంధించి పటిష్టమైన సైబర్ సెక్యూరిటీ చర్యలు, నిరంతరం పొంచి ఉన్న ముప్పులను పర్యవేక్షించడం కీలకమని ఆయన పేర్కొన్నారు.

### రికార్డు స్థాయిలో డేటా వినియోగం..

దేశీయంగా డిజిటల్ వినియోగం చాలా వేగంగా వృద్ధి చెందుతోందని, గత దశాబ్దకాలంలో బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య ఆరు రెట్లు ఎగిసిందని లాహోటి చెప్పారు. 2025 నవంబర్ నాటికి ఇది 100 కోట్ల మైలురాయిని అధిగమించిందని వివరించారు. కనెక్టివిటీ వల్ల డేటా వినియోగం రికార్డు స్థాయిలో పెరిగిందని, ప్రపంచంలోనే అత్యధికంగా మొబైల్ యూజర్లు నెలకు సగటున 27 జీబీ మేర వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. 'డేటా వినియోగం, డిజిటలీకరణ, ఏఐ వృద్ధి మొదలైన వాటి వల్ల గ్లోబల్ డేటా సెంటర్ల మౌలిక సదుపాయాలకు, సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థలకు డిమాండ్ పెరుగుతోంది' అని లాహోటి చెప్పారు.

# ఏఐతో ఐటీకి ఇబ్బందే...


## మార్పు ప్రక్రియ బాధాకరమే కానీ కంపెనీలు రూపాంతరం చెందక తప్పదు హెచ్‌సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్




ముంబై: పెద్ద సంఖ్యలో ఉద్యోగులతో ముడిపడి ఉన్నందున కృత్రిమ మేధకు (ఏఐ) మారడం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమకు బాధాకరమైన ప్రక్రియగానే ఉంటుందని హెచ్‌సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్ చెప్పారు. అయితే, గతంలో వై2కే సవాళ్లు వచ్చినప్పుడు దీటుగా ఎదుర్కొన్నట్లుగానే, పరిశ్రమ తిరిగి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇందుకు కావాల్సిన సామర్థ్యాలు పరిశ్రమకు ఉన్నాయని పేర్కొన్నారు. ఐటీ షేర్ల విషయంలో ఇన్వెస్టర్లు మరీ ఎక్కువగా ఆందోళన చెందుతున్నారన్నారు. ఐటీ సంస్థల సమాఖ్య నాస్కామ్ నిర్వహించిన టెక్నాలజీ అండ్ లీడర్‌షిప్ ఫోరం సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాలు తెలిపారు. ఏఐ మోడల్స్ రాకతో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు టెక్ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్న నేపథ్యంలో కుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం దేశీ ఐటీ రంగం కీలక దశలో ఉందని, వచ్చే 5--10 ఏళ్లలో పరిశ్రమ సరికొత్తగా రూపాంతరం చెందే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కోడింగ్ విషయంలో ఆంథ్రోపిక్ క్లాడ్ అత్యద్భుతంగా పని చేసినప్పటికీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో కోడింగ్ వాటా 30 శాతమే ఉంటుంది కాబట్టి పరిశ్రమలో అవకాశాలు మెరుగ్గానే ఉండొచ్చన్నారు.

### ప్రత్యేక నైపుణ్యాలకు డిమాండ్

రాబోయే రోజుల్లో ప్రత్యేక నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుందని, దానికి తగ్గట్లుగా ఉద్యోగులు, ఉద్యోగార్థులు సామర్థ్యాలను పెంచుకోవాల్సి ఉంటుందని కుమార్ చెప్పారు. క్లయింట్లకు భారీగా బిల్లింగ్ వేస్తూ, గణనీయంగా వృద్ధి చెందిన సాస్ (సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్) కంపెనీలకు, ఇకపై అదే స్థాయిలో చార్జీలు విధించడం సాధ్యపడదు కాబట్టి అవి సవాళ్లు ఎదుర్కొనాల్సి రావొచ్చని పేర్కొన్నారు. పెట్టుబడులకు తగ్గ స్థాయిలో ఆదాయాలు వచ్చే అవకాశాలు లేనందున విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై భారీగా ఇన్వెస్ట్ చేసిన సంస్థలకు సమస్యలు ఎదురుకావొచ్చన్నారు.




# స్వదేశీ విశ్వరూపం.. సర్వం విజయం




దిల్లీ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సాక్షిగా 'సర్వం ఏఐ' సగర్వంగా చెప్పకనే చెప్పింది. 'వరల్డ్--క్లాస్ హార్డ్ టెక్నాలజీ ఇండియాలో కూడా సాధ్యమే' అని! ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ 'సర్వం' విజయం ఆ కంపెనీ వ్యవస్థాపకుల సమర్థతకు మాత్రమే పరిమితమైన విజయం కాదు. 'మన దేశం--మన కంపెనీ' అని కలలు కనే ఔత్సాహిక ఎంటర్‌ప్రెన్యూర్‌ల విజయం. 'మేధోవలస'కు చేయి అడ్డు పెట్టి...'ఎక్కడో ఎందుకు? మన దేశంలోనే అద్భుతాలు సృష్టించవచ్చు' అని ధైర్యాన్ని ఇచ్చే విజయం.... 'పీహెచ్‌డీలు ముఖ్యం కాదు. కంపెనీకి సరిగ్గా అవసరమైన వారే ముఖ్యం' అంటూ ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా స్వదేశంలో ప్రయాణం మొదలుపెట్టిన వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్‌లు 'సర్వం ఏఐ'తో సత్తా చాటారు. లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎం) నుంచి నిన్నా మొన్నటి 'సర్వం కేజ్' స్మార్ట్‌గ్లాసెస్ వరకు, ఏ.ఐ మోడల్స్ శిక్షణకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం వరకు... సర్వం సాంకేతికమయం!

### సర్వం సక్సెస్ మంత్రా

ఒక స్టార్టప్ సక్సెస్ కావడానికి, సూపర్ సక్సెస్ కావడానికి ఏం ఉండాలి? 'సర్వం ఏఐ' ఫౌండర్‌లలో ఒకరైన వివేక్ రాఘవన్ మాటల్లో చె??పాలంటే 'ఏదైనా చేయగలననే నమ్మకం ఉండాలి' ఇండియా నుంచి వరల్డ్ క్లాస్ మోడల్స్‌ను నిర్మించాలనే లక్ష్యంతో బయలుదేరింది సర్వం. 'మా విజయం ఎలా ఉండాలంటే ఇతర డెవలపర్‌లు, స్టార్టప్‌లు కూడా యస్...మేము కూడా ప్రపంచంతో ?ోటీ పడుతూ వరల్డ్--క్లాస్ మోడల్స్‌ను నిర్మించగలం అనే నమ్మకాన్ని పాదుకొల్పేంతగా' అన్నారు వివేక్. 'వీరి ఆత్మవిశ్వాసం ఆకాశమంత ఎత్తులో కనిపిస్తుంది. సాధించగలరా?' అని కొందరికి సందేహం వచ్చింది. పగటి కలలకే పరిమితమై ఉంటే వారి కలలు కలలుగానే ఉండేవి. అయితే వారు రాత్రనకా, పగలనకా కష్టపడ్డారు.

### ఇది యువత విజయం

తొలి అడుగులు వేస్తున్నప్పుడు 'సర్వం' టీమ్‌లో ఉన్నది సాంకేతిక ఉద్దండులు కాదు. నవ యువకులు! 'వీరితో విజయం సాధ్యమా?' అని కూడా కొందరికి సందేహం వచ్చింది. 'కచ్చితంగా సాధ్యమే' అని నిరూపించింది సర్వం. అందుకే..."మా సంస్థ విజయాన్ని భారతదేశ యువత విజయంగా కూడా నేను భావిస్తున్నాను' అంటారు వివేక్. ఎంటర్‌ప్రెన్యూర్‌గా సిలికాన్ వ్యాలీలో గెలుపు జెండా ఎగరేసిన తరువాత స్వదేశీ బాట పట్టారు. రచ్చ గెలిచి ఇంట గెలవడానికి బయలుదేరారు.

### పీహెచ్‌డీ... పెద్ద విషయం కాదు!

'మీ ఇద్దరికీ పీహెచ్‌డీ ఉంది. సిలికాన్ వ్యాలీలో ఉన్నట్లు పీహెచ్‌డీ చేసిన డీప్--టెక్ వ్యవస్థాపకులు మన దేశంలో పెద్దగా కనిపించరు' అనే ప్రశ్నకు 'నిజమే!' అని కాలర్ ఎగరేయలేదు వివేక్. 'పీహెచ్‌డీ అనేది పెద్ద విషయం కాదు. సంస్థకు పనికొచ్చే సామర్థ్యమే ముఖ్యం. పీహెచ్‌డీ వరకు ఎందుకు? హైస్కూల్ స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ చూపుతున్న విద్యార్థులను మనం చూస్తూనే ఉన్నాం. నాకు పీహెచ్‌డీ ఉన్నప్పటికీ దానిలో ప్రత్యేకంగా ఏమీ లేదని నేను అనుకుంటున్నాను. పీహెచ్‌డీలు చేసినవారు ఎంతోమంది ఉన్నారు. కంపెనీకి అవసరమైన సరైయెన వ్యక్తిని ఎంచుకోవడమే ముఖ్యం' అంటారు వివేక్. వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్‌లు వ్యవస్థాపనలో బెంగళూరు కేంద్రంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ 'సర్వం' 2023లో ప్రారంభమైంది. భారతీయ భాషలలో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎం)ను అభివృద్ధి చేసింది. స్పీచ్--టు--టెక్స్ట్, విజన్--లాంగ్వేజ్ మోడల్స్‌లాంటి మల్టీ మోడల్స్‌ను, సిస్టమ్స్‌ను కూడా కంపెనీ డెవలప్ చేసింది. 'సర్వం విజన్' పేరుతో విజన్--లాంగ్వేజ్ మోడల్‌ని పరిచయం చేసింది. గత సంవత్సరం సర్వం ఏఐ 'ఇండియా ఏఐ మిషన్'కు ఎంపికైంది. డొమెస్టిక్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మోడల్ డెవలప్‌మెంట్‌కు ఈ మిషన్ స?ోర్ట్ చేస్తుంది. 'ఏఐ ఫర్ భారత్'తో పాటు లాంగ్వేజ్ డాటాబేస్, స్పీచ్ రిసెర్చ్‌కు సంబంధించి విద్యాసంస్థలతో కలిసి పనిచేసింది సర్వం.

### ఇద్దరూ ఇద్దరే

వివేక్ రాఘవన్ ఐఐటీ--దిల్లీ నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లోడిగ్రీ, కార్నెగీ మెలన్ యూనివర్శిటీలో పీహెచ్‌డీ చేశారు. ఐఐటీ--బాంబే ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన ప్రత్యూష్ కుమార్‌కు కంప్యూటర్ సైన్స్ పరిశోధనకు సంబంధించి పదిహేను సంవత్సరాల అనుభవం ఉంది. జ్యూరిచ్ యూనివర్శిటీలో పీహెచ్‌డీ చేశారు. ఇద్దరు ప్రతిభావంతులు ఒక దగ్గర చేరితే అద్భుతాలు జరుగుతాయనేది నిజమే అయినా, ఆ ప్రతిభావంతులు తమలాంటి వారి కోసం అన్వేషించి, తమ జట్టులో చేర్చుకోవడమే అసలుసిసలు అద్భుతం.

### రిస్క్ తీసుకోక?ోవడమే పెద్ద రిస్క్!

సిలికాన్ వ్యాలీ తన ఆలోచన తీరును మార్చింది అంటారు వివేక్ రాఘవన్. 'మనల్ని మనం నిరూపించుకోవాలనుకుంటే కచ్చితంగా రిస్క్ తీసుకోవాలి' అనేది సిలికాన్ వ్యాలీ చెప్పిన పాఠం. 'ఇతరత్రా రిస్క్‌లతో ?ోల్చితే టెక్నాలజీ రిస్క్ అనేది భిన్నమైది' అనే విషయం తెలిసినా 'సై' అంటూ స్వదేశీ బాట పట్టారు వివేక్ రాఘవన్.

### నెట్ అవసరం లేదండీ!


'ఎడ్జ్' అనే కొత్త ఆన్--డివైజ్ ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది సర్వం ఏఐ. ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండా నేరుగా స్మార్ట్‌ఫోన్, లాప్‌టాప్‌లలో పనిచేసేలా దీన్ని రూపొందించారు. స్పీచ్ రికగ్నిషన్, ట్రాన్స్‌లేషన్, టెక్స్‌జి?ట--టు--స్పీచ్‌లాంటి పనులెన్నో చేస్తుంది. డివైజ్‌లోనే డాటా ప్రాసెస్ చేయబడినందున యూజర్‌లు సమాచారాన్ని క్లౌడ్‌కు పంపాల్సిన అవసరం లేదు. 'ఈ మోడల్ వేగం, గోప్యత, విశ్వసనీయతపై దృష్టి సారిస్తుందని, అదే సమయంలో ప్రధాన భారతీయ భాషలకు మద్దతు ఇస్తుంది' అని కంపెనీ ప్రకటించింది.

### ఇండస్

స్వదేశీ స్టార్టప్ సర్వం ఏఐ 'ఇండస్' అనే కొత్త ఏఐ చాట్‌బాట్ యాప్‌ను తీసుకువచ్చింది. 'భారతీయ వినియోగదారుల కోసం భారత్‌లో రూపొందించిన యాప్ ఇది' అని ప్రకటించింది కంపెనీ. చాట్‌జీపీటీ, జెమినివంటి ప్రసిద్ధ చాట్‌బాట్‌ల మాదిరిగానే 'ఇండస్'లో ఫీచర్‌లు ఉన్నాయి. యూజర్‌లు వాయిస్ కమాండ్‌లు ఇవ్వవచ్చు. ప్రశ్నలను టైప్ చేయడానికి బదులుగా మాట్లాడవచ్చు. ఏఐ వెబ్‌లో శోధించవచ్చు. స్పష్టమైన సమాధానాలను తెలుసుకోవచ్చు, లోతైన పరిశోధన చేయవచ్చు. నేరుగా యాప్‌లోనే డాక్యుమెంట్లు రాయవచ్చు. ఇమేజ్‌లు, పీడీఎఫ్‌లు, ఫైళ్లను అప్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లోని మరో ప్రత్యేకత భాషా సౌలభ్యం.

# ఏఐతో ముప్పేమీ లేదు

## కొత్త టెక్నాలజీతో నైపుణ్యాలు పెరుగుతాయి మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్



కృత్రిమ మేధ (ఏఐ)తో టెక్ పరిశ్రమ ఉద్యోగాల్లో భారీగా కోత పడుతుందన్న ఆందోళనలను మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ తోసిపుచ్చారు. దీనివల్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఐటీ ప్రొఫెషనల్స్‌కి ముప్పేమీ లేదని, ఇది వారి స్థానాన్ని భర్తీ చేయదని చెప్పారు. వారు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను మెరుగుపర్చుకునేందుకు ఏఐ సహాయకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు మరింత స్మార్ట్‌గా పని చేసుకునేందుకు తోడ్పడే టెక్నాలజీని రూపొందించడం మైక్రోసాఫ్ట్ లక్ష్యమని ఆయన చెప్పారు. పదే పదే పునరావృతమయ్యే కోడింగ్ పనులను మాత్రమే ఏఐ టేకోవర్ చేయొచ్చని, దీనితో ప్రోడక్ట్ డిజైన్, ఆర్కిటెక్చర్, టెస్టింగ్, భద్రత మొదలైన వాటిపై ఫోకస్ చేసేందుకు డెవలపర్లకు వీలు చిక్కుతుందని స్మిత్ తెలిపారు. ఉద్యోగాలను తగ్గించడం కాకుండా వాటిని మరింత ఆసక్తికరంగా మార్చేందుకు ఏఐ సహాయపడుతుందని చెప్పారు. దీనితో నిపుణులకు డిమాండ్ పెరుగుతుందని, వేతనాలు కూడా పెరుగుతాయని స్మిత్ వివరించారు. ప్రజల సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు ఉపయోగపడే టెక్నాలజీని, మెషిన్లను తయారు చేయడమే మైక్రోసాఫ్ట్ ప్రాథమిక లక్ష్యమని ఆయన చెప్పారు. సాంకేతికత అనేది ఉత్పాదకత, ఆర్థిక వృద్ధికి చోదకంగా ఉంటూనే అత్యంత నాణ్యమైన ఉద్యోగాల కల్పనకు దోహదపడే విధంగా ఉండాలని పేర్కొన్నారు.

# పచ్చ బంగారం గురించి తెలుసా రైతులకు కోట్ల ఆదాయం ఇచ్చే కల్పవృక్షం




సాంప్రదాయ వ్యవసాయం, ప్రమాదకర స్టాక్ మార్కెట్ మధ్య.. రిస్క్ చాలా తక్కువగా, కోట్లలో లాభం వచ్చే మార్గం ఒకటి ఉంది. అదే 'మహోగని' చెట్ల పెంపకం.దీనిని నేటి కాలంలో గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ అని అంటున్నారు. మీకు కొంచెం ఖాళీ భూమి ఉంటే, అక్కడ మహోగని నాటడం ద్వారా మీరు మీ భవిష్యత్ తరానికి పెద్ద బ్యాంక్ బ్యాలెన్స్‌ను సిద్ధం చేసుకోవచ్చు.

### ఇది చెక్క కాదు.. 'పచ్చ బంగారం'

మహోగని దాని విలువైన ఎర్రటి-గోధుమ రంగు కలపకు ప్రసిద్ధి చెందింది. ఇది చాలా బలంగా మెరిసేదిగా, నీటికి నిరోధకతను కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా నౌకానిర్మాణం, సంగీత వాయిద్యాలు (గిటార్లు, పియానోలు), ప్రీమియం ఫర్నిచర్‌లో ఉపయోగించబడుతుంది.


అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి ఉన్న భారీ డిమాండ్ కారణంగా దీనిని 'కింగ్ ఆఫ్ వుడ్స్' అని పిలుస్తారు. ఒక ఎకరం నుండి ఎంత ఆదాయం వస్తుందో ఇప్పుడు చూద్దాం.. ఒక ఎకరం భూమిలో సుమారు 400 నుండి 500 మహోగని చెట్లను నాటవచ్చు. ఈ చెట్లు 12 నుండి 15 సంవత్సరాలలో పూర్తిగా పరిపక్వం చెందుతాయి.ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం.. పూర్తయిన చెట్టు కలపను సులభంగా రూ.40 నుండి 50 వేలకు అమ్మవచ్చు. మీరు 500 చెట్లను నాటితే, 15 సంవత్సరాల తర్వాత మీ మొత్తం సంపాదన దాదాపు రూ.2 కోట్లు కావచ్చు. కలప మాత్రమే కాదు, విత్తనాలు, ఆకులు కూడా విలువైనవే. మహోగని ప్రత్యేకత ఏమిటంటే దానిలోని ప్రతి భాగం క్రియాత్మకంగా ఉంటుంది. దీని విత్తనాలను మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులకు ఔషధం తయారు చేయడానికి ఉపయోగిస్తారు.సహజ పురుగుమందులను దీని ఆకుల నుండి తయారు చేస్తారు. అంటే కలపను విక్రయించడానికి ముందే, మీరు దాని విత్తనాలను అమ్మడం ద్వారా ప్రతి సంవత్సరం అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. ఈ చెట్టుకు ఎక్కువ నీరు లేదా ఎరువులు అవసరం లేదు, వ్యాధులకు కూడా తక్కువ అవకాశం ఉంది. మార్కెట్ హెచ్చుతగ్గులకు భయపడవద్దు, కాలక్రమేణా కలప ధర పెరుగుతుంది. మొదటి 5-6 సంవత్సరాలు, చెట్ల మధ్య ఖాళీ స్థలంలో చిక్కుళ్ళు, కూరగాయలు లేదా ఔషధ మొక్కలను నాటడం ద్వారా మీరు క్రమం తప్పకుండా ఆదాయం పొందవచ్చు. ఈ చెట్టు కార్బన్‌ను గ్రహించడంలో నైపుణ్యం కలిగి ఉంటుంది, ఇది మీ నేల మరియు పర్యావరణం సారాన్ని మెరుగుపరుస్తుంది.

# హైడ్రాకు రోజుకు లక్ష జరిమానా.. ప్రైవేట్ స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటుపై హైకోర్టు ఆగ్రహం




హైదరాబాద్, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ ప్రైవేట్ వ్యక్తులకు చెందిన స్థలానికి ఫెన్సింగ్ వేసిన హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఫెన్సింగ్ వేసినందునకు బాధిత పిటిషనర్లకు రూ.లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించింది. తక్షణం ఫెన్సింగ్ తొలగించాలని, లేనిపక్షంలో అది తొలగించేదాకా రోజుకు రూ.లక్ష చొప్పున పిటిషనర్లకు చెల్లించాలని ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా ఉప్పల్ మండలం మల్లాపూర్‌లో సర్వే నం.100లో బాబానగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ లేఔట్‌లోని రెండు ప్లాట్‌లకు హైడ్రా కంచె వేయడాన్ని సవాలు చేస్తూ జొన్నలగడ్డ పద్మిని మరొకరు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టి వాస్తవాల నిర్ధారణకు అడ్వకేట్ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. అడ్వకేట్ కమిషన్ విచారణ జరిపి తమ నివేదికను బుధవారం న్యాయమూర్తికి అందజేశారు. అడ్వకేట్ కమిషనర్ విచారణలో విస్తుగొలిపే అంశాలు బయటపడ్డాయి. పిటిషనర్లు, హైడ్రా వేర్వేరు లేఔట్‌లు సమర్పించారని, ఒకదానికొకటి పొంత న లేదని పేర్కొన్నారు. హైడ్రా సమర్పించిన లేఔట్‌లో పిటిషనర్లకు చెందిన ప్లాట్ నంబర్లు లేకపోవడంతో కంచె వేశారని పేర్కొన్నారు.అయితే ఈ స్థలాలకు సంబంధించిన హకులపై పిటిషనర్‌లు కింది కోర్టును ఆశ్రయించారని, ఇందులో జీహెచ్‌ఎంసీ ప్రతివాదిగా ఉన్నదని తెలిపారు. విచారణ జరిపిన కింది కోర్టు ఈ ప్లాట్‌లపై ప్రైవేట్ వ్యక్తులకు హకులున్నాయని ధ్రువీకరిస్తూ, శాశ్వత ఇంజంక్షన్ ఆర్డర్ జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ జీహెచ్‌ఎంసీ కంచె వేయడానికి అనుమతించిందని తెలిపారు. ఈ నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి హైడ్రా తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ప్రభుత్వ స్థలాలను రక్షించవద్దని, కంచె వేయవద్దని ఎవరూ చెప్పడంలేదని, అయితే ఆధారాలను ధ్రువీకరించుకొని, బాధితుల వాదనను పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు విరుద్ధంగా ఎవరు ఫిర్యాదు ఇచ్చినా వాస్తవాలను ధ్రువీకరించుకోకుండా ఫెన్సింగ్ వేయడం సరికాదని చెప్పారు. ఫెన్సింగ్ వేయాలంటే సంబంధిత కోర్టు, లేదంటే హైకోర్టు అనుమతి తీసుకోవాలని స్పష్టంచేశారు. ప్రైవే ట్ స్థలంలో వేసిన కంచెను తక్షణం తొలగించాలని, అంతేగాకుండా పిటిషనర్లకు రూ.లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

# ప్రధాని మోడీకి ఇజ్రాయెల్ అత్యున్నత గౌరవ పురస్కారం..



రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన భార్య సారా నెతన్యాహు విమానాశ్రయంలో మోడీకి స్వాగతం పలికారు.ఆ తర్వాత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు, అక్కడ ఆయనకు పార్లమెంటు అత్యున్నత గౌరవమైన స్పీకర్ ఆఫ్ ది నెస్సెట్ పతకం లభించింది. నెస్సెట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన మోదీ, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ఖండించారు."మీ బాధను మేము అర్థం చేసుకున్నాము. భారతదేశం చాలా కాలంగా ఉగ్రవాదంతో బాధపడుతోంది. భారతదేశం ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తుంది" అని ఈ సందర్భంగా ప్రధాని మోడీ చెప్పారు. ఇక ఇజ్రాయేల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ "మోడీ నాకు సోదరుడిలాంటివాడు; నా హృదయంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది" అని అన్నారు. మోడీని ఆసియా సింహం అని, ప్రపంచ గౌరవనీయ నాయకుడు అని ఆయన అభివర్ణించారు.

### ఇజ్రాయేల్ లో తొలిసారిగా..

నెస్సెట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానమంత్రి మోడీ. ఆయన పార్లమెంటుకు చేరుకున్న వెంటనే, శాసనసభ్యులు ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి "మోడీ, మోడీ!" అని నినాదాలు చేశారు.

### ప్రధాని మోడీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

"ఇజ్రాయెల్ పార్లమెంటులో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నాను - ఇజ్రాయెల్ పార్లమెంటు ముందు నిలబడటం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నేను ఒక పురాతన నాగరికత, భారతదేశాన్ని సూచిస్తున్నాను. మరొక పురాతన నాగరికతను ఉద్దేశించి ప్రసంగిస్తున్నాను."

### నేను 140 కోట్ల మంది భారతీయుల తరపున

140 కోట్ల మంది భారతీయుల తరపున, మీకు శుభాకాంక్షలు, స్నేహం, గౌరవం, బలమైన భాగస్వామ్యం సందేశాన్ని తీసుకువచ్చాను.

భారతదేశంలో యూదులు ఎప్పుడూ సురక్షితంగా ఉన్నారు - భారతదేశంలోని యూదు సమాజం భయం, వివక్ష లేదా హింస లేకుండా జీవించిందని నేను గర్వంగా చెప్పగలను. వారు తమ విశ్వాసాన్ని కాపాడుకున్నారు.

### భారతదేశం-ఇజ్రాయెల్ సంబంధాలు

మన దేశాల మధ్య సంబంధాలు 2,000 సంవత్సరాలకు పైగా నాటివి. భారతదేశం - ఇజ్రాయెల్ 2,000 సంవత్సరాల నాటి బంధాన్ని పంచుకుంటాయి. ఎస్తేర్ పుస్తకం భారతదేశం గురించి ప్రస్తావించగా, టాల్ముడ్ మన వాణిజ్య సంబంధాల గురించి ప్రస్తావించింది.

### మొదటి ప్రపంచ యుద్ధంలో భారత సైనికుల ప్రాణత్యాగం

మొదటి ప్రపంచ యుద్ధంలో ఈ ప్రాంతంలో 4,000 కంటే ఎక్కువ మంది భారతీయ సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. మా సంబంధం రక్తం - త్యాగంలో కూడా పాతుకుపోయింది.

### ఉగ్రవాదం ఎప్పుడూ సమర్ధనీయం కాదు

కారణం చేతనైనా పౌరులను చంపడం సమర్థించబడదు. ఉగ్రవాదం ఎప్పుడూ సమర్థనీయం కాదు. భారతదేశం కూడా ఉగ్రవాద బాధను చవిచూసింది. కాబట్టి మా విధానం స్పష్టంగా - దృఢంగా ఉంది.

### గాజా చొరవకు మద్దతు

నేను ఖచీూజ మద్దతు గల గాజా శాంతి చొరవకు మద్దతు ఇస్తున్నాను. ఈ చొరవ ఈ ప్రాంతానికి న్యాయమైన- శాశ్వత శాంతిని తీసుకురాగలదని నేను నమ్ముతున్నాను. చర్చలు, శాంతి, స్థిరత్వం కోసం భారతదేశం మీతో నిలుస్తుంది.

### నెతన్యాహు ప్రసంగంలో ముఖ్యాంశాలు..

భారతదేశంలో యూదులు ఎప్పుడూ హింసకు గురికాలేదు భారతదేశంలో యూదులు ఎప్పుడూ హింసకు గురికాలేదు. భారతదేశం కారణంగా, యూదు సమాజం ఎప్పుడూ గౌరవం పొందింది.

### భారతదేశం-ఇజ్రాయెల్ సంబంధాలు ప్రత్యేకమైనవి

రెండు దేశాల మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైనవి మాత్రమే కాదు, హృదయపూర్వకమైనవి కూడా. భారతదేశం-ఇజ్రాయెల్ కూటమి రెండు దేశాల బలాన్ని పెంచుతుంది.

### 'మోడీ హగ్' నిజమైన స్నేహానికి చిహ్నం

'మోడీ హగ్' ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇది ఒక లాంఛనప్రాయం కాదు, నిజమైన సంబంధానికి సంకేతం.

### భాగస్వామ్యం బలాన్ని పెంచుతుంది

రెండు దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేశాయి. సహకారాన్ని మూడు రెట్లు పెంచాయి. పరస్పర అవగాహనను నాలుగు రెట్లు పెంచాయి. ఈ కూటమి రెండు దేశాల బలాన్ని పెంచుతుంది.

### మోడీ నాకు స్నేహితుడు మాత్రమే కాదు సోదరుడు కూడా..

మోదీ నాకు గొప్ప స్నేహితుడు మరియు ప్రపంచ వేదికపై ప్రముఖ నాయకుడు. నేను ఆయనను కేవలం ఒక స్నేహితుడు మాత్రమే కాదు, ఒక సోదరుడిగా భావిస్తాను. ప్రధాని మోడీ ఆసియా సింహం.

# హైదరాబాద్, నుంచి వైజాగ్ వెళ్లే వారికి ఇక పండగే! 56 కి.మీ దూరం తగ్గనుంది


తెలుగు రాష్ట్రాల రవాణా ముఖచిత్రాన్ని మార్చేస్తూ, ఖమ్మం-దేవరపల్లి మధ్య నిర్మించిన మొదటి 'యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్' హైవే ప్రారంభానికి సిద్ధమైంది.అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడమే కాకుండా, విదేశీ తరహా అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో ఈ రహదారిని తీర్చిదిద్దారు. పర్యావరణ హితంగా, భద్రతకు పెద్దపీట వేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు మే నెలలో సామాన్యులకు అందుబాటులోకి రానుంది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే సూర్యాపేట, విజయవాడ మీదుగా సుమారు 676 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే, ఎన్‌హెచ్-365బీజీగా పిలిచే ఈ కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ఆ దూరం 56 కిలోమీటర్ల మేర తగ్గనుంది. ఖమ్మం సమీపంలోని తల్లంపాడు నుంచి ఏలూరు జిల్లా మీదుగా దేవరపల్లి వరకు 162.04 కి.మీ పొడవునా నిర్మించిన ఈ రహదారి వల్ల ప్రయాణ సమయం ఆదా కావడమే కాకుండా ఇంధన ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుంది.

### యాక్సెస్ కంట్రోల్డ్: హైవేపై పూర్తి నియంత్రణ

ఈ రహదారి ప్రత్యేకత ఏమిటంటే.. ఇది 'యాక్సెస్ కంట్రోల్డ్' పద్ధతిలో పనిచేస్తుంది. అంటే సాదాసీదా రోడ్లలాగా ఎక్కడ పడితే అక్కడ వాహనాలు లోపలికి రావడానికి లేదా బయటకు వెళ్లడానికి వీలుండదు. మొత్తం 162 కిలోమీటర్ల పరిధిలో కేవలం 9 చోట్ల మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల వేగంగా వెళ్లే వాహనాలకు అడ్డంకులు ఉండవు మరియు ప్రమాదాల ముప్పు తక్కువగా ఉంటుంది. అలాగే, వాహనదారులు ప్రయాణించిన దూరానికే టోల్ వసూలు చేసే అత్యాధునిక వ్యవస్థను ఇక్కడ అమలు చేస్తున్నారు.

కోనసీమ జిల్లా ప్రజల చిరకాల వాంఛ జాతీయ రహదారి 216జుపై కీలక అప్డేట్

### టెక్నాలజీతో నిఘా:




ఏటీఎంఎస్ భద్రత విషయంలో ఈ హైవే సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ూవీూ) ద్వారా ఈ రోడ్డుపై నిరంతర నిఘా ఉంటుంది.360 డిగ్రీల సీసీ కెమెరాలు: ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక కెమెరాను అమర్చారు. ఇది రోడ్డుకు రెండు వైపులా కిలోమీటరు మేర దృశ్యాలను రికార్డు చేస్తుంది.నిబంధనల అమలు: అతివేగం, సీటు బెల్టు లేకపోవడం, రాంగ్ రూట్ ప్రయాణం వంటి ఉల్లంఘనలు జరిగితే కెమెరాలు వెంటనే గుర్తించి ఏటీఎంఎస్‌కు సమాచారం అందిస్తాయి. వెంటనే బాధ్యులకు ఈ-చలాన్లు అందుతాయి.క్యూఆర్ కోడ్ సదుపాయం: రహదారి పొడవునా ఉండే క్యూఆర్ కోడ్ బోర్డులను స్కాన్ చేయడం ద్వారా దగ్గర్లోని పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్, ఆస్పత్రుల వివరాలను తెలుసుకోవచ్చు.తెలంగాణలో మరో 4 వరుసల జాతీయ రహదారి.. ఇక దూసుకెళ్లొచ్చు..

### పర్యావరణ హితం, మౌలిక వసతులు

కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 4,451.87 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో పర్యావరణానికి పెద్దపీట వేశారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా రోడ్డు నిర్మాణంలో రామగుండం ఎన్టీపీసీ నుంచి సేకరించిన ఫ్లైయాష్‌ను వినియోగించారు. రహదారి పొడవునా సోలార్ లైట్లను ఏర్పాటు చేశారు, ఇవి పగలు బ్యాటరీలను ఛార్జ్ చేసుకుని రాత్రివేళ ఆటోమేటిక్ గా వెలుగుతాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి 50 కిలోమీటర్లకు ఒకచోట హోటళ్లు, వాష్‌రూమ్స్ మరియు విశ్రాంతి గదులతో కూడిన సముదాయాలను నిర్మిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో గ్రీన్ ఫీల్డ్ హైవేల శకానికి ఖమ్మం-దేవరపల్లి రహదారి నాంది పలుకుతోంది. నాగ్‌పూర్-అమరావతి హైవేకి అనుసంధానం కావడంతో పాటు, వాణిజ్యపరంగా కూడా ఈ రోడ్డు కీలకం కానుంది. కేవలం ప్రయాణ సౌకర్యమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి భద్రతా ప్రమాణాలతో రూపొందిన ఈ 'స్మార్ట్ హైవే' మే నెలలో పట్టాలెక్కేందుకు సర్వం సిద్ధమైంది.

# నేటి నుంచి రాజ్యసభ నామినేషన్లు.. నోటిఫికేషన్ జారీ చేయనున్న ఈసీ




దిశ, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో రెండు రాజ్యసభ సీట్లు ఏప్రిల్ 9న ఖాళీ కాబోతున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీల పదవీకాలం ముగియబోతోంది.దీంతో ఈ రెండు సీట్ల భర్తీకి నేడు ఈసీ నోటిఫికేషన్ జారీ చేయనున్నది. నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచే ప్రారంభం కానుండగా మార్చి 5 వరకు గడువు, 6న నామినేషన్ల పరిశీలన, మార్చి 9న ఉపసంహరణకు అవకాశం కల్పించనున్నారు. 16వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. అయితే రెండు పోస్టులు కూడా సంఖ్యా బలం దృష్ట్యా కాంగ్రెస్ పార్టీకే దక్కనున్నాయి. రెండు సీట్లలో ఒకటి అభిషేక్ సింఘ్వీకి కేటాయించి మరోసారి రాజ్యసభకు పంపే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక మిగిలిన సీటు కోసం చాలామంది సీనియర్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ పెద్దలను కలుస్తుండగా, మరికొందరు సీఎం, టీపీసీసీ చీఫ్‌ల దగ్గర తమ ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలిసింది.

### సీనియర్ల ప్రయత్నాలు..

సీనియర్ నేత చిన్నారెడ్డి ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను ఢిల్లీలో కలిసి తనకు రాజ్యసభ సీటు ఇవ్వాలని కోరారు. మరో సీనియర్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సైతం రాజ్యసభ సీటుపై సీఎం, టీపీసీసీ అధ్యక్షుడిని కోరనున్నట్లు తెలిపారు. సామాజిక సమీకరణాలు, పార్టీకి సేవ కోణంలో మాజీ ఎంపీ వీహెచ్, జెట్టి కుసుమ కుమార్‌లు సైతం పదవిని ఆశిస్తున్నారు. ఇటీవల ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. అలాగే ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పేరు కూడా లిస్టులో ఉన్నట్టు తెలిసింది. వీరితోపాటు సీనియర్ నేత జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎస్టీ కోటాలో బెల్లయ్య నాయక్‌లు సైతం పదవిని ఆశిస్న?న్నారు. చివరి నిమిషంలో కొత్త పేర్లు కూడా తెరపైకి రావొచ్చని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

# భారత్ సహా 40 దేశాల పౌల్ట్రీ ఉత్పత్తులపై సౌదీ అరేబియా నిషేధం

చీవషం వీవ్‌వతీ తెలుగుసౌదీ అరేబియా ఆహార మరియు ఔషధ నియంత్రణ సంస్థ భారత్ సహా దాదాపు 40 దేశాల నుంచి కోడి మాంసం (పౌల్ట్రీ), టేబుల్ ఎగ్స్ దిగుమతులపై పూర్తిస్థాయి నిషేధాన్ని విధించింది.ప్రజారోగ్యాన్ని రక్షించడంతో పాటు దేశంలోకి వచ్చే ఆహార ఉత్పత్తుల భద్రతను నిర్ధారించే క్రమంలో ఈ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ముఖ్యంగా వివిధ దేశాల్లో ప్రబలుతున్న బర్డ్ ఫ్లూ (ఏవియన్ ఇన్ఫ్లుఎంజా) వంటి వ్యాధుల ముప్పును తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సౌదీ



అరేబియా స్పష్టం చేసింది.

### నిషేధానికి గురైన దేశాలు:

భారత్‌తో పాటు అఫ్గానిస్తాన్, జర్మనీ, ఇండోనేషియా, ఇరాన్, బల్గేరియా, బంగ్లాదేశ్, తైవాన్, దక్షిణాఫ్రికా, చైనా, ఇరాక్, వియత్నాం, దక్షిణ కొరియా, ఉత్తర కొరియా, యునైటెడ్ కింగ్‌డమ్, ఈజిప్ట్, మెక్సికో, నేపాల్, నైజీరియా, హాంకాంగ్, జపాన్ వంటి మొత్తం 40 దేశాలపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. ఇవే కాకుండా ఆస్ట్రేలియా, అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, మలేషియా వంటి మరో 16 దేశాల్లోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు విధించారు.

### ముఖ్య నిబంధనలు:

ప్రపంచవ్యాప్తంగా వ్యాధుల వ్యాప్తి మరియు ఎపిడెమియోలాజికల్ పరిస్థితులకు అనుగుణంగా ఈ దేశాల జాబితాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని ాఖీణూా తెలిపింది. అయితే, తగిన ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన (ుమ్ తీమ్ఎవత్) పౌల్ట్రీ ఉత్పత్తులకు మరియు నిర్ణీత ఆరోగ్య భద్రతా ప్రమాణాలను పాటించే వాటికి ఈ తాత్కాలిక నిషేధం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. అంతర్జాతీయ నివేదికల ఆధారంగా 2004 నుంచి కొన్ని దేశాలపై ఆంక్షలు కొనసాగుతుండగా, వ్యాధుల తీవ్రతను బట్టి కొత్త దేశాలను ఈ జాబితాలో చేరుస్తున్నట్లు సౌదీ అరేబియా పేర్కొంది.

# మనం మళ్లీ గెలవబోతున్నాం. ప్రపంచాన్ని కొత్త దారిలో పెడతా




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగం ద్వారా మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. సుమారు 100 నిమిషాల పాటు సాగిన ఈ సుదీర్ఘ ప్రసంగం కేవలం ప్రభుత్వ నివేదికలా కాకుండా, రాబోయే ఎన్నికల ప్రచార అస్త్రంగానూ, అమెరికా పారిశ్రామిక శక్తి ప్రదర్శనగానూ నిలిచింది.అమెరికా ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే చాలా బలంగా ఉందని, తమ పాలనలో దేశంలో తయారీ రంగం, ఉద్యోగాల సృష్టిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "మనం ఎంతగా విజయం సాధించబోతున్నామంటే.. భారీ విజయాలను భరించలేకపోతున్నాం అధ్యక్షా అని ప్రజలే వేడుకునే స్థాయికి దేశాన్ని తీసుకెళ్తాం" అంటూ తనదైన శైలిలో అతిశయోక్తులతో కూడిన ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు.

### 'సుంకాలు' దేశ ఆర్థిక ప్రయోజనా కోసమే..

వాణిజ్య పరంగా ట్రంప్ అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు. ఇతర దేశాల నుంచి వచ్చే దిగుమతులపై విధించే 'సుంకాలు' అమెరికా ఆర్థిక ప్రయోజనాలను కాపాడుతున్నాయని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. ఈ విషయంలో తనకు పార్లమెంటు (కాంగ్రెస్) ఆమోదంతో పనిలేదని, అవసరమైతే ప్రత్యామ్నాయ చట్టాలను ఉపయోగించి ప్రతీకార సుంకాలను విధిస్తానని హెచ్చరించారు. విదేశీ వస్తువులపై విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, అది దేశ ప్రయోజనాలకు విఘాతమని వ్యాఖ్యానించారు. నవంబర్‌లో జరగబోయే ఎన్నికల్లో డెమోక్రాట్లకు ఓటు వేస్తే దేశం ధ్వంసం అవుతుందని ఓటర్లను హెచ్చరిస్తూ రాజకీయ వేడిని పెంచారు.

### ఆకాశంలో మొదలైన ప్రేమ కథ. ఆయన్ని మైమరిపించిన సారా!

### తాను జోక్యం చేసుకోకపోతే.. మళ్లీ అదే పాత పాట.

అంతర్జాతీయ సంబంధాల విషయంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇరాన్ సమస్యను యుద్ధం ద్వారా కాకుండా దౌత్యపరంగా పరిష్కరించడమే తన ప్రాధాన్యతని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల గురించి ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను జోక్యం చేసుకోకపోతే ఇరు దేశాల మధ్య యుద్ధం జరిగి 3.5 కోట్ల మంది ప్రాణాలు కోల్పోయేవారని, ఈ విషయాన్ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్వయంగా తనతో చెప్పారని వెల్లడించారు. ఈ క్రమంలో "నేను లేకపోతే పాక్ ప్రధాని చనిపోయి ఉండేవారు" అని పొరపాటున నోరు జారినప్పటికీ, వెంటనే తేరుకుని భారీ ప్రాణనష్టం గురించి వివరించారు.

### నిలిచిపోయిన 'గ్లోబల్ ఎంట్రీ' సేవలు

### ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్..

ప్రసంగం మధ్యలో సభకు హాజరైన ప్రత్యేక అతిథులను పరిచయం చేయడం ద్వారా ట్రంప్ సభలో ఉద్వేగభరిత వాతావరణాన్ని సృష్టించారు. యుద్ధ వీరులతో పాటు, కెనడాపై స్వర్ణ పతకం సాధించిన అమెరికా హాకీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన గోల్‌కీపర్ హెల్‌బ్యూక్‌కు అమెరికాలో అత్యున్నత పౌర పురస్కారమైన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్'ను అక్కడికక్కడే ప్రకటించారు. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా, క్రీడలు మరియు జాతీయ గౌరవం విషయంలో దేశమంతా ఏకతాటిపై ఉండాలని తన ప్రసంగం ద్వారా ట్రంప్ సందేశాన్ని ఇచ్చారు.

## రావొజీ తండా ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన

-సర్పంచ్ భూక్యా బాలు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 26 : కారేపల్లి ( సింగరేణి ) మండలం రావొజీ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లన్న గూడెం గ్రామంలో సర్పంచ్ భూక్య బాలు నాయక్ పద్మ దంపతుల చేతుల మీదుగా శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన చెయ్యండి జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో శుభ సంతోష కరమైన ముహూర్తం లో శంకుస్థాపన గవించడం జరిగింది. ఈ సందర్భంగా గా సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ ఆ ఆంజనేయుణి ఆలయ శంకుస్థాపన నా చేతి మీద జరగడం చాలా సంతోషంగా ఉందాని ఆ భగవంతుణ్ణి కృపా కటాక్షం గ్రామ పంచాయతీ ప్రజలకు కలగాలని, అందరు ఆ స్వామివారి కృపాకు పాత్రులు కావాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో తో గ్రామ ప్రజలు జీవించాలని కోరినాడు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కై ధాతలు ముందుకు వచ్చి నిర్మాణం కొరకు చేయూత అందించాలనీ గ్రామ పంచాయతీ ప్రజలకు విన్నవించుకున్నాడు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 26 : సింగరేణి మండల పరిధిలోని ఫైల్ తండా గ్రామంలో గురువారం భానోత్ గాంధీ – లక్ష్మి దంపతుల ముద్దుల కుమార్తెలు గౌతమి, ప్రియాంకలకు చెవుల కుట్టు వేడుక, కుమారుడు అక్షిత్‌కు పంచ కట్టు వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అనుచరులు, కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు హాజరై చిన్నారులను పేరు పేరునా దీవించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించినరు. గాంధీ – లక్ష్మి కుటుంబ సభ్యులతో సరదాగా ముచ్చటించి, వారి ఆత్మీయతను చాటుకున్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గోని అతిధ్యాన్ని స్వీకరించినారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ సెత్రం, హాట్కార్ రాంబాబు, బానోత్ రాందాస్, రాములు, హనుమా, రవి, హరి, గుంపండి నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్



మిడ్జిల్, ఫిబ్రవరి 26:(లోకల్ గైడ్ ):అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గురువారం మిడ్జిల్ పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫిబ్రవరి 26వ తేదీ ఉదయం 5.00 గంటల సమయంలో కొత్తూర్ వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నం. టీజీ 06 టి 6420 ను మల్లాపూర్ గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న కావలి లక్ష్మయ్య (40), తండ్రి చెన్నాయ్య, నివాసం కొత్తూర్ గ్రామం, ను పోలీసులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

-ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 26 : కారేపల్లి మండలం యావత్ ప్రజలకు నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రైతులకు భరోసానిస్తూ మాట్లాడుతూ నిన్న మొన్న అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల కారణం గా పంట పొలాలకు నష్టం వాటిల్లిందని గ్రహించడం జరిగింది. ముఖ్యం గా ఈ సంవత్సరం పత్తి సరైన దిగుబడి రాక ముందస్తుగానే ఎక్కువ మొతదులో రైతు సోదర్లు మొక్క జొన్న వెయ్యడం జరిగింది. మరలా కాలం కలిసిరాక దురదృష్టం శాంతం ఈ ఆకాల వర్షం కారణం గా మొక్క జొన్న పూర్తిగా నెలమట్టమై పోయి రైతులకు కన్నీరును మిగిల్చిందని గ్రహించడం జరిగింది. రైతు సోదర్లు ఏమాత్రం అధైర్యా పడవద్దాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని , రైతు లకు విజ్ఞప్తి చేస్తూ సంబంధిత వ్యవసాయ, రెవిన్యూ అధికారులకు తక్షణమే ప్రభావిత ప్రాంతల్లో పర్యటించి, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి వెంటనే సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చెయ్యడం జరిగింది. అలాగే సర్వే నివేదికను త్వరగతిగా పూర్తి చేసి ప్రభుత్వనీకి సమర్పించి రైతు సోదర్లకు అవసరమైన సహాయం అందేలా తక్షణమే చర్యలు చేపట్టాలని వైరా నియోజకవర్గ ప్రభుత్వ అధికారులకు సూచించడం జరిగింది. రైతులు ఎవ్వరైనా పంట నష్టం జరిగినట్లయితే వెంటనే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రైతు సోదర్లకు విజ్ఞప్తి చేసినాడు.

## జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్చాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్ గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలంలో తాటి గూడ గ్రామపంచాయతీలో 20లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే విధంగా ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.అదేవిధంగా కాసిపేట మండలంలోని కల్లంగూడలో పి డబ్ల్యూ రోడ్డు నుండి కల్లంగూడ వరకు1కోటి 39లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు,పిఆర్ రోడ్ నుండి కొత్త తిరుమలపూర్ వరకు1కోటి 43లక్షలతో నిర్మించే బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామపంచాయతీలో 20లక్షలతో నిర్మించిన నూతన భవనం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల అభివృద్ధి,రోడ్లు,భవనాలు,మౌలిక వసతుల పెంపుదల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు.నియోజకవర్గంలోనిగ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో రోడ్ల పనుల పురోగతి పై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష.

### నిర్ణీత గడువులోగా అన్ని రోడ్లు పూర్తి కావాలని ఆదేశించిన మంత్రి



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 26. (లోకల్ గైడ్).నల్గొండ జిల్లాలో జరుగుతున్న రహదారులు , వంతెనల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయం "ఇందిరాభవన్"లో ఆర్&బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బుద్ధారం, అప్పాజిపేట, బ్రాహ్మణవెల్లంల రహదారి పనుల పురోగతిని పరిశీలించి, రెండు నెలల్లోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.సోమనవాగుపై నిర్మాణంలో ఉన్న పగిడిమర్రి వంతెన పనులను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు.కనగల్ జంక్షన్ నుంచి కనగల్ గ్రామం వరకు నాలుగు లేన్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. కనగల్‌తిమ్మన్నగూడెం రహదారి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.మామిడాల, గోదోరిగూడెం, ఎల్లమ్మగూడెం గ్రామాల రహదారి పనులపై కూడా సమీక్ష జరిపి, మామిడాలలో సీసీ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని స్పష్టంగా పేర్కొన్నారు.నార్కెట్‌పల్లిమంద్ర రహదారి పనులను వెంటనే ప్రారంభించాలంటూ సంబంధిత కాంట్రాక్టర్‌కు కఠిన ఆదేశాలు జారీ చేశారు.వైటీపీఎస్ రహదారి పనుల పురోగతిని నల్గొండ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో కలిసి మంత్రి సమీక్షించారు.జిల్లాలో రహదారి అనుసంధానం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తికాకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో ఆర్డీవో అశోక్ రెడ్డి,ఆర్&బీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారుల స్పెషల్ డ్రైవ్.



మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (లోకల్ గైడ్,తెలంగాణ )మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించింది.మున్సిపాలిటీ ఆర్థిక వనరులను బలోపేతం చేసి పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ వంటి పౌర సేవలను మెరుగుపరచడం ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యం.మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ పట్టణంలోని ఆస్తి యజమానులు, వ్యాపారులు, ట్రేడ్ లైసెన్స్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కిరాయిదారులు తమ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పన్నులు అద్దెలను సమయానికి చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.పర్యవేక్షణఈ ప్రత్యేక డ్రైవ్ కమిషనర్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో,డిప్యూటీ ఇంజనీర్ వెంకన్న రెవెన్యూ ఆఫీసర్ శ్రీమతి జ్ఞానేశ్వరి ఇతర మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించబడుతోంది.బకాయిలు చెల్లించని వారిపై మున్సిపల్ చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని కూడా తెలియజేయబడింది.మిర్యాలగూడ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు ఈ ప్రత్యేక డ్రైవ్‌లో చురుకుగా పాల్గొని మున్సిపాలిటీకి సహకరించవలసిందిగా కోరడమైనది.

## ఖమ్మం జిల్లా, వెలగమట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇళ్ల కూల్చివేత బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



ఖమ్మం: లోకల్ గైడ్:ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదవారి ఇళ్లను కూల్చడమా? ప్రభుత్వమే ఇచ్చిన పట్టాలు, భూదాన్ బోర్డు పత్రాలు మరియు కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, కనీస నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను ధ్వంసం చేయడం అమానుషం.ఈ పోరాటంలో భాగంగా కలెక్టర్ మరియు చీఫ్ సెక్రటరీలను కలిసి బాధితుల పక్షాన నిలబడతాం.శాసనసభ, శాసనమండలిలో వెలుగుమట్ల బాధితుల తరపున ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తాం, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తాం.మీరు ఎవరూ అధైర్యపడకండి, ఏడవకండి.. మీ అందరికీ మళ్ళీ ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి, గృహప్రవేశాలు చేయించే బాధ్యత నాది."

## సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి26(లోకల్ గైడ్ న్యూస్):బాలసముద్రం, ఏకశిలాపార్కు సమీపంలోని శ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ద్విపుష్కర ప్రయుక్త పట్టాభిషేకోత్సవాత్మక పంచాహ్నిక పుష్కర బ్రహ్మోత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్



కడియం కావ్య పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన పుష్పయాగ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, ఆధ్యాత్మికతతో సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావన పెరుగుతాయన్నారుశ్రీ సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. ఇటువంటి సంప్రదాయ ఉత్సవాలను తరతరాలకు నిలుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవి, ఆలయ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్వాతి, ఉమా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

## ఆవిష్కరణకు ఆరంభం సైన్స్... నేటితో ముగియనున్న వారోత్సవాలు...

164 ప్రాజెక్టులతో నేడు సైన్స్ ఫెయిర్.

:మన రోజువారి జీవితంలో " సైన్స్" ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సమాజ శ్రేయస్సుకు సైన్స్ ఎంతో అవసరం. జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) పురష్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో ఈనెల 19న ప్రారంభమైనసైన్స్ పట్ల అవగాహన "వారోత్సవం" నేటితో ముగియనుంది. ముగింపు కార్యక్రమంలో భాగంగా వివిధ సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన 164 ప్రదర్శనలతో నేడు (శుక్రవారం) విశ్వశాంతి లో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సైన్స్ పట్ల విద్యార్థులలో ప్రయోగాత్మక అవగాహన, జ్ఞానము కల్పించేందుకు, సైన్స్ వైపు ప్రోత్సహించేందుకు , సైన్స్ పట్ల ఆత్మవిశ్వాసము పెంపొందించేందుకు సైన్స్ వారోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలియజేశారు.

## మహా వీర్ సావర్కర్ వర్ధంతి

**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం**

స్థానిక మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర సావర్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా కో-కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ.. వీర సావర్కర్ 1966 ఫిబ్రవరి 26న బొంబాయిలో మరణించారు. ఆయన ఫిబ్రవరి 26 1883 నుండి ఆహారం, నీరు, మందులు మానేసి, 'ఆత్మసమర్పణ' (ఉపవాస దీక్ష) ద్వారా మరణాన్ని ఆహ్వానించారు,26 ఫిబ్రవరి 1966 మరణించిన ప్రదేశం బొంబాయి , మహారాష్ట్ర.ఆయన హిందూత్వ భావజాలాన్ని అభివృద్ధి చేసిన ప్రముఖ భారత గొప్ప రచయితకవి, రాజకీయ నాయకుడు, మరియు స్వాతంత్ర్య సమరయోధుడు,వీర్ సావర్కర్ తన జీవిత చివరి రోజుల్లో "ఆత్మసమర్పణ" (జీవితం సమాజానికి ఉపయోగపడనప్పుడు దాన్ని త్యాగం చేయడం) నిర్ణయించుకున్నారు. అని తెలపడం జరిగింది.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎనోమెంట్ ఈ ఓ కి వినతి పత్రం అందజేశారు. జాతీయ రహదారి పక్కన గల సర్వే నంబర్ 35 శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ స్థలములో ఎటువంటి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేయొద్దని తెలపడం ఒకవేళ పబ్లిక్ టాయిలెట్స్,బాత్రూమ్స్, నిర్మాణము చేయాలనుకుంటే ప్రతి సంవత్సరము జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా రామ్ లీలా మైదానంలో దేవాలయ స్థలంలో చివరి భాగాన నిర్మాణము చేయాలని అక్కడ నిర్మాణం చేస్తే ఎవరికీ ఎలాంటి అభిప్రాయ బేధం ఉండదని తెలపడం జరిగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు,బజరంగ్ దళ్ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ శివ, సాహ సంజక్ మూర్తి, శ్రీను,అక్షయ్, నాగరాజు, భరత్,శివ,మహేష్ సగర్, రామకృష్ణ,రమేష్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావుభరత్ చంద్రా చారి కుటుంబానికి ఇదిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్రా చారి ని గతంలో దత్తత తీసుకున్న కలెక్టర్ ప్రతి నెల అతని చదువుకు ఆర్థిక భరోసాని 5000 రూపాయలు ఇస్తూ వారి కుటుంబానికి నెల వారి సరుకులను అందిస్తున్నారు. భరతచంద్ర చారి కుటుంబం నివసించడానికి ఇల్లు లేకపోవడం , వారు ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని ఉండటానికి ప్రభుత్వం తరుపున 225 గజాల ఇంటి స్థలాన్ని మంజూరు చేయించడంతో పాటు ఈరోజు ఇందిరమ్మ ఇంటికి కూడా భూమి పూజ చేయటం జరిగింది భరత్ కి ఎల్లవేళల అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు భరత్ నాకు ట్రాన్స్ఫర్ అయినది అని కలెక్టర్ భరత్ కి చెప్పటం జరిగింది అయినా నీకు ఏం ఇబ్బంది వచ్చిన నన్ను సంప్రదించాలని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇల్లు నాణ్యతతో మరియు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి , తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీఓ, సబ్ ఇన్స్పెక్టర్, ఎంపీవో, పంచాయత్ సెక్రటరీ , సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల కలెక్టర్ గా రిజ్వాన్ భాషా షేక్

. పరిపాలనలో కీలక మార్పులు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. 45 మంది అధికారులకు కొత్త బాధితులు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా జనగామ కలెక్టర్ గా ఉన్న రిజ్వాన్ భాషా షేక్ ను జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ గా నియమించింది. ప్రస్తుతం కలెక్టర్ గా పని చేస్తున్నాను బి యం సంతోష్ గిరిజన సంక్షేమ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లకి సన్మానం చేసిన మాజీ డిసిసిబి చైర్మన్

ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని కౌన్సిలర్ లను సన్మానించి సభని ఉద్దేశించి ప్రసంగించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి-వెంకటేష్, బేతి రాములు, హరినాథ్, ఫిలిప్, గ్యాధపాక నాగరాజు, కూతాటి అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేత

లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి జిల్లా కేంద్రం మిషన్ భగీరథ పరిధిలోసింగూరు ఆనకట్ట వద్ద ఉన్న బూసరెడ్డిపల్లి 100 ఎంఎల్డీ నీటి శుద్ధి కర్మాగారంలో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తు పనులు చేపడుతున్న కారణంగా 27-02-2026 శుక్రవారం మరియు 28-02-2026 శనివారం తేదీలలో నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి తెలిపారు. ఈ నేపథ్యంలో మునిపల్లి, కోహిర్, ఝరాసంఘం , జహీరాబాద్, మొగుడంపల్లి, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, తెల్లాపూర్, అమీన్పూర్, పటాన్‌చెరు మున్సిపాలిటీలు మరియు మండలాల పరిధిలో నీటి సరఫరా నిలిచి పోతుందని ఆమె తెలిపారు. మరమ్మత్తు పనులు పూర్తైన వెంటనే సాధారణ నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని పేర్కొన్నారు.

## ఇటుక బట్టీలకు చెరువులో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న వారిపై ఫిర్యాదు ఇచ్చిన

### గ్రామ సర్పంచ్ కుందూరు వెంకన్న




లోకల్ గైడ్ తెలంగాణ పెద్దవశీగర మండల:మహబూబాబాద్ జిల్లా పెద్దవశీగర మండలం పోచంపల్లి గ్రామంలో దొంగ మట్టి గురించి రోజున పోచంపల్లి గ్రామంలో ఎర్రగుంట్ల చెరువులో అక్రమంగా మట్టి త్రవ్వకం గురించి మండల రెవెన్యూ అధికారి పెద్దవంగర మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పెద్ద వంగర ఇరిగేషన్ ఏఈ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది విషయమేమనగా పోచంపల్లి గ్రామంలో రాత్రి గ్రామ ప్రజలు పడుకున్న సమయంలో ప్రాంతాన కొరిపల్లి గ్రామానికి దగ్గర సమీపంలో ఇటుక పట్టి ఓనర్ రవి అనే వ్యక్తి 600 ట్రిప్పుల మట్టి అక్రమంగా గత రెండు రోజుల క్రితం నుంచి తవ్వి తీసుకపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని గమనించిన స్థానిక మండల పోచంపల్లి గ్రామస్తులు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన పోచంపల్లి గ్రామ సర్పంచ్ కుందూరు వెంకన్న గ్రామ ప్రజలు ఫిర్యాదు మేరకు ఎమ్మార్వో మరియు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయడం ఫిర్యాదు విషయలో సర్పంచ్ తెలుపవపరిచిన మా గ్రామం మట్టితోవ్వకాలు డాక్టర్లు టిప్పర్లతో రాత్రివేళ శబ్దాలకు నుండి అర్ధరాత్రి ప్రజలు పడుతున్న బాధను చెరువు మట్టిన క్రమంగా ఇటుక బట్టీలకు కోసం గత కొన్ని రోజులుగా పెద్ద వశీగర శివారు ఇటుక బట్టీలు యాజమాన్యాలు యాజమానీ రవి అనే వ్యక్తికి కొంతమంది స్థానికులు సహాయంతో అక్రమంగా రవాణా చేస్తున్న గ్రామీణ వనరులను దోచుకుంటున్నాడు దీనిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేయడానికి సిద్ధపడి నా దగ్గరకు వచ్చినారు వారికి నేను సర్ది చెప్పి నీను ఇట్టి విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను కాబట్టి ఇట్టి చర్యలను అక్రమ చర్యగా పరిగణించి దీనికి సహాయం చేస్తున్న స్థానికులు మరియు ఇటుక బట్టి యజమాని పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని మా గ్రామ ప్రజలు తమ న్యాయం చేయగలరని మా యొక్క మనవిగా సంబంధిత ఎమ్మార్వో మరియు పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు రూపంలో ఇవ్వడం ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తండాల ఉమా యాకాంబరం సోమ నరసమ్మ యకబిక్షం గ్రామ ప్రజలు కే వెంకన్న ఎస్ రామ్మూర్తి సోమయ్య యాకన్న తదితరులు పాల్గొన్నారు

## బాలసదనం ని సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు పెట్టిన ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి,FAC సెక్రెటరీ




సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్ పర్సన్, జిల్లా న్యాయసేవాధికారసంస్థ శ్రీమతి. కే. సాయి రమాదేవి గారి అదేశాల మేరకు శ్రీ. ఎన్. సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు ఖీూజ: సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, సిద్దిపేట గారు గురువారం ఉదయం బాలసదనం, సిద్దిపేట ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా శ్రీ. ఎన్. సంతోష్ కుమార్ గారు పిల్లలతో మాట్లాడడం జరిగింది. వారి భాగోగులు తెలుసుకోవడం జరిగింది. పిల్లలకు చట్టాల గురుంచి మరియు చదువు విలువ గురుంచి తెలిపారు. పిల్లలకు ఎటువంటి సమస్యలు ఉన్న డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, సిద్దిపేట ఆఫీసును సంప్రదించాలని తెలిపారు. తదుపరి శిశుగ్రుహన్ని సందర్శించడం జరిగింది. గదులని, పరిసారాలను పరిశీలించారు మరియు సిబ్బంది విధులకి సరిగ్గా హాజరు అవవుతున్నర లేదా అని-ూ‌వఅఝఅఎవ రిజిస్టర్ ని పరిశీలించడం జరిగింది. బలసదనము లో భోజన నాణ్యత మరియు వంటగది పరిసారాలు, నిల్వ ఉన్న ఆహార పదార్ధాలని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలసదనం సిబ్బంది, సిద్దిపేట మరియు న్యాయసేవ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ ఉపాధ్యాయుల పనితీరు భేష్



అశ్వారావుపేట, లోకల్ గైడ్: అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని చిన్నంశెట్టి బజార్ ప్రాధమిక పాఠశాల నిర్వహణ సమర్ధనీయంగా ఉందని అక్కడి ఉపాధ్యాయులు బాబూరావు, కావ్య ల పనితీరు ఆధర్శనీయంగా ఉందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎ.నాగరాజశేఖర్ అన్నారు. ఆ పాఠశాలలో జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎన్ మూల్యాంకన నిర్వహణ ను ఆయన పరిశీలించారు. దానితోపాటు 3,5వతరగతి విద్యార్ధుల సామర్ధ్యాలను పరిశీలించారు. పాఠశాల రికార్డులను, విద్యార్ధుల వర్క్ బుక్స్, నోట్బుక్స్ లను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో సమర్ధవంతంగా పాఠశాలను నిర్వహిస్తున్నారని, విద్యార్ధుల సామర్ధ్యాలను పెంపొందించుటలోను గ్రంధాలయ నిర్వహణలోను ఉపాధ్యాయుల పనితీరు ఆదర్శవంతంగా ఉందని కితాబిచ్చారు. ఆయన వెంట ఎఫ్.ఎల్.ఎన్ రిసోర్సుపర్సన్ శ్రీశైలం, కార్తీక్ లు ఉన్నారు.

# ఉద్యోగులకు రెండో పీఆర్సీని అమలు చేయాలి. ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి.

### చావ రవి డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 26. (లోకల్ గైడ్)ఐదేళ్ళకోమారు అమలు చేయాల్సిన వేతన సవరణను ఎనిమిదేళ్ళవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవటం సమంజసం కాదని, గత ప్రభుత్వం 30 నెలలు ఆలస్యం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. ఇప్పటికే 32 నెలలు గడిచినందున ఇంకా జాప్యం చేయకుండా, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ తో 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో చావ రవి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని కోరారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల సిఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, గురుకులాల్లో ఉపాధ్యాయులపై బోధనేతర పనుల బారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలనే ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అయితే ఉద్యోగులు, పెన్షనర్లపై చందా భారాన్ని తగ్గించాలని కోరారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలలు, కెజిబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా తొలిదశలోనే ఇహెచ్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి & రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్ చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, కోశాధికారి వడిత్య రాజు, జిల్లా కార్యదర్శులు మొర్తాల శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, ఎ చిన వెంకన్న, కొమ్రరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు

## వెలుగుమట్ల భూదానం భూముల అసలు నిజాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

ఖమ్మం: లోకల్ గైడ్:నకిలీ భూదానం పట్టాలు తయారు చేసి, అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేసి ప్లాట్లు కేటాయించిన ఎర్రబాబును పోలీసులు పట్టుకుని అంబేద్కర్ భవన్‌లో నిర్బంధించారు.“అవి అన్నీ ఒరిజినల్ పట్టాలు” అని చెప్పిన వారుడ ఇప్పుడు ఏమంటారు?

### నిజం బయటపడితే నిశ్శబ్దం ఎందుకు?

పేదల పేరు చెప్పుకుని ప్రభుత్వ భూములను వ్యాపారంగా మార్చిన వారికి చట్టం సమాధానం చెబుతోంది. పేదలతో రాజకీయాలు చేయొద్దు. వారి బాధలను ఆయుధంగా ఉపయోగించొద్దు. నిజమైన అర్హులైన పేదలకు న్యాయం జరగాలి.

## ఘనంగా నాగరత్నం రాజు పుట్టిన రోజు వేడుకలు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 26. (లోకల్ గైడ్) నల్లగొండ పి ఏ సి ఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు గురువారం తన పుట్టినరోజు సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు ఆలకుంట్ల నాగరత్నం రాజుకు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయం పాత హద్దులకే పరిమితం కావాలి - సీపీఐ(ఎం)




కారేపల్లి లోకల్ గైడ్,:డోర్నకల్ - భద్రాచలం రోడ్ రైలు మార్గంలో భూ సేకరణ విషయంలో రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. డబ్లింగ్ లైన్ కోసం రైల్వే శాఖ పాత హద్దులకే పరిమితం కావాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో



నిర్వాసిత రైతులు గురువారం సింగరేణి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసిత రైతులకు సమాచారం ఇవ్వకుండా రైల్వే లైన్ కోసం గతం హద్దులు కాదని, కొత్తహద్దులు వేయటం తగదన్నారు. సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధి నాన్ ఏజన్సీలో ఉండటం, రైల్వే లైన్ క్రింద భూములు కోల్పోతున్న రైతులు పేదవారు కావటంతో వారు అందోళన చెందుతున్నారన్నారు. నిర్వాసిత రైతులకు ఉన్నకొద్దిపాటి భూమి పోతే వేరే ప్రాంతంలో బహిరంగ మార్కెట్ రేట్ల ప్రకారం తిరిగి భూమి కొనుగోలు చేయటం కష్టమన్నారు. నిర్వాసిత రైతులకు పరిహారం విషయం తేల్చకుండా అదనంగా భూమిలో హద్దులు పెట్టటం మానుకోవాలని కోరారు. కలెక్టర్ జోక్యం చేసుకోని నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర, నిర్వాసిత రైతులు ముండ్ల ఏకాంబరం, పాసిని నాగేశ్వరరావు, తురక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎవర్రీ చైల్డ్ ప్రోగ్రామ్ లో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 26 : కారేపల్లి మండలంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వినూత్నంగా ప్రవేశపెట్టినటువంటి “ ఎవరీ చైల్డ్ రీడ్ “ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి విద్యార్థి చదవటం, వ్రాయటం, లెక్కలు చేయడం అనే అంశాలపై పాఠశాలల్లో పిల్లల మెలుకువలను గుర్తించటానికి జిల్లా లోనీ అన్నీ మండలాల వారీగా ప్రాథమిక పాఠశాలలో రిసోర్స్ పర్సన్స్ తనిఖీలు చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా మండలంలోని మోకాళ్ళ గుంపు ప్రాథమిక పాఠశాలలో పిల్లల ను అబ్సర్వ్ చెయ్యటం జరిగింది, పిల్లలు ఎలా చదుతున్నారు, ఎలా రాస్తున్నారు, వ్యాఖ్యలను ఎలా ఉచ్చరిస్తున్నారో పిల్లను ప్రత్యేక్షంగా జిల్లా బృందం అడిగితెలుసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండలం విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, జిల్లా విద్య రిసోర్స్ పర్సన్స్, పాఠశాల హెడ్ మాస్టర్ అజ్మీరా వీర్య, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## స్వామి వారి కళ్యాణనికి అందరు ఆహ్వానితులే




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 26 : కారేపల్లి మండల కేంద్రంలోని సంత ప్రగణం లో ఉన్న తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ లోనీ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు స్వామి కళ్యాణని ఆలయ నిర్వకులు నిర్వహించడం జరుగుతుంది. కళ్యాణ



మహోత్సవానికి సంబందించిన బ్రోచర్ ( కరపత్రాలను ) స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ( టోనీ ) చేతులమీదిగా ఘనంగా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. స్వామి వారి కళ్యాణం స్వస్తి శ్రీ చంద్రమనేన శ్రీ విశ్వావాసు నామ సం “ఫాల్గుణ శు “ చతుర్థి పౌర్ణమి ది. 2 మర్చి 2026 సోమవారం శ్రీ స్వామి వారి కళ్యాణం మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది అనీ భక్త మహాశైలు విచ్చేసి శ్రీ వారి కళ్యాణం మహోత్సవాము ను తిలకించి తీర్ధ, ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపాకు పాత్రులు కావాలిసిందిగా ఆలయ నిర్వాహకులు తెలియజేసినారు. తదనంతరం స్వామి వారి ఊరేగింపు గ్రామ పుర : విధుల్లో నిర్వహించడం జరుగుతుంది అనీ తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి నెహ్రు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి కొండ కింది వేణుగోపాల్ చార్యులు, ఇన్స్పెక్టర్ ఆర్. సమత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు పగడాల మంజుల, వ్యాపారవెత్తలు సురేందర్ మనియర్, యర్ర నరసింహారావు, గుప్తా హార్డవేర్ మైప నర్సింహారావు, యర్ర సాయి ప్రవీణ్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గోని ఈ కార్యక్రమన్నీ విజయవంతం చేసినారు. వారి దేవస్థానం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.

## తురక రవికీ ఎమ్మెల్యే , టోనీ పరామర్శ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 25 : కారేపల్లి మండల కేంద్రానికి చెందిన తురక రవి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నాడన్న విషయం తెలుసుకున్న కారేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ ) మానవత్వన్ని చాటుకున్నాడు. గ్రామ అభివృద్ధి కై నిరంతరం కృషి చేస్తూ, తనను నమ్మిన కార్యకర్తలకు ఆపద ఉందంటే అరాసెకన్ లేలోచిపాజేయని వ్యక్తి గా సర్పంచ్ టోనీ ప్రజల ప్రేమనురాగాలను కైవసం చేసుకుంటూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కై ముందుకు సాగుతున్నాడు... తను తలచినా ఏచ్చిన్న కార్యక్రమాన్నైనా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అడుగుజాడల్లో ముందుకు నడుస్తూ ఎమ్మెల్యే కు మంచి కీర్తినీ తెచ్చిపెట్టే విధంగా ప్రజల్లో మమేకమై గ్రామ అభివృద్ధి కై శ్రామిస్తున్నాడు. ఇటువంటి తరుణం లో ఖమ్మం లో తురక రవి ఆరోగ్య వివరాలను సర్పంచ్ టోనీ ఎమ్మెల్యే కు అందించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంకల్ప హాస్పిటల్ లో తురక రవినీ పరామర్శించి వైద్య బృందం తో చర్చించీ మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు సూచించినాడు.

### ఏకలవ్య విద్యార్థినికి ఎమ్మెల్యే పరామర్శ :-

సింగరేణి మండలం చీమలపాడు ఏకలవ్య పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి అప్పెండిక్స్ తో బాధపడుతూ ఖమ్మం లోనీ ఇండస్ హాస్పిటల్ లో చికిత్స పొదుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాస్పిటల్ కు వెళ్లి విద్యార్థి నీ పరామర్శించి, హాస్పిటల్ వైద్య బృందం తో మెరుగైన వైద్యం అందించాలనీ త్వరగా కోలుకొని బోర్డు పరీక్షలకు చక్కగా భయం లేకుండా మంచి మర్క్స్ తెచ్చుకోవాలని భుజం తట్టి విద్యార్థి కీ మనో ధైర్యాన్ని నింపినాడు. తదనంతరం ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ తో చరవాణి లో మాట్లాడుతూ విద్యార్థి నీ యోగ క్షేమలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందేలా చూసుకోవాలని ట్రీట్మెంట్ పూర్తి అయ్యే వరకు విద్యార్థి తల్లిదండ్రులకు అందుబాటులో ఉండాలని ప్రిన్సిపాల్ కు ఎమ్మెల్యే ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ( టోనీ ), షేక్ షఫీ, షేక్ గౌసుద్దిన్, కారేపల్లి మండలం, వైరా కీ చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499